ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



కడప

16

శుక్రవారం 5 జనవరి 2018

ఉష్ణోగ్రత గరిష్ఠం : 33 కనిష్ఠం : 17

శవాలు ఏడుస్తున్నాయ్..



- కుచించుకుపోతున్న శ్మశానాలు
- తవ్విన చోటే గోతి తవ్వాల్సిన దుస్థితి
- శ్మశానాలకు మంజూరు కాని నిధులు

8

ఏసీబీ వలలో రైల్వేకోడూరు

సర్వేయర్

- హద్దులు చూపేందుకు రూ.10 వేలు డిమాండ్
- రైతు నుంచి తీసుకుంటుండగా
- ఏసీబీకి దొరికిన వైనం

రైల్వేకోడూరు తహశీల్దార్ కార్యాలయంలో మండల సర్వేయర్‌గా పనిచేస్తున్న చౌడవరం శ్రీరాములు రూ.10 వేలు లంచం తీసుకుంటూ గురువారం అవినీతి నిరోధక శాఖ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. ఏసీబీ డీఎస్పీ ఎన్. నాగరాజు అధ్వర్యంలో సిబ్బంది తహసీల్దార్ కార్యాలయంలో అతణ్ని పట్టుకున్నారు.



ఏసీబీకి చిక్కిన రైల్వేకోడూరు మండల సర్వేయర్ చౌడవరం శ్రీరాములు

3లో

పీఎఫ్.. ఉఫ్!

- కడప కార్పొరేషన్‌లో మాయాజాలం
- ఒకరి ఖాతాల్లో మరొకరి సొమ్ము
- ఆన్‌లైన్ ఊసే లేదు
- అయోమయంలో పారిశుధ్య కార్మికులు



వారంతా పేద కుటుంబాలకు చెందిన వారు. రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి. వారు కష్టపడి పనిచేస్తే కుటుంబానికి ఆసరా. అయితే కార్పొరేషన్ అధికారుల నిర్లక్ష్యంతో వారు ప్రావిడెంట్ ఫండ్ రూపంలో దాచుకుంటున్న నిధులు వారికి కాకుండా పోతున్నాయి. ఎంతో కష్టపడి, కష్టార్జితంలో రూపాయి రూపాయిగా జమ చేసిన మొత్తం వారికి చెందకుండా వేరొకరి ఖాతాల్లో చేరుతోంది. తమ ఖాతా ఏదో కూడా తెలియని పరిస్థితి. దీనిపై సంబంధిత అధికారిని ప్రశ్నిస్తే, సమాధానం మాత్రం ఉండదు.. ఉన్నా నిర్లక్ష్యంగా జవాబు వస్తుంది. ఈ విషమ పరిస్థితుల్లో కడప కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కార్మికులు ఉన్నారు. తమ బాధ ఎవరికి చెప్పాలో కూడా తెలియక సతమతమవుతున్నారు.

వివరాలు6లో

అగ్నిదేవుడి ఆగ్రహం

6

బద్వేలులో వందల గుడిసెలు దగ్ధం



సంఘటనా స్థలానికి చేరుకుని వివరాలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే జయ రాములు, ఆర్డీవో వీరబ్రహ్మం

ఎక్కడెక్కడి నుంచో ఇక్కడికి వచ్చి ప్రభుత్వ భూమిలో తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు. ఆక్రమించుకున్న ప్రభుత్వ స్థలం ఎప్పటికైనా తమది కాకపోతుందా అని భావిస్తూ.. తాత్కాలికంగా గుడిసెలు వేసుకుని నివసిస్తున్న వారిపై అగ్నిదేవుడు ఆగ్రహించాడు... బద్వేలు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలకు సమీపంలో కొండను ఆనుకుని వెలిసిన వందలాది గుడిసెలు గురువారం రాత్రి అగ్నిప్రమాదంలో ఆహుతయ్యాయి. అగ్నిప్రమాదంలో ఏవిధమైన ప్రాణనష్టం లేకపోయినా... గుడిసెల్లోని సిలిండర్ల పేలుళ్లతో ఆ ప్రాంతమంతా భయానకంగా తయారైంది. ఆయా గుడిసెల్లో నివసిస్తున్న వారంతా నిరాశ్రయులయ్యారు. గురువారం రాత్రి పది గంటల సమయంలో రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం, ఎమ్మెల్యే జయరాములు, పోలీసు ఉన్నతాధికారులతో కలిసి ఆ ప్రాంతాన్ని సందర్శించారు. తమను ఆదుకోవాలని బాధితులు విజ్ఞప్తి చేస్తున్నారు. అయితే... ఎక్కడెక్కడికో చెందిన వారు... అనధికారికంగా ఆక్రమిత స్థలాల్లో గుడిసెలు వేసుకుని ఉన్నందున... ప్రభుత్వపరంగా వారికేమీ నష్టపరిహారం దక్కే అవకాశం ఉండకపోవచ్చునని అధికారులు అభిప్రాయపడతున్నారు.



అగ్ని ప్రమాదంలో ఎగసిపడుతున్న మంటలు

పాండిచ్చేరిలో వైద్య విద్యార్థి

ఆత్మహత్య

6



మృతుడు మనీష్ కుమార్‌రెడ్డి (ఫైల్)

మృతుడి స్వస్థలం సంబేపల్లె మండలం

రాజకీయాల్లో

హుందాగా ఉండాలి

- సభలో అవినాష్ తీరు సరిగా లేదు
- సీఎం సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు
- శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి

6లో



సమావేశంలో మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి, రామ్‌గోపాల్‌రెడ్డి తదితరులు

[redacted] సంక్షిప్తం

వైవీ యూనివర్శిటీ క్రికెట్ టీం కెప్టెన్‌గా భరద్వాజ్


సి.వి.భరద్వాజ్

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 4: యోగివేమన యూనివర్శిటీ క్రికెట్‌టీం కెప్టెన్‌గా వైఎస్ఆర్ ఇంజినీరింగ్ కళాశాల విద్యార్థి సి.వి.భరద్వాజ్ ఎంపికయ్యారు. విజయనగరం జిల్లాలో జరిగే దక్షిణభారత విశ్వవిద్యాలయాల టోర్నమెంట్‌లో వైవీ యూనివర్శిటీ పాల్గొననుంది. బీటెక్ ద్వితీయ సంవత్సరం ఈసీఈ బ్యాచ్ విద్యార్థి సి.వి.భరద్వాజ్ యూనివర్శిటీ టీంకు కెప్టెన్‌గా వ్యవహరించనున్నారు. కెప్టెన్‌గా ఎంపికైన భరద్వాజ్‌ను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.జయచంద్రారెడ్డి, పీడీ రఘునాథరెడ్డి, అధ్యాపకులు అభినందించారు. భరధ్వాజ్ గతంలో సౌత్ ఇండియా చాంపియన్‌షిప్ అండర్ 14, విజయ్ మర్చంట్ ట్రోఫీ అండర్ 16, కుచ్‌బీహారి ట్రోఫీ అండర్ 19కు ఏపీ తరపున ప్రాతినిథ్యం వహించారన్నారు.


విలేకరులతో మాట్లాడుతున్న ఆర్ఎం ప్రసాద్

ఏపీజీ బ్యాంకుల్లో రూ. 2వేలకోట్ల డిపాజిట్లు

వేంపల్లె, జనవరి 4: ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు కడప రీజియన్ పరిదిలో 2017 డిశంబర్ నాటికి రూ. 2వేల కోట్ల డిపాజిట్లు నమోదయ్యాయని రీజనల్ మేనేజర్ ప్రసాద్ ప్రకటించారు. కడప రీజియన్‌లోని బ్యాంకుల నుంచి రూ. 1320కోట్ల రుణాలు ఇచ్చామని, బ్యాంకు ద్వారా కొత్తగా హౌసింగ్ లోన్ ప్రవేశపెట్టామని, ఫిబ్రవరి ఆఖరు వరకు ఈ అవకాశం ఉంటుందన్నారు. బ్యాంకుల్లో ఖాతాదారులను పెంపొందించుకోవడం కోసం ఇంటింటి ప్రచారం, పల్లె ప్రగతి గ్రామసభలు, ర్యాలీలు నిర్వహిస్తున్నామన్నారు. మొండి బకాయిల వసూళ్ల కోసం ప్రతినెల 21వ తేదీన వన్‌టైం సెటిల్‌మెంట్ ఏర్పాటుచేస్తున్నామని, ఈ అవకాశాన్ని పాతబకాయిదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొత్తగా ముద్దనూరు, సింహాద్రిపురం, ప్రొద్దుటూరుల్లో ఏటీఎంలను ఏర్పాటు చేయనున్నామని, ప్రొద్దుటూరు వైఎంఆర్ కాలనీలో కొత్తగా బ్రాంచ్‌ను ఏర్పా టు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు.

ప్రజారంజకంగా ప్రభుత్వ పాలన

» అర్హులందరికీ సంక్షేమ పథకాలు » ఎమ్మెల్సీ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్, మాట్లాడుతున్న పుత్తా, పాల్గొన్న ప్రజలు

వల్లూరు, జనవరి 4 : రాష్ట్రప్రభుత్వం ఆర్థిక లోటు ఉన్నా అర్హులందరికీ సంక్షేమ పథకాలను అందజేసి ప్రజారంజకంగా నిర్వహిస్తున్నది ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడేనని ఎమ్మెల్సీ రాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం కమలాపురం నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ పుత్తా నరసింహారెడ్డితో కలిసి పెద్దపుత్తలో జరుగుతున్న ఐదవ విడత జన్మభూమి - మావూరు కార్యక్రమానికి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రతి కుటుంబానికి ఏదోక రూపంలో సంక్షేమ పథకాలను అందజేస్తున్నామని, ఇప్పటికే కోట్ల రూపాయలతో సంక్షేమ పథకాల కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు ఖర్చు పెడుతున్నారని, సమస్యలను అడిగి పరిష్కరించేందు కోసమే జన్మభూమి - మా వూరు అని, దేశంలో ఎక్కడాలేని విధంగా ప్రయోగాత్మకంగా కార్యక్రమాన్ని నిర్వహించి ప్రజల వద్దకు అధికారులను తీసుకువచ్చి సమస్యలను పరిష్కరిస్తున్నారన్నారు. ఒక పక్క సంక్షేమ పథకాల అమలు తీరును ప్రతి ఒక్కరూ గమనించాలని ఆయన అన్నారు .రాబోయే ఎన్నికల్లో పుత్తా నరసింహారెడ్డిని అధిక మెజార్టీతో గెలిపించాలని, ఇలాంటి అభివృద్ధి కోసం కృషి చేస్తున్న నాయకుడు చాలా అరుదని, అభివృద్ధికి నిదర్శనం పుత్తానే అని ఆయన అన్నారు. పుత్తా నరసింహారెడ్డి మాట్లాడుతూ పెద్దపుత్త గ్రామానికి ఇప్పటికే దాదాపుగా అన్ని సౌకర్యాలతో పాటు సంక్షేమ పథకాలైనటువంటి పింఛన్లను, సిమెంటు రోడ్లను, అర్హులకు ఇళ్లను సబ్సిడీ లోన్లను కూడా అందజేశామన్నారు. అలాగే అరుంధతివాడకు త్వరలో సిమెంటు రోడ్డును కూడా వేస్తామన్నారు. గాలేరు - నగరి ద్వారా పెద్దపుత్త రేగడి పొలానికి నీటిని తెచ్చేందుకు ఇప్పటికే ఇంజనీర్ల ద్వారా పనులను పూర్తి చేసి ప్రభుత్వం దృష్టికి విషయాలన్నింటిపై నివేదిక ఇచ్చామని అన్నారు. మూడవ విడత రుణమాఫీ కూడా అందజేస్తామని, రుణమాఫీ పూర్తయ్యాక ఓట్ల కోసం ఇళ్ల దగ్గరకి వస్తామన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు స్కూలు కాంపౌండుకు, సిమెంటు రోడ్లకు కావాలని అడగ్గా, వాటిని స్థానిక అధికారులతో చర్చించి అమలయ్యేలా చూస్తామని అన్నారు. అనంతరం చంద్రన్న కానుకలను, రుణమాఫీ ఉపశమన పత్రాలను అందజేశారు.

ఈ కార్యక్రమంలో తహసీల్దారు మహాలక్ష్మి, సర ్పంచ్ రాఘవరెడ్డి, తెదేపా మండల అధ్యక్షుడు నాగేశ్వర్‌రెడ్డి, బాలిరెడ్డి, సూర్య సుబ్బారెడ్డి, చంద్ర, రాజేంద్రారెడ్డి, పలువురు పుత్తా నరసింహారెడ్డి అనుచరులు, పెద్దపుత్త గ్రామ ప్రజలు పాల్గొన్నారు. మరోపక్క లేబాక గ్రామంలో మండల ప్రత్యేక అధికారిణి మహలక్ష్మి, ఎంపీడీవో సాంబశివారెడ్డి ఆధ్వర్యంలో జన్మభూమి - మావూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లేబాక గ్రామ పంచాయతీకి సంబంధించిన సంక్షేమ పథకాలను ఆయా శాఖల అధికారులు గ్రామసభలో చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో విద్యా, వైద్య, ఉపాధి, వెలుగు ఏసీ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయుడు నారాయణరెడ్డి, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో కల్తీమాంసం

నిరోధక చట్టాలు అమలులోకి తెస్తాం

రాష్ట్రజిల్లాస్థాయి అధికారుల సమీక్షలో ఛైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు వెల్లడి


రైల్వేకోడూరులో జిల్లాస్థాయి అధికారులతో చర్చిస్తున్న చంద్రదండుప్రకాష్‌నాయుడు

రైల్వేకోడూరు, జనవరి 4: రాష్ట్రంలో కల్తీ మాంసం నిరోధచట్టాలు అమలులోకి తీసుకువస్తామని రాష్ట్ర మాంసపు ఉత్తత్పుల అభివృద్ధి సంస్థ ఛైర్మన్, రైల్వేకోడూరు జన్మభూమి పరిశీలకులు చంద్రదండుప్రకాష్‌నాయుడు తెలిపారు. గురువారం రైల్వేకోడూరులో రాష్ట్ర పశుగ్రాస నోడల్‌అధికారి కేడీప్రసాద్, జిల్లాపశుసంవర్ధకశాఖ జాయింట్‌డైరెక్టర్ జయకుమార్, డిప్యూటిడైరెక్టర్స్ విజయ్‌కుమార్, సత్యప్రకాష్, శెట్టిగుంట పశువైద్యాధికారి డాక్టర్ ఎన్వీ శ్రీకాంత్‌బాబులతో జిల్లాలో కల్తీమాంసం తదితర అంశాలపై చర్చించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కల్తీమాంసం లేకుండా చేయాలని, నాణ్యతగల మాంసం అందుబాటులోకి తీసుకునివచ్చి ప్రజాఆరోగ్యాన్ని కాపాడుకోవాలనేది లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. రాష్ట్రంలో కల్తీమాంసం విక్రయాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రాష్ట్రంలో మాంసంకు మంచిడిమాండు ఉన్నందున ప్రజలు కల్తీలేని మాంసం ఉండాలనే తనిఖీలు చేస్తున్నామన్నారు. రాష్ట్రంలోని అమరావతి, గుంటూరు, విజయవాడ, అనంతపురము తదితర ప్రాంతాల్లో విస్తృతంగా దాడులు నిర్వహించి కల్తీమాంసం విక్రయాలు నిర్వహించే వ్యక్తులు ఎంతరాజకీయ పలుకుబడి ఉన్నా వదిలేదిలేదన్నారు. ప్రజల ఆరోగ్యం ముఖ్యమని రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబునాయుడు లక్ష్యంగా పెట్టుకున్నారని తెలిపారు. కల్తీమాంసంను అరికట్టేందుకు సామాజిక వలంటీర్లను ఏర్పాటు చేసే దిశగా రాష్ట్రప్రభుత్వం ముందుకుపోతుందన్నారు. అనంతరం చంద్రదండు ప్రకాష్‌నాయుడుకు అధికారులు పుష్ప గుచ్ఛం ఇచ్చారు.

తిరుమల సమాచారం

తిరుమలకు వెళ్లి శ్రీవేంకటేశ్వరస్వామిని దర్శించుకునేందుకు ముందస్తుగా కడప టీటీడీ దేవస్థాన ఈ-దర్శన్ ద్వారా దర్శనం టిక్కెట్లు, వసతి (రూములు) పొందవచ్చు. గురువారం సాయంత్రం 5.30 గంటలకు అందిన సమాచారం మేరకు తిరుమలలో వస తి, దర్శనం టిక్కెట్ల ఖాళీలు ఇలా వున్నాయి.

- **రూ.300 దర్శనం టిక్కెట్లు :** జనవరి 22న 150, 29న 1050, 30న 1900, ఫిబ్రవరి 1న 950, 2న 1260 టిక్కెట్లు ఖాళీగా వున్నాయి.
- **రూ.100 రూములు :** ఫిబ్రవరి 14న 57, 15న 50, 21న 27, 27న 33, 28న 82 రూములు ఖాళీ వున్నాయి.

రూ.500 రూములు : ఫిబ్రవరి 21న 5, 28న 7, మార్చి 1న 45, 2న 17, 3న 12 ఖాళీగా వున్నాయి.

- **రూ.200 రూములు (శ్రీనివాసం) తిరుపతిలో :** జనవరి 31న 11, ఫిబ్రవరి 1న 16, 8న 12, 12న 16, 14న 40 ఖాళీగా వున్నాయి

గమనిక : ఈ దర్శన టిక్కెట్లుకు వచ్చే వారు గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి ఆధార్, రేషన్‌కార్డు, ఓటర్‌కార్డు, పాన్‌కార్డు, డ్రైవింగ్ లైసెన్స్ తదితర ఏదో ఒకటి గుర్తింపు కార్డులు తెచ్చుకోవాలి.

నగర చిత్రం

బాల్యం నుంచే బతుకు'బండి' సవారీ



సైకిల్ రిక్షానే ఆధారంగా బతుకుబండి సాగిస్తున్న వ్యక్తుల కుటుంబాల్లో చిన్నారులు కూడా పసిప్రాయం నుంచే రిక్షాను నడపంలో శిక్షణ పొందుతున్నట్టు లేవూ... ఈ చిత్రాలు...!

– ఆంధ్రజ్యోతి ఫొటోగ్రాఫర్, కడప



ఏసీబీ వలలో సర్వేయర్ శ్రీరాములు

హద్దులు చూపేందుకు రూ.10వేల లంచం తీసుకుంటూ అడ్డంగా దొరికిపోయిన వైనం



సర్వేయర్ శ్రీరాములు తీసుకున్న లంచం డబ్బుతో ఏసీబీ డీఎస్పీ ఎన్.నాగరాజు, రికార్డులు పరిశీలిస్తున్న అధికారులు, ఏసీబీకి పట్టించిన రమేష్

రైల్వేకోడూరు రూరల్, జనవరి.4: రూ పదివేలు లంచం తీసుకుంటూ మండల సర్వేయర్ చౌడవరం శ్రీరాములు ఏసీబీ అధికారులకు అడ్డంగా దొరికిపోయారు. ఏసీబీ డీఎస్పీ ఎన్.నాగరాజు విలేకరులకు అందించిన వివరాల్లోకెళితే....

రైల్వేకోడూరు పట్టణం నరసరామ్‌పేట వాసి ఊటుకూరు సుబ్బనరసమ్మ మహిళా రైతుకు చీయవరం పంచాయతీ పరిధి మొలకలపోడు గ్రామ సమీపంలో సర్వేనెంబర్ 119/3 అనే నెంబర్‌లో 3.77ఎకరాల భూమి ఉంది. ఈ భూమికి కొలతలు వేయించి సర్వేచేసి హద్దులు చూపి రేఖా చిత్రం ఇచ్చేందుకు 2015 నుంచి తహసీల్దార్ కార్యాలయంలోని సర్వేయర్ చుట్టూ తిరుగుతోంది. 2017నవంబర్‌లో సర్వేయర్ చౌడవరం శ్రీరాములు భూమిని సర్వే చేశారు. అయితే ఈ సర్వేకు సంబంధించి హద్దులు చూపే రేఖాచిత్రం ఇచ్చేందుకు రూ. 10వేలు లంచం డిమాండ్ చేశారు. న్యాయమైన తమ సర్వేపనికి లంచం డిమాండ్ చేస్తున్న శ్రీరాములుకు లంచం ఇచ్చుకోలేక తమ సమీప బంధువు రమేష్‌ను ఆశ్రయించింది. రమేష్ కడపలోని ఏసీబీ డీఎస్పీ నాగరాజును సంప్రదించి శ్రీరాములు లంచం డిమాండ్ చేయడాన్ని ఫిర్యాదు చేశారు. ఈ మేరకు బాధితుల నుంచి ఫిర్యాదు అందుకున్న కడప ఏసీబీ డీఎస్పీ ఎన్.నాగ రాజు, ఏసీబీ సీఐలు సుధాకర్‌రెడ్డి, రామచంద్ర సిబ్బందితో కలిసి వలపన్ని లంచం ఇచ్చేలా చేశారు. గురువారం ముహూర్తం ఖరారు చేసి రమేష్ ద్వారా లంచం ఇస్తుండగా ఏసీబీ అధికారులు ప్రవేశించి లంచం అందుకుంటున్న సర్వేయర్ శ్రీరాములును రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. అతని నుంచి రూ.10వేల నగదును స్వాధీనం చేసుకుని కెమికల్ టెస్ట్‌లు నిర్వహించారు. అవినీతి సర్వేయర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఏసీబీ డీఎస్పీ తెలిపారు. ఈ మేరకు విచారిస్తున్నామన్నారు.

ఎస్‌బీఐలో అగ్నిప్రమాదం

స్పందించిన పోలీసులు, ఫైర్
రూ.50వేల మేర ఆస్తినష్టం
షార్ట్‌సర్క్యూట్ కారణం

కడప క్రైం, జనవరి 4: స్థానిక స్టేట్‌బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎర్రముక్కపల్లె బ్రాంచ్‌లో బుధవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్‌సర్క్యూట్‌తో మంటలు రేగాయి. బ్యాంకు లోపల వస్తువులు కాలిపోయి దట్టమైన పొగలు బయటికి రావడంతో అక్కడే విధులు నిర్వహిస్తున్న బ్లూకోల్ట్స్ కానిస్టేబుల్ రఫి, హోంగార్డు రమణయ్య సమాచారాన్ని పోలీసులకు, ఫైర్ అధికారులకు అందజేశారు. దీంతో ఫైర్ సిబ్బంది బ్యాంకు అధికారులకు సమాచారం ఇచ్చి సంఘటనా స్థలం చేరుకుని మంటలను అదుపు చేశారు. ఫైర్ సిబ్బంది అగ్ని ప్రమాదం తీరును పరిశీలించారు. విద్యుత్ మీటరు వద్ద షార్ట్‌సర్క్యూట్ జరిగి మంటలు వ్యాపించినట్లు నిర్ధారించారు. బ్యాంకు లోపల ఉన్న ఎలక్ట్రికల్ సామగ్రి, ఫ్యాన్‌ల సహా పలు పేపర్లు కాలి బూడిదయ్యాయి. మంటలు రేగి పొగలు చెలరేగడం తో పోలీసులు సకాలంలో స్పందించారు. దీంతో రూ.50వేల మేర ఆస్తి నష్టం జరిగినట్లు బ్యాంకు మేనేజరు వేణుగోపాల్ అగ్నిమాపక శాఖ అధికారుల కు ఫిర్యాదు చేశారు. బ్యాంకు లాకర్లు, ఇతర గదుల్లో ఎలాంటి ప్రమాదం చోటు చేసుకోలేదు.



కాలిన వస్తువులను బయటకు వేసిన దృశ్యం

సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

రాజంపేట టౌన్, జనవరి.4 : పట్టణంలోని రామ్‌నగర్ సాయిబాబా మందిరం లో గురువారం పురస్కరించుకుని షిర్డీ సాయిబాబాకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ సందర్భంగా సామూహిక సత్యనారాయణ వ్రతం శ్రీ షిరిడీసా యి సేవా ట్రస్ట్ చైర్మెన్ డాక్టర్ చెన్నూరు సుధాకర్‌ఆచారి ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ముందుగా సాయిబాబా స్వామికి పుష్పాభిషేకం, అనంతరం వ్రతం నిర్వహించారు.



సంక్షిప్తం



టీఎన్ఎస్ఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

రాజంపేట, జనవరి.4 : టీఎన్ఎస్ఎఫ్ క్యాలెండర్‌ను గురువారం టీడీపీ కార్యాలయంలో ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి టీఎన్ఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు వేణుగోపాల్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా విప్ మేడా మాట్లాడుతూ రాష్ట్రం లోటుబడ్జెట్‌లో ఉన్నప్పటికీ అనుభవంతో రాష్ట్రం అనేక సంక్షేమ పథకాలను సమర్ధవంతంగా అందిస్తున్నారన్నారు. విద్యార్థులకు సకాలంలో ఫీజు రీయింబర్స్‌మెంట్, మెస్‌చార్జీలు, స్కాలర్‌షిప్‌లు అందిస్తున్నార న్నారు. గడిచిన మూడున్నర సంవత్సర కాలంలో ప్రైవేటు, ప్రభుత్వ రంగాలలో దాదాపు 5లక్షల ఉద్యోగాలు ఇప్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వందేనన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా మహిళాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, టీఎన్ఎస్ఎఫ్ మండల అధ్యక్షులు శివకృష్ణ, నాయకులు వంశీ, భాను, భాస్కర్‌రావు, మౌలానా పాల్గొన్నారు.



సావిత్రిభాయిపూలే చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న దృశ్యం

విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలి

రాజంపేట, జనవరి.4 : విద్యార్థులు ఉన్నత లక్ష్యంతో చదవాలని వక్తలు సూచించారు. మండల పరిధిలోని చెర్లోపల్లె జెడ్పీహెచ్ఎస్ స్కూల్‌లోని విద్యార్థులకు స్టడీమెటీరి యల్‌లను, మోడల్‌టెస్ట్ పేపర్లను యూటీఎఫ్ నాయకులు గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ డీఈవో కృష్ణకుమార్ మాట్లాడుతూ సావిత్రిభాయి పూలే జయంతి వేడుకలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో యూటీఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ ఎం.నాగేశ్వ రగౌడ్, జిల్లా కార్యదర్శి డి.చంగల్ రాజు, ప్రధాన కార్యదర్శి పి.వెంకటసు బ్బయ్య, హెచ్ఎంలు ప్రతాప్‌దేవ్‌వర్మ భాస్కర్ రాజు పాల్గొన్నారు.

స్వచ్ఛాంధ్రప్రదేశే ప్రభుత్వ లక్ష్యం-విప్ మేడా



సమావేశంలో ప్రసంగిస్తున్న విప్ మేడా మల్లికార్జునరెడ్డి



డప్పు వాయిస్తున్న ప్రభుత్వ విప్ మేడా, శ్రీవాణి,



ముగ్గులు పరిశీలిస్తున్న దృశ్యం,



ఎడ్లబండిపై ర్యాలీ

రాజంపేట రూరల్, జనవరి.4 : ఆంధ్రప్రదేశ్‌ను స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిషలు కృషి చేస్తున్నారని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి పేర్కొన్నారు. రాజంపేట మండలం ఊటుకూరు, తాళ్ళపాక గ్రామ పంచాయతీలో జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా రాజంపేట, రైల్వేకోడూరు జన్మభూమి అబ్జర్వర్ సిహెచ్ వెంకయ్యచౌదరి ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. వారిని గ్రామ సర్పంచ్ లక్ష్మీనరసయ్య అధ్యక్షతన భారీ బాణా సంచా, మంగళ వాయి .ద్యాలతో ఎడ్ల బండిపై తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి ప్రధాన రహదారి నుంచి జెడ్పీహైస్కూల్ ప్రాంగణం వరకు ర్యాలీగా తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రం ఎంతో ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ప్రజలకు సామాజిక భద్రత కల్పించాలన్న ఉద్దేశ్యంతో పెన్షన్‌లు, రేషన్‌కా ర్డులు, వడ్డీలేని రుణాలు, చంద్రన్న బీమా, చంద్రన్న కానుకలు, హౌసింగ్‌లను అడిగిన వారందరికీ మంజూరు చేయడం జరుగుతోం దని తెలిపారు. అబ్జర్వర్ వెంకయ్యచౌదరి మా ట్లాడుతూ ఏపీఎండీసీ ద్వారా దాదాపు 100 డ్రింకింగ్ వాటర్‌ప్లాంట్లను ఏర్పాటు చేయడం జరిగిందని, రాజంపేట మండలాల్లో కూడా ఎమ్మెల్యే కోరిక మేరకు తాగునీటి వాటర్ ప్లాం ట్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఆర్డీవో వీరబ్రహ్మం మాట్లాడుతూ వ్యక్తిగత మరుగుదొడ్ల కోసం కొన్ని నియమ నిబంధనలను సడలించి ప్రతి ఒక్కరూ నిర్మిం చుకునే విధంగా చర్యలు చేపడుతున్నట్లు వివ రించారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ సురేష్‌రాజు , టీడీపీ అధ్యక్షుడు సుబ్ర మణ్యంనాయుడు, మాజీ మండలాధ్య క్షుడు బాపనయ్యనాయుడు, తెలుగుదేశం పార్టీ మహిళాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, సర్పంచ్ లక్ష్మీనరసయ్య, మాజీ సర్పంచ్ ఎం.ఎల్.నారా యణ, రాష్ట్ర తెలుగు రైతు నాయకులు శవనం వెంకటసుబ్బానాయుడు, వెంకటేశ్వర్లనాయుడు, విద్యుత్ కాంట్రాక్టర్ సుబ్బరాయుడు, ఆదిశేషారెడ్డి, చంగల్ రాయులు, డీఎల్‌పీవో రమణ, డిప్యూటీ తహాశీల్దార్ విజయభాస్కర్, ప్రభుత్వ పీపీ వెంకటస్వామి, టీచర్ సాయి పాల్గొన్నారు.

సర్వేనెంబర్లు చెబితే భూములు మేము చూసుకోవాలా..?

సర్వేనెంబర్లు చెబితే మేము వెళ్ళి ఆ భూములు వెతుక్కోవాల్నా..అంటూ జన్మభూమిలో సుబ్బ రాయుడు అనే వ్యక్తి సాక్షాత్తు ఆర్డీవోకే ఫిర్యాదు చేశారు.

ఆంజనేయస్వామి దేవాలయం వద్ద ఉన్న భూమిని అన్యాక్రాంతం చేస్తుంటే తహాశీల్దార్‌కు ఫిర్యాదు చేస్తే సర్వేనెంబర్లు చెప్పి చేతులు దులుపుకుంటున్నారని అధికారు లు ఉన్నది ప్రభుత్వ భూములను కాపాడాల్సిన బాధ్యత లేదా అంటూ నిలదీశారు. దీనిపై వెంటనే ఆర్డీవో స్పందిస్తూ పూర్తినివేదికను అందించాలని అధికారులను ఆదేశించారు.

ఏడేళ్లైనా పెన్షన్ రాలేదు నాయనా... !

ఏడేళ్ల క్రితం నాభర్త చనిపోయి వితంతు పెన్షన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరు గు తున్నా పెన్షన్ రాలేదని సున్నపురాళ్ళప ల్లె కు చెందిన వల్లూరి పాపులమ్మ అనే వృద్ధురా లు జన్మభూమి అధికారుల ఎదుట వాపోయింది.

ఆకట్టుకున్న ముగ్గుల పోటీలు

రాజంపేట మండలంలోని ఊటుకూరు జన్మభూమి కార్యక్రమంలో భాగంగా నిర్వ హించిన ముగ్గుల పోటీలు ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి పాఠశాలలో నిర్వహించిన ముగ్గుల పోటీలను పరిశీలించి విజేతలకు బహుమతు లు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా టీడీపీ మహిళా అధ్యక్షురాలు శ్రీవాణితో కలిసి విప్ మేడా డప్పు వాయిస్తూ ప్రత్యేకం గా ఆకర్షించారు. అనంతరం చంద్రన్న కానుకలను, వడ్డీలేని రుణాలను పంపిణీ చేశారు.

రూ.6.5కోట్లతో భూగర్భ డ్రైనేజీ పనులు

- నియోజకవర్గంలో 15మినరల్ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు
- జన్మభూమిలో ఏపీఎండీసీ ఎండీ వెంకయ్యచౌదరి

నందలూరు, జనవరి.4 : మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీలో రూ.6.5 కోట్ల వ్యయంతో భూగర్భ మురుగు కాలువ పనులు చేపట్టనున్నట్లు రాష్ట్ర ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి తెలిపారు. గురువారం అరవపల్లెలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహం ఆవరణలో సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ అధ్యక్షతన 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రజలందరికీ ఒకేలా న్యాయం జరిగేలా ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అవిరళకృషి చేస్తున్నారన్నారు. ఏపీఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ వెంకయ్యచౌదరి మాట్లాడుతూ జన్మ భూమి కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్విని యోగం చేసుకోవాలని కోరారు. ప్రజలందరికీ భద్రత కొరకే ముఖ్యమంత్రి చంద్రబాబునా యుడు అనేక సంక్షేమ పథకాలనుప్రవేశపెట్టి జన్మభూమి ద్వారా ప్రతి ఒక్కరికీ అందేలా చూస్తున్నా రన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మేడా మల్లికార్జునరెడ్డి రాజంపేట నియోజక వర్గంలో ఏపీఎండీసీ నిధులతో మినరల్ వాటర్‌ప్లాంట్లు ఏర్పాటు చేయాలని వెంకయ్య చౌదరికి విజ్ఞప్తి చేయడంతో నియోజకవర్గంలో 15మినరల్ వాటర్ ప్లాంట్లు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. ఆర్డీవో వీరబ్రహ్మం మాట్లాడుతూ మండలంలో మరుగుదొడ్లు లేని వారు నిర్మించుకొని జిల్లాలో మండలాన్ని ఓడీఎఫ్ ప్లస్‌గా తీర్చి దిద్దేందుకు కృషి చేయాలన్నారు. చెరువు తట్టు ప్రాంతంలోని గృహాలను సర్వే నిర్వహించి మరుగుదొడ్లు, ఎన్.టి.ఆర్ గృహాలు మంజూరు చేస్తామన్నారు. ఈ సందర్భంగా నాగిరెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాల హెచ్ఎం రామచంద్రయ్య, ఉపాధ్యాయురాలు గాయత్రీ దేవి ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ప్రజలను ఆకట్టుకొన్నాయి. కార్యక్రమంలో ఎంపీపీ మేడా పద్మజ, సింగిల్‌విండో అధ్యక్షులు మేడా విజయభాస్కర్‌రెడ్డి, మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మెన్ ఎద్దల సుబ్బరాయుడు, ఎంపీడీవో మల్లీశ్వరి, తహాశీల్దార్ చంద్రశేఖర్, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, రాజంపేట మార్కెట్‌యార్డ్ చైర్మన్ సురేష్‌రాజు, జెడ్పీటీసీ శివరామరాజు, టీడీపీ మహిళాధ్యక్షురా లు మల్లెల శ్రీవాణి, మండల అధ్యక్షుడు లక్ష్మీనరసయ్య, ఎంఈవో, ఈవోఆర్‌డి పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి



జన్మభూమిలో రేషన్‌కార్డులు పంపిణీ చేస్తున్న కమిషనర్ రమణారెడ్డి

రాజంపేట టౌన్, జనవరి.4 :పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుని పట్టణ శుభ్రతకు ప్రజలు తోడ్పడాలని రాజంపేట మున్సిపల్ కమిషనర్ ఎన్.వి.రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని రామ్‌నగర్‌లో 5వ వార్డు, 6వ వార్డుకు సంబంధించి జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్లు ఉండాలన్నారు. అనంతరం చంద్రన్న బీమాలో నగదును పంపిణీ చేశారు. ఇళ్ళ స్థలాలు అర్జీలను, రేషన్‌కార్డు పింఛన్‌ల కోసం అర్జీలను తీసుకున్నారు. ముందుగా గర్భిణులకు సీమంతాలు చేశారు. జన్మభూమి నాయకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

పశువుల మందులు పంపిణీ

జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా కమిషనర్ రమణారెడ్డిచే డాక్టర్ పి.తేజశ్రీ, జేవీవో ఎం.వరదయ్య పశువుల యజమానులకు మందులను పంపిణీ చేశారు. ముందుగా గొర్రెలు, మేకలకు, నట్టల నివారణ, గొంతు వాపు వ్యాధి టీకాలను వేశారు. కార్యక్రమంలో వార్డు జన్మభూమి కమిటీ సభ్యులు టి.సంజీవరావు, ఆర్.నరసిం హ, వై.శ్రీనివాసులు, నగరం విశ్వనాధాచారి, కె.రామన్న, రాజ, సుబ్రమణ్యంలతో పాటు టీడీపీ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చెన్నూరు సుధాకర్‌ఆచారి, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ వడ్డె రమణ, డీఈ శ్రీనివాసులు, ఏఈ మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రాజంపేట

నందలూరు - వీరబల్లి - టి.సుండుపల్లె



పెద్దూరు ఎస్టీ కాలనీ విద్యార్థులకు తిథి భోజనం

చిట్వేలి, జనవరి.4 : మండలంలోని పెద్దూరు గిరిజన కాలనీలో గురువారం ప్రాథమిక పాఠశాలలోని 32మంది అంగన్‌వాడీ కేంద్రంలోని 20మంది విద్యార్థులకు రాజంపేటకు చెందిన వాసవి సహృదయ ట్రస్ట్ ఆధ్వర్యంలో రాజాశరత్ బాబు తిథిభోజనం వడ్డించారు. ట్రస్ట్ సభ్యులు రవికాంత్, జగన్, జగదీష్, నాని పాల్గొన్నారు.

సంక్షిప్తం



ఎస్సీ, ఎస్టీ కేసు విచారణ చేస్తున్న డీఎస్పీ లక్ష్మీనారాయణ

ఎస్సీ, ఎస్టీ కేసును విచారించిన డీఎస్పీ

సిద్దవటం, జనవరి.4 : మండల పరిధిలోని మాధవరం-1 గ్రామంలో జనవరి1వ తేదీన ఇరువురిపై నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసును రాజంపేట డీఎస్పీ లక్ష్మీనారాయణ గురవారం విచారించారు. మాధవరం మాజీ సర్పంచ్ పనిమనిషి మునెయ్య, చలపాటి చంద్రా వర్గీయుడు శ్రీనివాసులు ఇద్దరు కులం పేరుతో దూషించుకొన్నారని ఒకరిపై మరొకరు జనవరి 1వ తేదీన కేసులు నమోదు చేసుకున్న విషయం విధితమే.. చలపాటి చంద్ర వేయించిన ఫ్లెక్సీ బోర్డులు చించారని మునెయ్యపై శ్రీనివాసులు ఒకరిపై ఒకరు కులం పేరుతో దూషించుకున్నారన్న కేసు విషయమై డీఎస్పీ పూర్వాపరాలు విచారించారు. అనంతరం బుధవారం సాయంత్రం భాకరాపేటలోని చర్చి సమీపంలోని మలుపు వద్ద రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన ప్రదేశాన్ని రాజంపేట డీఎస్పీ, రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మం, ఒంటిమిట్ట సీఐ రవికుమార్, సిద్దవటం ఎస్ఐ అరుణ్‌రెడ్డిలు పరిశీలించారు. ఈ ప్రాంతంలో రహదారి మలుపు ఉండటం తో రోడ్డు ఇరుకుగా ఉందని ఈ విషయా న్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ తామని ఆర్డీవో వీరబ్రహ్మం తెలిపారు. వారివెంట సిద్దవటం పోలీసులు పాల్గొన్నారు.

9మద్యం బాటిళ్లు సహా ఇరువురి అరెస్టు, రిమాండ్

సిద్దవటం, జనవరి.4 : నందలూరు మండలంలో గురువారం రాత్రి దాడులు నిర్వహించి 9మద్యం బాటిళ్ళతో సహా నాటు సారా స్వాధీనం చేసుకుని ఇద్దరిని అరెస్టు చేసి రిమాండ్‌కు పంపినట్లు సిద్దవటం ఎక్సైజ్ ప్రొహిబిషన్ సీఐ విశ్వేశ్వరరావు తెలిపారు. సిద్దవటం ఎక్సైజ్ ప్రొహిబిషన్ పరిధిలోని నందలూరు మండలం చింతకాయలపల్లెలో కొంత మంది అందించిన సమాచారం మేరకు దాడులు నిర్వహించామన్నారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులతో కలిసి సంయుక్తంగా నిర్వహించిన ఈ దాడుల్లో నారాయణ వద్ద అక్రమంగా రెండు లీటర్ల నాటు సారా, సుబ్బ రాయుడు వద్ద 9మద్యం బాటిళ్ళు లభ్యం కాగా వాటిని స్వాధీనం చేసుకు న్నామన్నారు. పట్టుబడిన వారిరువురిని గురువారం కోర్టులో హాజరుపరచగా జడ్జి రిమాండుకు ఆదేశించారని సీఐ తెలిపారు.

జన్మభూమి సాక్షిగా ఒక్కటైన నేతలు

- సాయితో పాటు ఏకమైన త్రిమూర్తులు.. కస్తూరి, జీఎన్ నాయుడు, కట్టా బాలాజీ
- మూడు మండలాల్లో విస్తృత పర్యటన
- దివంగత నేత కట్టా నారాయణయ్యకు శ్రద్ధాంజలి

రాజంపేట, జనవరి.4 : ఔను జన్మభూమి సాక్షిగా వారంతా ఒక్కటయ్యారు. తెలుగుదేశం పార్టీలోని రైల్వేకోడూరు నియోజకవర్గంలో కేంద్రమాజీ మంత్రి సాయిప్రతాప్‌తో పాటు రైల్వేకోడూరు నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీలోని ప్రధాన తెలుగుదేశం పార్టీ నాయకులు నియోజకవర్గ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధనాయుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ జీఎన్‌నాయుడు, టీడీపీ మాజీ కోడూరు ఇన్‌చార్జి కట్టా బాలాజీలు ఒక్కటిగా కలిసి రైల్వేకోడూరు నియోజకవర్గంలోని మూడు మండలాల్లో గురువారం విస్తృతంగా పర్యటించారు. జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో భాగంగా ముందుగా రైల్వేకోడూరు మండలంలోని కె.బుడుగుంటపల్లె గ్రామ జన్మభూమి సభలో పాల్గొని పలు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. తదనంతరం ఓబులవారిపల్లె మండలంలోని బోటుమీదపల్లె గ్రామంలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో నాయకులు పాల్గొని ప్రసంగించారు. తదనంతరం చిట్వేలి మండలం నగిరిపాడు పంచాయతీ జెట్టివారిపల్లెలో దివంగత టీడీపీ రాష్ట్ర నాయకుడు కట్టా నారాయణయ్య ఘాట్‌ను సందర్శించి నివాళులర్పించారు. ప్రధాన నేతలైన త్రిమూర్తులుగా పేరుగాంచిన కస్తూరి విశ్వనాధనాయుడు, జీఎన్‌నాయుడు, కట్టా బాలాజీలు కలిసి కేంద్రమాజీ మంత్రి సాయిప్రతాప్‌తో నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటించడం చర్చనీయాంశంగా మారింది. ఈ కార్యక్రమంలో నగిరిపాడు ఎంపీటీసీ కట్టా లోకేశ్వరనాయుడు, ప్రముఖ పారిశ్రామిక వేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు, రైల్వేకోడూరు ఎంపీపీ వెంకటేశ్వరరాజు, కట్టా ఇందీవర్‌నాయుడు, చిట్వేలి మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రవికుమార్ రాజు, సీనియర్ టీడీపీ నాయకులు సుబ్బరాయుడుతోపాటు ఆయా మండలాల నాయకులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



కోడూరు నియోజకవర్గంలో పర్యటించిన సాయి, జీఎన్, కస్తూరి, కట్టాబాలాజీ,



నారాయణయ్య ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న నేతలు

రికార్డులు సక్రమంగా ఉండాలి



జన్మభూమి గ్రామ సభలో పాల్గొన్న ఆర్డీవో దేవేంద్రరెడ్డి

వీరబల్లి, జనవరి.4 : జన్మభూమి కార్యక్రమంలో చేపడుతున్న రికార్డులు సక్రమంగా నిర్వహించాలని కడప ఆర్డీవో దేవేంద్రరెడ్డి అధికారులను సూచించారు. ఐదవ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన వీరబల్లి మండలం గోపవరం పంచాయతీ, తాటిగుంటపల్లె, ఓదివీడు పంచాయతీలలో గ్రామ సభల్లో పాల్గొన్నారు. తాటిగుంట పల్లె పంచాయతీ సర్పంచ్ సాదు పుష్పావతి, టిడీపీ మాజీ ఉపాధ్యక్షుడు తిమ్మారెడ్డి అధ్యక్షతన జరిగింది. ఓదివీడులో ఎంపీటీసీ రమణ, టిడీపీ నాయ కుడు సారధి రాజు అధ్యక్షతన ప్రత్యేకాధికారి మురళీధర్‌రెడ్డి తహసీల్దార్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు. సమావేశంలో పిచ్చికుంటపల్లెకు అంగన్‌వాడీ కేంద్రం కావాలని ప్రస్తుతం ఆరు సంవత్సరాల లోపు పిల్లలు 25 మంది ఉన్నారని ఎంపిడివో దృష్టికి తెచ్చారు. ఎంపీపీ సొరువు స్వప్న, టీడీపీ మండల అధ్యక్షుడు వీరనాగిరెడ్డి ఎంఈఓ గిరివరదయ్య పాల్గొన్నారు.

ఎస్టీ కాలనీ అభివృద్ధికి కృషి -విప్ మేడా

నందలూరు, జనవరి.4 : మండలంలోని పాటూరు పంచాయతీ నారాయణరాజుపేట ఎస్టీ కాలనీ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి అక్కడి గ్రామస్తులకు హామీ ఇచ్చారు. గురువారం నారాయణ రాజుపేట ఎస్టీ కాలనీలో జన్మభూమి పరిశీలకుడు ఏపీఎండీసీ ఎండీ వెంకయ్యచౌదరి, ఆర్డీవో వీరబ్రహ్మంతో కలిసి మరుగుదొడ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడి గ్రామస్తులు గ్రామంలో ప్రాథమిక పాఠశాలకు, అంగన్‌వాడీ కేంద్రాలకు భవనాలు, రోడ్లు ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే మేడాను కోరారు. దీంతో ఆయన సంబంధిత అధికారులతో మాట్లాడి ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేడా పద్మజ, సింగిల్‌విండో అధ్యక్షులు మేడా భాస్కర్‌రెడ్డి, జెడ్పీటీసీ శివరామరాజు, మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మెన్ ఎదుద్ల సుబ్బరాయుడు, సర్పంచ్ సమ్మెట శివప్రసాద్, తహవీల్దార్ చంద్రశేఖర్, రాజంపేట మార్కెట్‌యార్డ్ చైర్మెన్ సురేష్‌రాజు, నీటి సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మరుగుదొ డ్ల నిర్మాణాలను పరిశీలిస్తున్న ప్రభుత్వ విప్ మేడా

కొనసాగిన ఎంఆర్‌పీఎస్ ఉపవాస దీక్షలు

రాజంపేట టౌన్, జనవరి.4 : ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎంఆర్‌పీఎస్ నాయకులు చేస్తున్న ఉపవాస దీక్ష గురువారానికి రెండో రోజుకు చేరుకుంది. ఈ దీక్షలో ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకుడు వెలగచెర్ల శివయ్యమాదిగ మాట్లాడుతూ తెలుగు రెండు రాష్ట్రాల్లోని ప్రభుత్వాలు ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశ పెట్టేందుకు కృషి చేయాలన్నారు.

సినిమా గైడ్

రాజంపేట

సమద్ :మళ్లీ రావా
సుదర్శన్ :హల్లో..
పీవై : 2 కంట్రీస్
బీఎస్: ఒక్క క్షణం
ఎన్ఎస్ఆర్: ఎమ్.సి.ఎ (మిడిల్ క్లాస్ అబ్బాయి)

సంపద కేంద్రాన్ని వినియోగించుకోండి

- ప్రారంభోత్సవ కార్యక్రమంలో విప్ మేడా, ఏపీఎండీసీ ఎండీ వెంకయ్యచౌదరి



చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని ప్రారంభిస్తున్న విప్ మేడా, ఏపీఎండీసీ ఎండీ వెంకయ్యచౌదరి

నందలూరు, జనవరి.4 : మండలంలోని నాగిరెడ్డిపల్లె మేజర్ గ్రామ పంచాయతీ పరిధిలోని నారాయణరాజుపేట వద్ద 6.27లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రభుత్వ విప్ మేడా మల్లికార్జునరెడ్డి, ఏపీఎండీసీ మేనేజింగ్ డైరెక్టర్ వెంకయ్యచౌదరిలు సూచించారు. గురువారం ఈ కేంద్రాన్ని సర్పంచ్ సమ్మెట శివప్రసాద్ అధ్వర్యంలో వారు ప్రారంభించా రు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెత్త నుంచి సేంద్రీయ ఎరువులను తయారు చేసి రైతులకు అతి తక్కువ ధరకే అందివ్వడం జరుగుతుందన్నారు. సేంద్రియ ఎరువుల ద్వారా ఆరోగ్యకర పంటలతో పాటు అధిక దిగుబడి లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో వీరబ్రహ్మం, ఎంపీపీ మేడా పద్మజ, సింగిల్‌విండో అధ్యక్షులు మేడా విజయభాస్క ర్‌రెడ్డి, జెడ్పీటీసీ శివరామరాజు, మాజీ ఆర్టీసీ రీజనల్ చైర్మెన్ ఎద్దుల సుబ్బరాయుడు, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, ఎంపీడ ఈవో మల్లీశ్వరి, తహశీల్దార్ చంద్రశేఖర్, టీడీపీ మండల అధ్యక్షులు లక్ష్మీనరసయ్య, టీడీపీ జిల్లా మహిళాధ్యక్షురాలు మల్లెల శ్రీవాణి, మార్కెట్‌యార్డ్ చైర్మెన్ సురేష్‌రాజు, ఉపాధ్యక్షు డు తాటి సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.

బద్వేలులో పూరిగుడిసెలు దగ్ధం...

» పేలిన సిలిండర్లు » భయంతో పరుగులు తీసిన ప్రజలు




గుడిసెల్లో చిక్కుకున్న వారిని కాపాడుతున్న యువకులు, తగలబడుతున్న గుడిసెలు

బద్వేలు, జనవరి 4 : బద్వేలు పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాల సమీపంలో ప్రభుత్వ స్థలంలో ఆక్రమించి పలువురు నిర్మించుకున్న తాత్కాలిక గుడిసెలు గురువారం రాత్రి అగ్నికి ఆహుతయ్యాయి. సీపీఐ నేతృత్వంలో గత ఏడాది పేదలు గుడిసెలు వేసుకున్నారు. అనేక దఫాలు ఇంటిపట్టాలు మంజూరు చేయాలని అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. ఆక్రమించిన ప్రభుత్వ స్థలంలో నిర్మించుకున్న తాత్కాలిక గుడిసెల్లోనే పలువురు నివసిస్తున్నారు. గురువారం ఓ వృద్ధురాలు గుడిసెలో వంట చేస్తుండగా ప్రమాదవశాత్తు అగ్గిరవ్వలు ఎగిరి గుడిసె అంటుకుంది. వెంటనే పక్క పక్కనే ఉన్న గుడిసెలు అంటుకున్నాయి. గుడిసెల్లో నివసిస్తున్న పేదలంతా ఒక్కచోట గుమికూడి సమావేశం నిర్వహిస్తుండగా అగ్నిప్రమాదం జరగడంతో ఎలాంటి ప్రాణహాని జరగలేదు. వెంటనే అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందడంతో బద్వేలు, పోరుమామిళ్ల, కడప, మైదుకూరుల నుంచి వచ్చిన ఫైర్ఇంజిన్లు మంటలను అదుపు చేశాయి. గుడిసెల్లో ఉన్న దాదాపు 20 సిలిండర్లు పేలిపోయాయి. సిలిండర్లు పేలిన శబ్దాలతో గుడిసెల పరిసర ప్రాంతాల్లో ఉన్న ప్రజలు భయాందోళనలతో పరుగులు తీశారు. ఇప్పటికైనా ప్రభుత్వ అధికారులు స్పందించి ఇంటిపట్టాలు మంజూరు చేసి అగ్నిబాధితులకు అన్ని విధాలా న్యాయం చేయాలని బాధితులు వేడుకుంటున్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన అధికారులు

బద్వేలు పట్టణంలోని పాల్‌టెక్నిక్ కళాశాల సమీపంలో గురువారం రాత్రి జరిగిన అగ్నిప్రమాదం విషయం తెలుసుకున్న బద్వేలు సీఐ రెడ్డెప్ప, గోపవరం తహసీల్దార్ నరసింహులు, బద్వేలు తహసీల్దార్ మాధవక్రిష్ణారెడ్డి తమ సిబ్బందితో సంఘటనా స్థలాన్ని పరిశీలించి వివరాలను ఉన్నతాధికారులకు తెలియపరిచారు. స్థానిక నేతలు సంఘటనా స్థలాన్ని పరిశీలించి ప్రమాదానికిగల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడెక్కడి నుంచో వచ్చిన వ్యక్తులు ఈ ప్రాంతంలో అనధికారింగా గుడిసెలు వేసుకుని ఉన్నారని, ప్రభుత్వపరంగా వారికేమీ పరిహారం వచ్చే అవకాశం లేదని అధికారులు అభిప్రాయపడుతున్నారు. గురువారం రాత్రి 10 గంటల సమయంలో రాజంపేట ఆర్డీవో వీరబ్రహ్మాం, ఎమ్మెల్యే అదనపు ఎస్పీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

రాజకీయాల్లో హుందాగా ఉండాలి

» సభలో అవినాష్ తీరు సరిగా లేదు

» సీఎం సభను విజయవంతం చేసినందుకు ధన్యవాదాలు

» శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి

పులివెందుల టౌన్, జనవరి 4: రాజకీయాల్లో హుందాగా ఉండాలని శాసనమండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి అన్నారు. పులివెందులలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. జన్మభూమి సభలో ఎంపీ అవినాష్‌రెడ్డి తీరు సరిగా లేదని, అలా మాట్లాడడం పద్ధతి కాదన్నారు. వాస్తవంగా అవినాష్ రెడ్డి స్వభావం బాగుంటుందని, బుధవారం మాత్రం తాము ఏర్పాటు చేసిన జన్మభూమి సభలో ఆయన మాట్లాడిన తీరు సరిగా లేదని అన్నారు. ముఖ్యమంత్రి సభను విజయవంతం చేసిన ప్రజలు, కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. పోతిరెడ్డి పాడు నుంచి మనకు నీరు వచ్చేందుకు రూ. 2 వేలకోట్లు ఖర్చుపెట్టడం జరిగిందన్నారు. పులివెందుల అభివృద్ధికి ముఖ్యమంత్రి దాదాపు రూ.45 కోట్ల మేర నిధులు ఇచ్చారని, అన్నిచోట్ల 2 వేల మందికి మాత్రమే పింఛన్లు ఇవ్వడం జరిగిందని, కానీ మరో 1600 పింఛన్లు కావాలని కోరిన వెంటనే మంజూరు చేశారన్నారు. తాము సభను నిర్వహించుకుంటోంటే వైసీపీ నాయకులు వచ్చి అలా మాట్లాడడం ఏమిటన్నారు. రాజకీయంగా సభలు ఏర్పాటు చేసుకొని విమర్శించాలన్నారు. రాజకీయాల్లో మేము హుందాగా ఉంటాం.. మీరు కూడా హుందాగా ఉండాలని సూచించారు. ప్రస్తుతం మేం డ్యాం పనులు పూర్తిచేశామని, చివరి ఆయకట్టుకు నీరు వచ్చే వరకు మా కృషి ఆగదన్నారు. ప్రస్తుతానికి లక్ష్యం కొంతమేరకే చేరుకున్నామని, ఇంకా సాధించాల్సింది చాలా ఉందన్నారు. మరిన్ని నీళ్ల డ్యాంకు తీసుకొచ్చి రెండు సంవత్సరాల వరకు నీటి సమస్య లేకుండా చేస్తామని, ఏ ఒక్కరైతు బోరు ఎండిపోకుండా చూస్తామన్నారు. గతంలో ఇక్కడ పది బోర్లు వేసి ఎత్తిపోయిన సంఘటనలు చాలా ఉన్నాయని, అలాంటివి మన పులివెందుల్లో ఉండవన్నారు. నీరు ఉంటే ఏదైనా సాధిస్తామని భావించి తీసుకొచ్చామని, ఆ నీటితో రైతులు పంటలు పండించి అభివృద్ధి చెందుతారన్నారు. కడప జిల్లాపై ఎటువంటి వివక్ష చూపకుండా ముందుగానే జిల్లాకు నిధులు ఇచ్చి పనులను పూర్తిచేయించిన నాయకుడు చంద్రబాబునాయుడు అన్నారు. ఒక ప్రతిపక్ష నేత జిల్లా అయినా కూడా చంద్రబాబునాయుడు అభివృద్ధి చేస్తున్నారన్నారు. జగన్ పాదయాత్ర సందర్భంగా వేంపల్లెలో మా ప్రభుత్వంపై ఎన్నో విమర్శలు చేస్తున్నా అక్కడికి వెళ్లి మేమేమీ ప్రతి విమర్శలు చేయలేదన్నారు. వేంపల్లెలో పాదయాత్ర ప్రారంభించినప్పుడు ఒక రైతుతో మాకు రుణమాఫీ కాలేదని చెప్పించారని, ఆ రైతుకు రూ. 53 వేల రుణమాఫీ కూడా అందిందన్నారు. ఇలా బోగస్ యాత్రలు చేస్తున్నది జగన్ అన్నారు. తాము నిర్వహించే సభలో ఇలాంటివి మరొకసారి జరిగితే బాగుండదన్నారు. ఆ సభలో మేము కూడా ప్రతిఘటించాలనుకున్నా ముఖ్యమంత్రి హుందాగా ఉండాలని సూచించడంతో మాట్లాడలేదన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకత్వ శిక్షణ శిబిరం డైరెక్టర్ రామగోపాల్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహబూబ్‌బాష, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ హేమాద్రిరెడ్డి, కౌన్సిలర్ నాగరాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పీఎఫ్.. ఉఫ్!

» కడప కార్పొరేషన్‌లో మాయాజాలం »ఒకరి ఖాతాల్లో మరొకరి సొమ్ము

» ఆన్‌లైన్ ఊసే లేదు »అయోమయంలో పారిశుధ్య కార్మికులు

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 4 : కడప నగర పాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న కార్మికుల ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలు అస్తవ్యస్తంగా ఉన్నాయి. ఎవరి జీతం నుంచి మినహాయించే ప్రావిడెంట్ ఫండ్ మొత్తం వారి ఖాతాల్లో జమకావడం లేదని తెలుస్తోంది. దీంతో కార్మికులు నానా అవస్థలు పడుతున్నారు. కడప కార్పొరేషన్ పరిధిలో 1050 మంది కార్మికులు విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో పారిశుధ్య కార్మికులు 664 మంది, ఇంజనీరింగ్‌లో 300 మంది ఇతర శాఖలలో 86 మంది పనిచేస్తున్నారు. ఒక్కొక్కరికి నెలకు రూ.11 వేలు జీతం అందుతోంది. అందులో ఈఎస్‌ఐకి 1.75 శాతం (రూ.193) ఈపీఎఫ్‌కు 12 శాతం (రూ.1320) మొత్తాన్ని జీతం నుంచి కట్ చేసి కార్మికుల ఖాతాల్లో జమ చేయాల్సి ఉంది. అయితే ఈపీఎఫ్‌కు సంబంధించి కార్మికుడు జమ చేసిన మొత్తానికి ప్రభుత్వం తన వాటాగా కార్మికుడు చెల్లించిన దానికి సమానంగా చెల్లిస్తుంది. అంటే, కార్మికులు రూ.1320 చెల్లిస్తే ప్రభుత్వం తన వంతుగా రూ.1320 చెల్లిస్తుందన్న మాట. దీంతో పాటు జమ అయిన నిధులకు ప్రభుత్వం కనీస వడ్డీని కూడా చెల్లిస్తుంది. అయితే కార్పొరేషన్‌లో మాత్రం ఈ ప్రక్రియ జరగడంలేదని కార్మికులు వాపోతున్నారు. కార్మికుని పీఎఫ్ ఖాతా తెరవడంలోనే అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నట్లు ఆరోపణలున్నాయి. అధికారులకు ఆమ్యామ్యాలు చెల్లిస్తే వేరొకరి పీఎఫ్ నిధులు తమ ఖాతాల్లోకి జమ చేయించుకోవచ్చన్నట్లు సమాచారం. దీంతో కార్మికులు తాము జమ చేసుకున్న నిధులు తమకు చెందకపోవడంతో లబోదిబోమంటున్నారు.

పీఎఫ్ ఖాతా ఇలా..

కార్మికుని పీఎఫ్ ఖాతా తెరవాలంటే కార్మికుని పూర్తి పేరు, బ్యాంకు అకౌంటు నెం, ఆధార్, కార్మికుని ఐడీ నెం, ఇంటి అడ్రస్, పుట్టిన తేదీ వివరాలు పక్కాగా ఉండాలి. ఇవన్నీ పక్కాగా ఉంటే బ్యాంకు అకౌంటు నుంచి డబ్బులు ఎలా తీసుకుంటారో అంత ఈజీగా పీఎఫ్ సొమ్ము తీసుకువెళ్లవచ్చని, అధికారుల చుట్టూ తిరగనవసరం లేదని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చెబుతున్నాయి. అయితే కడప కార్పొరేషన్‌లో మాత్రం దీనికి భిన్నంగా కొనసాగుతోంది. కార్పొరేషన్ పీఎఫ్ ఖాతాలకు ఇంటి పేరు ఉండదు, ఆధార్ ఉండదు. బ్యాంకు అకౌంటు పరిస్థితి చూస్తే దారుణం. ఒకరి అకౌంటు నెంబరు వేరొకరి ఖాతాతో లింక్ అయి ఉంటుంది. కొన్నింటికి అది కూడా ఉండదు. పీఎఫ్ వివరాలు ఆన్‌లైన్ లాగిన్‌లో చేయాలని చెబుతున్నా పట్టించుకున్న దాఖలాలు లేవు.

ఆమ్యామ్యాల కోసం..!

జిల్లాలో కడప కార్పొరేషన్‌తో పాటు ఇతర మున్సిపాలిటీల్లో కూడా పీఎఫ్ నిధులకు భద్రత లేకుండా పోయింది. దీనికి ప్రధాన కారణం ఆమ్యామ్యాల కోసమేనని పలువురు కార్మికులు ఆరోపిస్తున్నారు. పీఎఫ్ ఖాతాల్లో అన్నీ సక్రమంగా ఉంటే కార్మికులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా వారే తమ ఖాతాను ఆన్‌లైన్‌లో చూసుకోవచ్చు. తమ ఖాతాలో ఎంత జమ అవుతుందో కూడా తెలుసుకోవచ్చు. దీని ద్వారా అధికారులకు మాత్రం ఎటువంటి ప్రయోజనం ఉండదు. అదే కార్మికుని ఖాతాలో ఇంటి పేరు తొలగించి ఆధార్ లేకుండా చేస్తే అది ఏ కార్మికుని ఖాతానో తెలియని పరిస్థితి. దీంతో ఎవరైతే ఆమ్యామ్యాలు చెల్లిస్తారో వారి ఖాతాల్లోకి వేరొకని నిధులు జమ చేసే అవకాశముందని కార్మికులు ఆరోపిస్తున్నారు. దీనిపై సమగ్ర విచారణ జరపాలని కార్మికులు కోరుకుంటున్నారు.

జేసీ-2 పైనే ఆశలు

ఇన్‌ఛార్జ్ కమిషనర్‌గా జేసీ-2 శివారెడ్డి బాధ్యతలు చేపట్టడంతో కార్మికుల ఆశలు చిగురించాయి. ఇప్పటికే కార్పొరేషన్‌పై తన మార్కును వేసుకున్న జేసీ-2 కార్మికుల పీఎఫ్ ఖాతాలపై కూడా దృష్టి సారించాలని కోరుతున్నారు. ఇప్పటికే కడప నగర పాలక సంస్థలో ప్రక్షాళన జరుగుతోంది. కమిషనర్ అయినా తమ పీఎఫ్ ఖాతాలపై దృష్టి సారిస్తే మేలు జరుగుతుందని కార్మికులు తలుస్తున్నారు. ఎంతో కష్టపడి దాచుకున్న కష్టార్జితం తమకే వచ్చే అవకాశాలు ఉంటాయని ఆశగా ఎదురు చూస్తున్నారు.

పాండిచ్చేరిలో వైద్య విద్యార్థి ఆత్మహత్య

మృతుడి స్వస్థలం కడప జిల్లా సంబేపల్లె మండలం

సంబేపల్లె, జనవరి 4: పాండిచ్చేరిలో వైద్య విద్యను అభ్యసిస్తున్న కడప జిల్లా సంబేపల్లె మండలం దేవపట్ల ఆవులవాండ్లపల్లెకు చెందిన రెడ్డిమల్ల భాస్కరరెడ్డి కుమారుడు మనీష్ కుమార్ రెడ్డి గురువారం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మనీష్‌రెడ్డి పాండిచ్చేరిలోని మహాత్మాగాంధీ మెడికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎంబీబీఎస్ చివరి సంవత్సరం చదువుతున్నాడు. అక్కడ ఏం జరిగిందో ఏమో తెలియదు.. కానీ గురువారం ఉదయం ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఒక్కగానొక్క కొడుకు.. డాక్టర్ కోర్సు పూర్తి అవగానే.. కుటుంబానికి అండగా ఉండాల్సిన వాడు.. కన్నవాళ్లకు కన్నీళ్లు మిగిల్చాడని తల్లిదండ్రులు రోదిస్తున్నారు. భాస్కర్‌రెడ్డి సోదరుడు గంగిరెడ్డికి పిల్లలు లేకపోవడంతో.. మనీష్‌రెడ్డిని దత్తత తీసుకుని ఆయన చదివించుకుంటున్నాడు. చివరి సంవత్సరం పరీక్షలు రాయాల్సి ఉంది. ఇంతలో ఏమైందో తెలియదు.. ఉరి వేసుకుని మృతి చెందాడని సమాచారం అందింది. గురువారం రాత్రికి మృతదేహం స్వగ్రామం వస్తుందని బంధువులు తెలిపారు. మనీష్‌కుమార్ రెడ్డి మృతితో స్థానికంగా విషాదం అలుముకుంది.

బైకును ఢీకొన్న గుర్తుతెలియని వాహనం

» ఇద్దరు యువకుల పరిస్థితి విషమం

ముద్దనూరు, జనవరి 4 : మండల పరిధిలోని కడప, తాడిపత్రి కొత్త హైవే రోడ్డులోని మంగపట్నం సమీపంలో గురువారం సాయంత్రం బైకును గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఇరువురి పరిస్థితి విషమంగా ఉంది. ఎస్ఐ నరసింహారెడ్డి సమాచారం మేరకు అనంతపురానికి చెందిన సురేంద్ర (20), సుబ్రమణ్యం (20) బైకు పై కడప వైపు నుంచి అనంతపురం వెళుతున్నారు. మంగపట్నం వద్దకు రాగానే గుర్తు తెలియని వాహనం ఢీకొంది. వెంటనే 108 వాహనంలో తాడిపత్రి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సుబ్రమణ్యం తలకు తీవ్రగాయం కావడంతో పరిస్థితి విషమంగా ఉన్నదని, పూర్తి వివరాలు తెలియరావాల్సి ఉందని ఎస్ఐ తెలిపారు.



తీవ్రంగా గాయపడ్డ సుబ్రమణ్యం

కడపలో ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ గర్వకారణం : జేసీ-2


అభ్యర్థులతో మాట్లాడుతున్న జేసీ-2 శివారెడ్డి


పరుగుపందెంలో అభ్యర్థులు


జిగ్‌జాగ్ అప్టికల్‌పై అభ్యర్థులు

కడప, స్పోర్ట్స్ జనవరి 4 : ఏడు జిల్లాలకు చెందిన ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీ కడపలో జరగడం గర్వకారణమని జాయింట్ కలెక్టర్-2 శివారెడ్డి అన్నారు. ఈనెల 3 నుంచి కడప నగరంలో జరుగుతున్న ఆర్మీ రిక్రూట్‌మెంట్ ర్యాలీని గురువారం ఆయన పర్యవేక్షించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కడప జిల్లాతో పాటు మరో 6 జిల్లాలకు వేదిక కడప కావడం గర్వకారణమని, రాష్ట్ర ప్రభుత్వం యువతకు స్టెప్ ద్వారా శిక్షణ ఇచ్చిందని తెలిపారు. జిల్లా నుంచి ఎక్కువ యువత ఎంపిక కావాలని ఆశాభావం వ్యక్తం చేశారు. జిల్లా సైనిక సంక్షేమ శాఖాధికారి డాక్టర్ మలిరెడ్డి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ డీఆర్‌వో గుంటూరు వారి ఆధ్వర్యంలో జరుగుతున్న ర్యాలీ కలెక్టర్ సహకారంతో జిల్లాలో జరుగుతోందని తెలిపారు. స్టెప్ సీఈవో


పులప్స్ చేస్తున్న అభ్యర్థులు

టి.మమత మాట్లాడుతూ అన్ని శాఖల సమన్వయంతో ఎంపికలు విజయవంతంగా పూర్తి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో ఆర్మీ అధికారులు, సిబ్బంది, పోలీస్ సిబ్బంది, డీఎంహెచ్‌వో సిబ్బంది, ఎలక్ట్రిసిటీ సిబ్బంది, స్టెప్ సిబ్బంది, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రెండవ రోజు ఎంపికలు : జోనల్ రిక్రూట్‌మెంట్ చెన్నై, గుంటూరు ఆర్మీ రిక్రూట్‌మెంట్ వారి సంయుక్త ఆధ్వర్యంలో కడపలో జరుగుతున్న ఆర్మీ ర్యాలీలో రెండవ రోజు చిత్తూరు, కడపకు చెందిన సోల్జర్ జనరల్ డ్యూటీ కేటగిరిలో 4560 మంది అభ్యర్థులు పాల్గొన్నారు. వీరికి ముందుగా ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ పత్రాల పరిశీలన, అనంతరం ఫిజికల్ ఫిట్‌నెస్‌కు సంబంధించి ఎత్తు, బరువు, చెస్ట్, రన్నింగ్, జిగ్‌జాగ్ వాకింగ్, లాంగ్ జంప్, పులప్స్‌ను నిర్వహించారు.

నేటి ఎంపికలు : ఈనెల 5వ తేదీ శుక్రవారం కర్నూలు, నెల్లూరు జిల్లాలకు చెందిన అభ్యర్థులకు ఎంపికలు జరగనున్నాయి.

ప్రజల సహకారంతోనే అభివృద్ధి సాధ్యం : మంత్రి ఆది

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 4: అభివృద్ధి జరగాలంటే ప్రభుత్వ కృషితో పాటు ప్రజల సహకారం ఎంతో ముఖ్యమని, టీడీపీ ప్రభుత్వంలోనే పేదల సంక్షేమం అభివృద్ధి ముందుకు సాగుతున్నాయని మంత్రి ఆదినారాయణరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక 11వ వార్డు కాన్పుల ఆస్పత్రిలో జన్మభూమి-మావూరు సభ 11వ వార్డు కౌన్సిలర్ గంటశాల సావిత్రమ్మ, 10వ వార్డు కౌన్సిలర్ జయశంకర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సభలో మంత్రి ఆది మాట్లాడుతూ ప్రొద్దుటూరు కంటే చిన్న గ్రామం తొం డలదిన్నె ఎంతో బాగుందన్నారు. అభివృద్ధి, పారిశుధ్యం పట్ల ప్రజల్లో అవగాహన పెంచాలన్నారు. రాష్ట్రంలో అయిదుకోట్ల మంది జనాభా ఉంటే 50 లక్షల మందికి రూ.6600 కోట్లు పెన్షన్లకే కేటాయిస్తున్నామన్నారు. చేనేత కార్మికులు, బీడీ కార్మికులకు 50 ఏళ్లకే పెన్షన్లు అందిస్తున్నామన్నారు. పట్టణాల్లో కంటే పల్లెల్లో దొంగల పోటు, దోమలపోటు ఉండదన్నారు. పట్టణాల నుంచి పల్లెలకు తరలిరండని పిలుపునిచ్చా రు. ఒక్క రేషన్ కార్డు మంజూరైందంటే అన్ని సంక్షే మ పథకాలకు అర్హులవుతారని పౌరసరఫరాల చైర్మన్ లింగారెడ్డి తెలిపారు. మున్సిపాలిటీని అభివృద్ధి చేయడానికి రూ.70 కోట్లు నిధులున్నా అధికారులు, సిబ్బంది లేక అభివృద్ధి కుంటుపడుతున్నదని మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి తెలిపారు. వచ్చే ఏడాదికి పట్టణ ప్రజలకు 24 గంట లు నీళ్ల సరఫరా చేస్తామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రఘురామిరెడ్డి, ఐడీసీ డైరెక్టర్ చెమికల పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్ అహ్మద్‌హుస్సేన్, మార్కెట్‌యార్డు చైర్మన్ బండి భాస్కర్‌రెడ్డి, మాజీ చైర్మన్ గురివిరెడ్డి, పట్టణ టీడీపీ మా జీ అధ్యక్షుడు ఘంటశాల వెంకటేశ్వర్లు, మైనార్టీ సె ల్ జిల్లా అధ్యక్షుడు ఫరీద్‌బాష, పట్టణ అధ్యక్షుడు ఇ.వి.సుధాకర్‌రెడ్డి, కౌన్సిలర్లు ఆనంద్, పుల్లయ్య, బాబు, సునంద, పిట్టా శ్రీను, రాష్ట్ర జన్మభూమి పరిశీలకులు మధుసూదన్‌రెడ్డి, కమిషనర్ శేషన్న, మెప్మా టీఎంసీ హరిత, సీవోలు పాల్గొన్నారు.

చేనేత పింఛన్లు పంపిణీ : చేనేత కార్మికులకు మంజూరైన 226 పెన్షన్లను మంత్రి ఆదినారాయణ రెడ్డి ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. గత నెల రోజులుగా 77 మంది చేనేత కార్మికులకు మంజూరైన పింఛన్లు పంపిణీ చేయమని చేస్తున్న ఆందోళన ఫలితంగా గురువారం జన్మభూమిలో 77 మంది కార్మికులకు మూడు నెలల పింఛను పంపిణీ చేశారు.





జన్మభూమి సభలో మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి, చేనేత పెన్షన్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

ఎర్రచందనాన్ని పరిరక్షిస్తాం

» బాధ్యతలు స్వీకరించిన ఏఎస్పీ నయీమ్ అస్మి

కడప క్రైం, జనవరి 4 : జిల్లాలో అరుదుగా ఉన్న ఎర్రచందనాన్ని పరిరక్షిస్తామని, ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అదనపు ఎస్పీ (ఆపరేషన్) అడ్నాన్ నయీమ్ అస్మి అన్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని ఓఎస్‌డీ కార్యాలయంలో ఆయన గురువారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎర్రచందనం అక్రమ రవాణాకు పాల్పడే స్మగ్లర్ల వివరాలు సేకరించి నిఘా ఉంచుతామన్నారు. ఉన్నతాధికారులు, సీనియర్ అధికారుల సూచనలు, సలహాలు పాటించి ఎర్రచందనాన్ని కాపాడుతామన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ అట్టాడ బాబూజీని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈయన 2013 బ్యాచ్‌కు చెందిన ఐపీఎస్ అధికారి. మొదటి పోస్టింగ్ గ్రేహౌండ్స్ విభాగంలో అసాల్ట్ కమాండర్‌గా 2015 సెప్టెంబరు నుంచి 2015 డిసెంబరు వరకు విధులు నిర్వహించారు. అక్కడ నుంచి బదిలీపై ఈస్ట్ గోదావరి జిల్లా రంపచోడవరంలోని నక్సల్స్ ప్రభావిత ప్రాంతంలో అదనపు ఎస్పీగా విధులు నిర్వహించారు. ఏఎస్పీగా పదోన్నతి పొంది కడప ఓఎస్‌డీ ఆపరేషన్‌గా బదిలీపై వచ్చారు. ఈయన జమ్ము కాశ్మీర్‌లోని శ్రీనగర్ పట్టణానికి చెందినవాడు. ఢిల్లీలో మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్ (పొలిటికల్ సైన్స్) విద్యనభ్యసించారు. తాను బదిలీపై జిల్లాకు రావడం సంతోషకరమని, అందరి సహకారంతో విధులు నిర్వహిస్తామన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న అదనపు ఎస్పీ నయీమ్ అస్మి, ఎస్పీ బాబూజీ అట్టాడను కలిసిన ఏఎస్పీ


రాజంపేట బైపాస్‌లో శ్మశానం నుంచి పోతున్న ప్రధాన మురుగు కాల్వ



మురుగునీళ్లలో సమాధులు

శవాలు ఏడుస్తున్నాయ్..

జననం.. జీవనం... జీవితం... ఎలా ఉన్నా , తేడా ఎంత ఉన్నా కలిసి శాశ్వతంగా విశ్రమించే కేంద్రమే శ్మశానం. కొందరు ఖననం చేస్తారు, మరికొందరు దహనం చేస్తారు. తేడా ఇది మాత్రమే. చచ్చాకైనా సుఖంగా, శాశ్వతంగా నిద్రపోతే చాలని అంటుంటారు. అయితే అలాంటి శ్మశానాల పరిస్థితి చూసి పాపం శవాలు దిగాలు పడే పరిస్థితి దాపురించింది. కబ్జాకు కాదేదీ అనర్హమంటూ నిర్దయ గా, నిబ్బరంగా శ్మశాన స్థలాలను కబ్జా చేస్తున్నారు. ఉన్న వాటిలో కనీస సౌకర్యాలు లేకపోవడంతో మృతుల బంధువులు, సన్నిహితులు, ఆప్తులు ముళ్ల కంపలపై నడుచుకుంటూ, మురుగునీటి మధ్య శ్మశానాల్లో వెళ్లాల్సి వస్తోంది. స్థలం కరువై తవ్విన చోటే గోతి తవ్వి ఖననం చేయాల్సిన దుస్థితి నెలకొంది. ఇంతటి దుర్భర పరిస్థితులున్నా పట్టించుకునే పాలకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు లేకపోవడం ప్రజల దురదృష్టం. ప్రస్తుత పరిస్థితి చూసి శవాలు ఏడ్చుకుంటాయేమో! ఏడ్చినా ఆశ్చర్య పోవాల్సిన పరిస్థితి లేదు. ఆత్మలు స్వర్గానికి వెళతాయో లేదో కానీ శవాలు మాత్రం నరకం లాంటి శ్మశానంలో మగ్గక తప్పదు.


కడప మార్కెట్‌యార్డు వద్ద గల శ్మశానంలోని సమాధులు

ఎనిమిదేళ్లుగా మంజూరు కాని నిధులు

వైఎస్ రాజశేఖర్‌రెడ్డి సీఎం అయ్యాక 2008 లో నగరంలోని అన్ని మతాల శ్మశాన వాటికలలో మౌళిక వసతుల కోసం రూ.3.20 కోట్లు విడుదల చేశారు. దీంతో కొన్ని శ్మశాన వాటిక లకు ప్రహరీ, నీటిసౌకర్యం కల్పించారు. అప్పటి నుంచి ఇప్పటివరకు ఎనిమిదే ళ్లుగా శ్మశానాల సౌకర్యాల కోసం ఒక్క పైసా నిధులు మంజూరు కాలేదు. అటు ప్రభుత్వం, ఇటు నగర పాలక సంస్థపై పాలకులు, ప్రజాప్రతినిధులు వత్తిడి తెచ్చిన దాఖలాలు లేవు. స్పందించిన పరిస్థితి లేదు. శవాల పరి స్థితి చూసి ఆత్మలు ఘోషిస్తున్నాయి. పాపం శవాలు ఏడుస్తూనే ఉన్నాయి.

అడుగుపడని మూడు మతాల శ్మశాన వాటిక

స్థలం కొరత, కబ్జాలను అధిగమించి హిందూ, ముస్లిం, క్రిస్టియన్ మూడు మతాలకు సంబంధించి శాశ్వత, పక్కా శ్మశాన వాటిక నిర్మాణం అడుగు కూడా ముందుకు పడలేదు. ఇందిరాన గర్ లే ఔట్ సమీపంలో దాదాపు పదేళ్ల క్రితం 25 ఎకరాల స్థలం కేటా యించారు. స్థలం కేటాయించారే కానీ పనులు మాత్రం ప్రారంభించలేదు.

కడప, సెవెన్‌రోడ్స్

కడప నగరంలో నాలుగు లక్షల పైచిలుకు జనాభా ఉంది. కడపలో 8 హిందూ శ్మశాన వాటికలు, రెండు క్రిస్టియన్ శ్మశాన వాటికలు సహా పలు ముస్లిం శ్మశాన వాటికలున్నాయి. మతాలు, ఆచారాల నేపథ్యంలో మృతదేహా లను కొందరు ఖననం చేస్తే మరికొందరు దహనం చేస్తారు. ఇందులో అధిక శాతం ఖననం అవుతుంటాయి. రాజంపేట బైపాస్, రామక్రిష్ణ కాలేజీ వెనుకవైపు, ఆర్‌టీసీ బస్టాండు వద్ద, బాలాజీనగర్, మరియాపురం, పాతకడపలలో ఒక్కొక్క హిందూ శ్మశాన వాటికలున్నాయి. మాచుపల్లె రోడ్డులో, రిమ్స్ సమీపంలో ఒక్కోటి చొప్పున క్రిష్టియన్ శ్మశాన వాటికలుంటే క్రిష్టా సర్కిల్, నకాష్ లతో పాటు కొన్ని మసీదులకు చెందిన ప్రాంతాల్లో ముస్లిం శ్మశాన వాటికలున్నాయి.

కబ్జాలకు గురవుతున్న శ్మశాన వాటికలు

- ఉన్న శ్మశాన వాటికలలో హిందూ శ్మశాన వాటికలు కబ్జాకు గురవుతున్నాయి. ముఖ్యంగా దేవునికడప రోడ్డులో దొరల గోరీ పక్కన ఉన్న హిందూ శ్మశాన వాటిక కుచించుకుపోయింది. కబ్జాదారులు దర్గాగా పాగా వేసి సొంతం చేసుకున్నారు. ఆరున్నర ఎకరా శ్మశాన వాటిక ప్రస్తుతం నాలుగు ఎకరాలకు దిగిపోయింది. ప్రహరీగోడ నిర్మాణ డిజైన్‌ను సైతం మార్చేసిన ఘనాపాటిలున్నారు. ప్రస్తుతం ప్రహరీ కూడా కూలిపోయి తుంటలుగా మిగిలింది.
- రాజంపేట బైపాస్‌లో ఉన్న శ్మశాన వాటికలో నుంచి ప్రధాన మురుగు కాల్వ ప్రవహిస్తోంది. దీంతో మురుగుకాల్వను కలిపి ప్రహరీ నిర్మించడంతో ఆ మురుగు కాల్వ శ్మశానంలో ఒక భాగమైంది.


కంపచెట్ల మధ్య పక్కపక్కనే సమాధులు

- ఇదిలా ఉంటే రామక్రిష్ణ కాలేజీ సమీపంలో ఉన్న శ్మశానవాటికకు వెళ్లే దారి కబ్జాకు గురి కావడంతో మృతదేహాలను తీసుకెళ్లేందుకు నానా ఇబ్బందులు పడాల్సి వస్తోంది. ఇలా ఏదో ఒక రూపంలో శ్మశాన స్థలాలు కుచించుకుపోవడంతో శ్మశానాలు నరక కూపాలుగా మారాయి. స్థలం లేక శవాన్ని పూడ్చిన చోటే మరో శవానికి గోతులు తీస్తున్నారు. ఎముకలు బయటపడుతున్నాయి.

- కుచించుకుపోతున్న శ్మశానాలు
- ఉన్నవాటిలో వసతులు శూన్యం
- తవ్విన చోటే గోతి తవ్వాల్సిన దుస్థితి
- శ్మశానాలకు ఎనిమిదేళ్లుగా మంజూరు కాని నిధులు

మౌళిక వసతులు శూన్యం

హిందూ, ముస్లిం శ్మశాన వాటికల్లో మౌళిక వసతులు ఏ మాత్రం లేవు. పాలకులు, ప్రజా ప్రతినిధులు పట్టించుకోకపోవడంతో నిర్వాహకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తోంది. వర్షం వస్తే నీటి మడుగులుగా మారుతున్నాయి. ఆ సమయంలో ఖననం చేయాల్సి వస్తే నీటిని మోటర్ల ద్వారా తోడుకుంటూ బురదలోనే పూడ్చాల్సి వస్తోంది. కొన్ని శ్మశాన వాటికల్లో వర్షం రాకున్నా శ్మశానాల్లో ఏర్పడిన గుంటల్లో నీరు ఇంకక మడుగులను తలపిస్తున్నాయి. వాటి చుట్టే గోతులు తీయాల్సి రావడంతో ఖనన ఇబ్బందులు తార స్థాయికి చేరుకుంటున్నాయి. ఇక నిధుల కొరత, పిచ్చి మొక్కలు తొలగించని కారణంగా ఆ మొక్కలు కాస్త ముళ్లపొదలుగా, కంపచెట్లుగా ఎదిగిపోయాయి. ఆర్టీసీ బస్టాండు వద్ద ఉన్న శ్మశాన వాటికలో లైట్లు ఏర్పాటుచేసినా మీటర్లు ఏర్పాటు చేయకపోవడంతో సరఫరా కాలేదు. మిగతాచోట్ల ఈ మాత్రం సౌకర్యం కూడా లేదు. దీంతో చీకటి పడితే లైట్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితి ఉంది.


ఒకే కుటుంబానికి సంబంధించిన సమాధులు


స్థలం లేక పక్కపక్కనే పూడ్చివేత


దొరల గోరీలలో వెళ్లేందుకు ద్వారం


దొరల గోరీలు పక్కన హిందూ శ్మశాన వాటిక

తరుణి

ఆర్థిక స్వావలంబనతో... ముందడుగు

డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం చేయూత

సమోస, ఫినాయిల్, రాగిమాల్ట్ తయారీతో ఆర్థిక ఎదుగుదల



ఆర్థిక స్వాలంబనలో రైల్వేకోడూరు డ్వాక్రా మహిళలు ముందుకుపోతున్నారు. ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు చేయూత నందిస్తోంది. బ్యాంకులు మహిళలకు రుణాలు అందించేందుకు ముందుకువస్తున్నారు. తీసుకున్న రుణాలతో మహిళలు ఆర్థికంగా రాణిస్తున్నారు. వివరాల్లోకి వెళితే.....

రైల్వేకోడూరు నియోజకవర్గంలో 2137 సంఘాలకు రూ.76.20కోట్ల మేరకు బ్యాంకులు రుణాలు అందించాయి. రైల్వేకోడూరు మండలంలో 1402 డ్వాక్రా సంఘాలు ఏర్పాటయ్యాయి. ఇందులో 743సంఘాలకు 2016-17 ఆర్థికసంవత్సరానికి బ్యాంకు లింకేజి ద్వారా రూ.29.32కోట్లు రుణాలు అందించారు. ఓబులవారిపల్లె మండలంలో 594 సంఘాలకు రూ.19.33కోట్లు, చిట్వేలిమండలంలో 226సంఘాలకు రూ.7.75కోట్లు, పెనగలూరు మండలంలో 277సంఘాలకు రూ.9.60కోట్లు, పుల్లంపేట మండలంలో 297 సంఘాలకు 10.19కోట్లు అందించారు. మొత్తం 2137సంఘాలకు రూ.76.20కోట్ల మేరకు బ్యాంకులు రుణాలు అందించాయి. ఈ సొమ్ముతో పలురకాల వంటకాలు, అల్లికలు, ఫ్యాన్సీస్టోర్స్, టైలరింగ్ తదితరవాటిపై మహిళలు సాధన చేసి ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. ప్రభుత్వం అన్నిరంగాల్లో మహిళలు ముందుకుపోవాలని చర్యలు తీసుకుంటున్నారు. వెలుగుపథకం అధికారులుకూడా మహిళలకు రుణాలు ఇచ్చేందుకు కృషిచేస్తున్నారు. స్థానిక అంకాళమ్మగుడివీధిలోని ఇంద్ర క్రాంతి డ్వాక్రాసంఘం సభ్యురాలు భారతి సమోసాలు తయారుచేసి ఆర్థిక వనరులు సమకూర్చుకుంటోంది. రోజుకు 100 సమోసాలు తయారుచేసి విక్రయిస్తోంది. సమోసాల్లో మంచి మసాలాలువేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకునివచ్చింది. రంగనాయకులపేటకుచెందిన బిస్మిల్లాగ్రూపుసభ్యురాలు సాబీరా ఫినాయిల్ తయారు చేస్తోంది. రోజూ 50 బాటిళ్లు తయారు చేస్తోంది. నాణ్యతగల ఫినాయిల్ అమ్మకాలు చేపడుతూ ఆర్థికంగా బలపడుతోంది. గాంధీనగర్‌కుచెందిన కీర్తనగ్రూపులోని నిర్మల షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు రాగిమాల్ట్ తయారు చేస్తారు. వీటిని రోజూ విక్రయాలు నిర్వహించి కొంత ఆర్థికంగా ముందుకుపోతున్నారు. రుణాలతో మండలంలోని డ్వాక్రాగ్రూపుల సంఘాల మహిళలు కలసి పసుపు, పబ్బిళ్లలు, కారపుచుట్లు, రాగిమాల్ట్, ఫినాయిల్, చిరుతిండ్లు, రాజురాణీబొమ్మలు, కొయ్య బొమ్మలు, బుట్టలఅల్లకం, సేంద్రియవ్యవసాయం, సేంద్రియమందులు, ఎరువులు తదితరవాటిని తయారు చేస్తున్నారు. ఫినాయిల్ బిస్మిల్లా గ్రూపు మహిళలు తయారుచేసి విక్రయిస్తున్నారు. రాగిమాల్ట్‌ను కీర్తన సంఘంవారు తయారు చేస్తున్నారు. లక్ష్మీగారిపల్లెకు చెందిన ధనలక్ష్మీ సంఘం వారు రాజురాణీ బొమ్మలు తయారు చేస్తున్నారు. వీటిని తిరుపతి, తమిళనాడు రాష్ట్రంలోని సేలం ప్రాంతంలో విక్రయిస్తున్నారు. మండలంలోని శెట్టిగుంట ప్రాంతంలో రాఘవేంద్ర సంఘంవారు కొయ్య బొమ్మలు తయారుచేసి విక్రయిస్తున్నారు. కుక్కలదొడ్డి, ధర్మాపురం, వెంకటరెడ్డిపల్లె తదితర ప్రాంతీయులు బుట్టల అల్లకం చేస్తున్నారు. కొందరు చీరలు అమ్మకాలు, మరికొందరు పసుపు, కుంకుమ తదితరాలను తయారు చేసుకుని ఆర్థికంగా పుష్టి పొందుతున్నారు. అయితే మహిళలు ఆర్థికంగా బాగుపడేందుకు వీలుగా వెలుగు అధికారులు సూచనలు, పర్యవేక్షణ జరుగుతోంది. కుటుంబాలు బాగుపడుతున్నాయని అధికారులు రైల్వేకోడూరు నియోజకవర్గంలోని డ్వాక్రాసంఘాల సభ్యులకు కితాబిచ్చారు.

రైల్వేకోడూరు



రాగిమాల్ట్ తయారుచేస్తున్న డ్వాక్రామహిళ



వివిధ రకాల చీరలను అమ్మకానికి పెట్టిన మహిళ ప్రసన్న

సమోసాల తయారీ

సమోసాల తయారీతో ఆర్థికస్వాలంబన సాధిస్తున్నాము. రోజూ అమ్మకాలు ఉండడంతో రోజువారీ ఉపాధి కలుగుతోంది. ఇంటిఅవసరాలు తీరుతున్నాయి. పిండివంటకాలతో ఆర్థికంగా కుదుటపడతామనే నమ్మకం ఏర్పడుతోంది. రోజుకు 100 సమోసాలు విక్రయిస్తున్నాము. రుణాలు సక్రమం గా చెల్లించి తిరిగి పొందుతున్నాము.



అనురాధ,
అంకాళమ్మగుడివీధి

ప్రభుత్వం చేయూత నందిస్తోంది



ప్రభుత్వం డ్వాక్రామహిళలకు చేయూత నందిస్తోంది. ఆర్థికంగా ముందుకు పోవాలని రంగనాయకులపేటలో ఫినాయిల్ పరిశ్రమ స్థాపించాము. ఒక బాటిల్‌కు రూ.18లు ఖర్చు అవుతోంది. దీన్ని రూ.25లకే విక్రయిస్తున్నాము. తక్కువ ధరకు దొరుకుతుంది. ఎక్కువ మన్నికగా ఉంటోంది.

సాబీరా, రంగనాయకులపేట

రాగిమాల్ట్ తయారీ లాభం

షుగర్, బీపీ వ్యాధిగ్రస్తులకు రాగిమాల్ట్ తయారీ చేస్తున్నాము. దీన్ని రోజూ తాగితే వ్యాధులు రాకుండా నియంత్రణ సాగుతోంది. రోజుకు 20ప్యాకెట్లు తయారుచేసి విక్రయిస్తున్నాము. ఒక్కప్యాకెట్ 70లకు విక్రయాలు సాగిస్తున్నాము. రాగులు జల్లిబెట్టి, ఎండబెట్టి, వేయించి రాగిమాల్ట్ తయారుచేస్తున్నాము. వెలుగుఅధికారులు, బ్యాంకులు సహకరిస్తున్నారు.




నిర్మల,
గాంధీనగర్





మగువలకు అందాన్ని తెచ్చిపట్టే వివిధ రకాల వస్తువులను ఇష్టపడుతుంటారు. ఇందులో భాగంగా చేతికి ఇంపైన గాజును తలదన్నే రీతిలో తయారు చేసిన ఆర్నమెంట్, రంగురాళ్లతో తయారు చేసిన గాజులు, డిజైన్లతో ప్రత్యేకంగా రూపొందించిన నెక్‌లెస్, కంఠాభరణాలు, చెవులకు దిద్దులు మార్కెట్‌లో కనువిందు చేస్తున్నాయి.



వీటి కొనుగోళ్లలో మహిళలు ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. తయారీదారులు మహిళల కోసం వివిధ రకాల డిజైన్లు రూపొందిస్తున్నారు.

What is Merchant Payment Limit?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. 'PSB Manthan' is relating to which of the following?
a) Milk churning
b) Discussions about banks, and their competencies, opportunities to buy or swap loan assets etc. c) Sea Churning
d) Doubts clarification e) None of these

2. Who are advised to strengthen 'cluster based lending'?
a) insurance companies b) Banks
c) mutual funds d) NBFCs
e) None of these

3. Which is called as (Pure) commodity money economy?
a) where money consists of gold or silver or oxen b) Paper Notes
c) Promissory Notes d) Shares
e) Debentures

4. 'Credit-money economy' consists which of the following?
a) negotiable debt certificates
b) promises to pay of financial intermediaries which are convertible only in the sense that they can be exchanged into other forms of debt
c) Both (a) and (b) d) Currency Notes
e) None of these

5. Direct Benefit Transfer (DBT) is Government's major reform initiative to re-engineer the existing delivery processes, ensuring better and timely delivery of benefits using Information & Communication Technology (ICT).DBT focuses on which of the following?
a) better targeting of beneficiary
b) timely disbursal of benefits
c) curbing of pilferage by de-duplication
d) elimination of ghost beneficiaries etc.
e) All the above

6. What is the mandatory information required to make an RTGS & NEFT payment?
a) Amount to be remitted.
b) Remitting customer's account number which is to be debited
c) Name of the beneficiary bank.;Name of the beneficiary.
d) Account number of the beneficiary; Sender to receiver information, if any&IFSC code of the destination bank branch e) All the above

7. What is Merchant Payment Limit (MPL)?
a) Merchant Payment Limit is merely a pre-authorization of payment limit where the Corporate can set a limit by pre-approving it for the purpose making payment to any Merchant (Utility bills/taxes) in a single session.
b) Actual payment can take place only if sufficient balance is available in the account. c) Both (a) and (b)
d) Payment to insurance companies
e) None of these

8. Who are the whole-time members In SEBI?
a) MadhabiPuriBuch b) G.Mahalingam
c) Sanjeev Kaushik d) All the above
e) None of these

9. What is the role of Insolvency and Bankruptcy Code (IBC) in the present scenario?
a) Encourage loans
b) to remove delays in the resolution process
c) promoting advertisements
d) encouraging industrialists
e) None of these

10. Recenlty Central Government has released the much-required equity capital for which PSBs?
a) BOI : Rs.2,257 Cr b) BoM : Rs.650 Cr
c) DB: Rs.243 Cr.
d) IDBI Bank: Rs.2729 Cr
e) All the above

11. Banks are mandated to maintain how much Capital Adequacy Ratio (CAR) (plus a capital conservation buffer 2.5 %)?
a) 9% b) 5% c) 4%
d) 3% e) 2 %

BANK PO/ CLERKS EXAM SPECIAL

12. Recently RBI only sold Rs.4,000 Crore bonds and cancelled how much worth bonds?
a) Rs.11,000 crores (i.e., Rs.3,000 crores in bonds due in 2022, Rs.8,000 crores in bonds due in 2031)
b) Rs.20,000 Crores c) Rs.15,000 Crores
d) Rs.25,000 Crores e) None of these

13. Which of the following are called as paper - based instruments?
a) Cheque b) Draft c) Both (a) and (b)
d)Share certificates e) None of these

14. In India, the payment and settlement systems are regulated by which act?
a) Banking Regulation Act, 1949
b) Payment and Settlement Systems Act, 2007
c) RBI Act,1934 d) ID Act
e) None of these

15. Pre-paid payment instruments can be issued in which form?
a) Smart card b) Magnetic stripe card
c) internet accounts d) internet wallets
e) All the above

16. In the government securities market, which are introduced?
a) zero coupon bonds
b) floating rate bonds
c) capital index bonds
d) All the above e) None of these

17. Who brought out its 'Bankers' Fair Practice' code in June 2004?
a) IRDAI
b) Indian Banks' Association (IBA)
c) PFRDA d) SEBI e) None of these

18. Which of the following are credit information companies?
a) CIBIL
b) Experian Credit Information Company (India) Pvt. Ltd.
c) Equifax Credit Information Services Pvt. Ltd.
d) High Mark Credit Information Company Ltd. e) All the above


19. What is 'Credit Score'?
a) It is a number statistically generated which indicates credit worthiness of an individual .
b) It indicates the probability that a person will be able to repay or not a debt extended to him / her on credit.
c) Both (a) & (b) d) Loan limit
e) None of these

20. When Securitization and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act was, originally, enacted in India?
a) 2000 b) 2002 c) 1999 d) 2006
e) None of these

21. 'Acquisition' of a company is also called as what?
a) merger b) take over of a company
c) amalgamation d) strategic alliance
e) None of these

22. How many types of mergers (of companies) are there?
a) horizontal mergers
b) vertical mergers c) extension mergers
d) conglomerate mergers
e) All the above 4 types

23. Tier- I capital of a bank consists which of the following?
a) paid-up equity capital
b) issued and fully paid ordinary shares/



common stock and perpetual non-cumulative preference shares and disclosed reserves
c) authorized capital d) All the above
e) None of these

24. How may pillars are there in the 'Basel II based Framework '?
a) 4 b) 2 c) 3 d) 1
e) None of these

25. Who released 'Basel III : A global regulatory framework for more resilient banks and banking systems (also known as Basel III : capital regulations) in December, 2010?
a) WB b) Basel Committee on Banking Supervision(BCBS)
c) IMF d) ADB e) OECD

26. What are the aims / objectives of the Basel III?
a) Improve the banking sector's ability to absorb shocks arising from financial and economic stress, whenever the source.
b) Improve risk management and governance
c) Strengthen banks' transparency
d) All the above
e) None of these

27. Tier - 2 capital includes which of the following?
a) Undisclosed reserves
b) Revaluation reserves
c) General provisions/ general loan - loss reserves
d) Hybrid(debt/equity) capital instruments
e) All the above

28. 'Subordinated term debt' includes which of the following?
a) conventional b) unsecured
c) subordinated debt capital instruments
d) All the above e) None of these

29. 'Guarantees' can be broadly classified into how manytypes?
a) Performance guarantees
b) Deferred Payment guarantees
c) Financial Guarantees
d) All the above 3 types
e) None of these

30. A mutual fund is set up in the form of _______ .
a) a trust
b) a company incorporated under the Indian Companies Act
c) By an Act of parliament
d) partnership e) None of these

31. Apart from its sponsors, a mutual fund will have which of the following?
a) trustees
b) Asset Management company
c) custodian
d) All the above e) None of these

32. What is the main function of an Asset Management Company (AMC)?
a) hold the securities of various schemes
b) manage the funds by making investments in various types of securities
c) hold its property for the benefit of the unit holders
d) All the above e) None of these

33. NAV is required to be disclosed by the mutual fund on which basis?
a) once in 5 years
b) once in 15 years
c) depending on the type of scheme
d) for every 10 years e) None of these

34. The aim of 'balanced funds' is to provide _______
a) growth (capital appreciation)
b) regular income
c) both'growth and regular income'
d) lumpsum income e) None of these

35. How many 'bancassurance models' are there?
a) corporate agency model or distribution alliance model
b) Joint venture model
c) Merger between a bank and an insurer
d) Build or buy own insurance operation
e) All the above

Praturi Potayya Sarma

Answers

1) b	8) d	15) e	22) e	29) d
2) b	9) b	16) d	23) b	30) a
3) a	10) e	17) b	24) c	31) d
4) c	11) a	18) e	25) b	32) b
5) e	12) a	19) c	26) d	33) c
6) e	13) c	20) b	27) e	34) c
7) c	14) b	21) b	28) d	35) e

7న 'టైమ్' మోడల్ ఎంసెట్

పోటీ పరీక్షల ప్రముఖ కోచింగ్ సంస్థ 'టైమ్'.. ఎంసెట్‌కు సిద్ధమవుతున్న వారికోసం ఈ నెల 7న హైదరాబాద్‌లో ఉచిత ఆన్‌లైన్ మోడల్ ఎగ్జామ్‌ను నిర్వహించనున్నది. ఈ ఏడాది నుంచి తెలంగాణ ఎంసెట్ కూడా ఆన్‌లైన్‌లో నిర్వహించనున్న విషయం తెలిసిందే. అదే విధంగా విద్యార్థులు ఈ నెల 8న 'టైమ్' వెబ్‌సైట్‌లో ఆన్‌లైన్ మాక్ టెస్టులు కూడా ప్రాక్టీస్ చేసుకోవచ్చు. త్వరలో TIME4EAMCET పేరుతో ఒక మొబైల్ యాప్‌ను టైమ్ ప్రారంభించనుంది. ఆన్‌లైన్ మోడల్ ఎంసెట్‌ను రాయాలనుకునే వారు కింద ఇచ్చిన వెబ్ సైట్ లింక్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చు.
వెబ్‌సైట్: https://www.time4education.com/local/articlecms/page.php?id=1319

జ్ఞానాత్మక రంగానికి చెందనిది ఏది?

2012 లో అడిగిన ప్రశ్నలు

1. శూన్య పరికల్పనకు ఉదాహరణ
1) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉంది
2) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండే అకాశం అసలు లేదు
3) నీటి లోతుకు పీడనానికి సంబంధం లేదు
4) నీటి లోతుకు పీడనానికి సంబంధం ఉండవచ్చు.

2. కిందివానిలో ప్రయోగాత్మక జ్ఞానానికి ఉదాహరణ కానిది
1) సాపేక్ష సిద్ధాంతం
2) న్యూటన్ గమన నియమం
3) బాయిల్ నియమం 4) అర్కిమెడిస్ సూత్రం

3. 'ద్రవరూపంలో లభించే లోహం పాదరసం'- ఇది ఒక?
1) సిద్ధాంతం 2) సత్యం
3) సాధారణీకరణం 4) పరికల్పన

4) చంద్రుని చలనాన్ని వివరించే 27 నక్షత్రాల గురించి వివరించిన వేదం?
1) రుగ్వేదం 2) యజుర్వేదం
3) అధర్వణ వేదం 4) సామవేదం

5. π విలువను కచ్చితంగా లెక్కించడాన్ని తెలియ జేసిన శాస్త్రవేత్త?
1) భాస్కరాచార్య 2) కోపర్నికస్
3) ఆర్యభట్టు 4) అరిస్టాటిల్

6. ఏ నియమానికి ఐన్‌స్టీన్‌కు ప్రథమ నోబెల్ బహుమతి లభించింది?
1) ద్రవ్యరాశి శక్తి సమతుల్యత
2) రెలెటివిటి సిద్ధాంతం 3) ఫొటో ఎలక్ట్రిక్ ఎఫెక్ట్
4) బ్రౌనియన్ నియమం

7. వినియోగదారునికి సౌఖ్యవంతమైన జీవనాన్ని అందించడానికి దోహదపడే విజ్ఞాన విలువ?
1) ఔపయోగిక విలువ
2) వృత్తి విలువ
3) సౌందర్య విలువ
4) ఉత్తేజాన్ని కలిగించే విలువ

8. సెక్స్‌టంట్ పరికరం పనిచేసే విధానాన్ని బోధించేటప్పుడు ఉపాధ్యాయుడు సహ సంబంధాన్ని అవలంభించగల పాఠ్య విషయాలు
1) రసాయన శాస్త్రం, రేఖాగణితం
2) భౌతిక శాస్త్రం, భూగోళ శాస్త్రం
3) రసాయన శాస్త్రం, భూగోళశాస్త్రం
4) భౌతికశాస్త్రం, రసాయన శాస్త్రం

9. విద్యార్థులు 'ప్రయోగానికి కావల్సిన పరికరాలు సమర్థంగా వాడగలిగారు'. వారిలో కింది ఏ నైపుణ్యం పెంపొందుతుంది?
1) పరిశీలన 2) హస్తలాఘవ
3) నివేదన 4) చిత్ర లేఖన

10. కిందివానిలో జ్ఞానాత్మక రంగానికి చెందనిది?
1) విశ్లేషణ 2) సంశ్లేషణ
3) అభిరుచి 4) వినియోగం

11. ఒక విద్యార్థి 'పీడనానికి, ఘణపరిమాణానికి మధ్యగల సంబంధం చూపే గ్రాఫ్‌ను వ్యాఖ్యానం చేయును' అనే ప్రవర్తన మార్పు కింది ఏ లక్షణానికి సంబంధించింది?
1) జ్ఞానం 2) వినియోగం
3) నైపుణ్యం 4) అవగాహన

12. 'లక్ష్యాల సాధన కంటే విద్యార్థుల భాగస్వామ్యం ముఖ్యం' అనే వాదాన్ని లేవదీసిన వారు?
1) ల్యాటమ్ 2) జుకోసన్ 3) కెల్లి 4) సాకట్

13. ఈ కింది పద్ధతిలో విద్యార్థి స్వయం ప్రతిపత్తి కలిగి ఉండడు.
1) చారిత్రక పద్ధతి 2) ప్రయోగశాల పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) సమస్యా పరిష్కార పద్ధతి

14. ఈ కింది పాఠంలో దేనిని వ్యక్తిగత ప్రయోగశాల పద్ధతి ద్వారా సమర్థంగా బోధించవచ్చు?
1) నైట్రిక్ ఆమ్లం తయారు చేయుట
2) ధ్వని రికార్డింగ్, పునరుత్పాదన
3) సాపేక్ష సిద్ధాంతం
4) కటకాల్లో ప్రతిబింబ లక్షణాలు

15. 'పాఠ్య విషయాన్ని విద్యార్థి తన సామర్థ్యానికి తగిన వేగంతో అభ్యసిస్తాడు అనేది కార్యక్రమయుత అభ్యసనానికి చెందిన ఈ కింది సూత్రం.
1) క్రియాత్మక ప్రతిస్పందన సూత్రం
2) తక్షణ పునశ్చరణ సూత్రం
3) స్వీయగమన సూత్రం
4) విద్యార్థి పరీక్షా సూత్రం

16. 'సూక్ష్మ బోధన తగ్గించిన బోధనా వ్యూహం'. కానీ దీనిలో ఈ కింది అంశం తగ్గించబడదు.
1) లక్ష్యాత్మక పరిశీలన
2) తరగతి కాలం
3) పాఠ్యాంశ నిడివి
4) తరగతి పరిమాణం

17. ఈ కిందివానిలో సమ్మిళిత కృత్యం కానిది
1) సింహావలోకనం 2) ప్రదర్శన
3) సామాన్యీకరణం 4) నియోజనం

18. ఈ కింది వానిలో ఒకటి పరోక్ష అనుభవం.
1) విద్యార్థి ప్రదర్శనను పరిశీలించుట
2) విద్యార్థి క్షేత్ర పర్యటనకు వెళ్లుట
3) విద్యార్థి మ్యూజియాన్ని దర్శించుట

టెట్ / డిఎస్సీ
ప్రత్యేకం



4) విద్యార్థి దూరదర్శినిలో పాఠాన్ని చూడటం

19. త్రిమితీయ ఉపకరణములను తెరపై ప్రతిక్షేపించడానికి ఏ పరికరాన్ని వినియోగిస్తారు?
1) ఎల్‌సిడి ప్రొజెక్టరు 2) స్లైడ్ ప్రొజెక్టరు
3) ఫిల్మ్ ప్రొజెక్టరు 4) అపార దర్శక ప్రొజెక్టరు

20. కిందివాటిలో ఒకటి గ్రాఫిక్ ఉపకరణము
1) పోస్టర్ 2) డయేరియా
3) మాక్ అప్ 4) రికార్డింగ్

21. ఈ కింది వాటిలో ఏ బోధనోపకరణం విద్యార్థి దృష్టిని ఆకట్టుకోవడంలో ఎక్కువ ఫలవంతంగా ఉంటుంది.
1) చార్ట్ 2) చిత్రం
3) నిజవస్తువు 4) నమూనా

22. ఈ కిందివానిలో ఏ ప్రయోగశాల రిజిష్టరులో విద్యార్థి సంతకం తప్పనిసరి?
1) ఆర్డరు రిజిష్టరు 2) రిక్వయిర్‌మెంట్ రిజిష్టరు
3) స్టాక్ రిజిష్టరు 4) ఇష్యూ రిజిష్టరు

23. ఒక విద్యార్థి ప్రమాదవశాత్తు గాఢ ఆమ్లము తాగినట్లయితే అధిక నీటితో పాటు అతనికి ఇవ్వాల్సిన ద్రావణం?
1) నిమ్మరసం 2) మిల్క్ ఆఫ్ మెగ్నీషియా
3) సోడియం బైకార్బోనేట్ 4) సోడియం క్లోరైడ్

24. రెండు దండయాస్కాంతాలు, ఇనుప రజను, సిల్క్ దారం ఉపయోగించి ఈ కింది భావనను ప్రదర్శించలేము
1) విద్యుదయస్కాంతం 2) దిగ్దర్శక ధర్మం
3) అయస్కాంత ధృవాల నియమం
4) అయస్కాంత బలరేఖలు

25. పాఠశాల తన విద్యా లక్ష్యాలు సాధించడానికి విద్యార్థి నిర్వహించే కార్యకలాపాల సమాహార రూపమే పాఠ్య ప్రణాళిక అని ఎవరు అన్నారు?
1) కన్నింగ్ హోమ్ 2) సామ్యూల్
3) క్రో అండ్ క్రో 4) అల్బెర్టి అండ్ అల్బెర్టి

26. మనదేశ సంస్కృతి, సంప్రదాయాలను భద్రపరిచి ముందు తరాలకు అందించే పాఠ్య ప్రణాళికా సూత్రం?
1) సమైక్యతా సూత్రం 2) కలిపి ఉంచే సూత్రం
3) పరిరక్షణ సూత్రం 4) ఉపయోగితా సూత్రం

27. సైన్స్ పాఠంలోని ప్రదర్శన వస్తువులను మూల్యాంకనం చేయడానికి ఎన్‌సిఇఆర్‌టి వారి నియమావళి ప్రకారం ఈ కింది అంశానికి ఎక్కువ మార్కులు ఇచ్చారు.
1) శాస్త్రీయ పద్ధతి 2) నవీన కల్పనా శక్తి
3) క్షుణత 4) సాంకేతిక నైపుణ్యం

28. సెకండరీ విద్యార్థుల కోసం కేరళ శాస్త్ర సాహిత్య పరిషత్ ప్రచురించే మాసపత్రిక?
1) యురికా 2) శాస్త్ర కేరళం
3) శాస్త్రగతి 4) పరిషత్ వార్త

29. రసాయన సమీకరణాలు రాయడం, గణించడంలో విద్యార్థులకు గల ప్రత్యేక అడ్డంకులను కనుగొనటానికి ఈ కింది మూల్యాంకనాన్ని వాడతారు?
1) రూపన 2) సంకలన
3) సమస్య నిర్ధారణ 4) స్థాన నిర్ధిష్టత

30. ఈ కిందివానిలో ఒకటి సరైన సమాధానాన్ని ఎంపిక చేసే రకం కాదు
1) తప్పు ఒప్పు సమాధాన ప్రశ్నలు
2) జతపరిచే ప్రశ్నలు 3) ఖాళీలను పూరించే ప్రశ్న
4) బహుళైచ్ఛిక ప్రశ్నలు

31. పరిపుచ్ఛ నిర్వహించే వారు కొన్ని ప్రశ్నలను అడిగి వాటి స్పందనలను స్వయంగా కింది ఏ ఎంక్వయిరీ ఫారమ్‌లో నింపుతారు
1) ప్రశ్నావళి 2) షెడ్యూల్
3) చెక్‌లిస్ట్ 4) ఏదీకాదు

32. ఖాళీలను పూరించే ప్రశ్నలకు రాసే సరైన విధానం?
1) బయోగ్యాస్---------శక్తి వనరు
2) ------------తరగని శక్తి వనరు
3) -----------గ్యాస్------శక్తి------
4) -------గ్యాస్ తరగని-------

2014లో అడిగిన ప్రశ్నలు

33. ఎల్లప్పుడూ ఒక నిజమైన ప్రవచనము శాస్త్రీయ భావనను న్యాయపర్చే పాత్ర పాటిస్తుంది
1) అవి విశ్వజనీనమైన నిత్య సత్యాలు
2) అవి లక్ష్యాత్మకతను కలిగి ఉండవు
3) వాటి హద్దు మీరకుండా స్థాపించిన సత్యాలకు లోబడి ఉంటాయి
4) కాలగమనంలో మార్పులు చెందవు

34. సూర్య చంద్ర క్యాలెండరును రూపొందించిన ఖగోళ శాస్త్రవేత్తలు ఏ దేశస్థులు
1) గ్రీసు 2) ఈజిప్టు
3) ఇంగ్లాండ్ 4) ఇండియా

35. 'జ్ఞానం మరింత జ్ఞాన సముపార్జన కోసం' అనే భావాన్ని సాధించడానికి ప్రధానంగా ఉపయోగపడే విలువ?
1) నైతిక 2) బౌద్ధిక
3) సాంస్కృతిక
4) వృత్తిపరమైన



శీలం దేవేందర్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

36. 'విలువల వర్గీకరణ అంత సంతృప్తికరంగా లేదు' అని బ్లూమ్ విద్యాలక్ష్యాల వర్గీకరణను విమర్శించిన వారు?
1) సాకెట్ 2) జాక్సన్
3) ల్యూటన్ 4) ఆర్నెల్

37. 'కంపించే ప్రతి వస్తువు ధ్వనిని ఉత్పత్తి చేస్తుంది' అనే భావనాభ్యసనంలో అభివృద్ధి అయ్యే ముఖ్య స్పష్టీకరణ
1) సాధారణీకరించును
2) సరైన ప్రయోగ విధానం సూచించును
3) కారణాలు తెలుపును 4) ప్రాగుక్తీకరించును

38. విద్యార్థులు వివిధ రకాల దారాల మందాలను కనుగొనడానికి చేసే ప్రాజెక్టు?
1) అధ్యయన 2) అన్వేషణ
3) పరిశీలన 4) సృజనాత్మకత

39. రెండు వేర్వేరు పదార్థాలతో తయారు చేసిన రెండు ఏకరీతి కాఫీ కప్పుల్లో ఉష్ణ నిల్వ ధర్మాన్ని పోల్చే ప్రయోగం రకం?
1) ఉదాహరణ 2) ఉత్పాదన3) పరిమాణాత్మక ఫలితాలు కనుగొనడం 4) నిరూపణ

40. అనుకూల శాబ్దిక పునర్బలనం ఎంపిక చేయండి
1) తల ఊపడం 2) ముఖ కవళికలు మార్చడం
3) బహుమానం
4) మాటల ద్వారా ప్రశంసించడం

41. కిందివానిలో అధ్యయన పర్యటనల కన్నా మూర్త అనుభవాన్ని ఇచ్చేవి?
1) ప్రదర్శనలు 2) నాటకీకరణాలు
3) టీవీ కార్యక్రమాలు 4) నిశ్చల చిత్రాలు

సమాధానాలు

1) 3	10) 3	19) 1	28) 2	37) 1
2) 1	11) 4	20) 1	29) 3	38) 3
3) 2	12) 2	21) 3	30) 3	39) 4
4) 2	13) 1	22) 4	31) 3	40) 4
5) 3	14) 4	23) 2	32) 1	41) 2
6) 3	15) 3	24) 1	33) 3	
7) 1	16) 1	25) 4	34) 2	
8) 2	17) 2	26) 3	35) 2	
9) 2	18) 4	27) 1	36) 4	

అడ్మిషన్స్



వామ్నికామ్

పుణెలోని వైకుంఠ మెహతా నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కో-ఆపరేటివ్ మేనేజ్‌మెంట్(వామ్నికామ్) పీజీ డిప్లొమా కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

పీజీ డిప్లొమా కోర్సు - అగ్రి బిజినెస్ & మేనేజ్‌మెంట్

అర్హత: డిగ్రీ. క్యాట్/మ్యాట్/గ్జాట్/సీమ్యాట్/ఎటిఎంఎ ఉత్తీర్ణత. **దరఖాస్తు విధానం:** ఆన్‌లైన్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.500
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 మార్చి 31
వెబ్‌సైట్: https://vamnicom.gov.in/content/post-graduatediplomamanagement

షిప్పింగ్ కార్పొరేషన్

షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా గ్రాడ్యుయేట్ మెరైన్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి అవివాహితుల నుంచి దరఖాస్తులు కోరుతోంది.
సీట్ల సంఖ్య: 40. **అర్హత:** బిఇ, బిటెక్(మెకానికల్)
వయోపరిమితి: 28 సంవత్సరాలు
ఎంపిక: ఆన్‌లైన్ రాత పరీక్ష
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 2018 జనవరి 20
హార్డ్‌కాపీల సమర్పణకు చివరి తేదీ: 2018 జనవరి 23
రాత పరీక్ష తేదీ: 2018 ఫిబ్రవరి 4
వెబ్‌సైట్: http://www.shipindia.com/careers/fleet-personnel.aspx

ఎన్‌పిటిఐ

నైవేలీలోని నేషనల్ పవర్ ట్రైనింగ్ ఇన్‌స్టిట్యూట్(ఎన్‌పిటిఐ)లో గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సులో ప్రవేశానికి దరఖాస్తులు కోరుతోంది.

గ్రాడ్యుయేట్ ఇంజనీర్స్ కోర్సు

అర్హత: బిఇ(మెకానికల్/ఎలక్ట్రికల్/ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్/ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్/ప్రొడక్షన్/కంట్రోల్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్/ఎలక్ట్రానిక్స్ అండ్ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజనీరింగ్)
దరఖాస్తు విధానం: ఆఫ్‌లైన్ ద్వారా
చివరి తేదీ: 2018 జనవరి 19
చిరునామా: The Director / Head of Institute
National Power Training Institute,
Southern Region, Block-14 Neyveli- 607 803,
Tamilnadu.

రైల్వేకోడూరు

రాష్ట్రీయ కథాశిబిరంకు సిల్వర్‌బెల్స్ విద్యార్థులు

రైల్వేకోడూరు, జనవరి4: గుజరాత్‌లో ఈనెల6 నుంచి 13వతేదీవరకు శ్రీవేదిక్‌మిషన్‌ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించే 20వరాష్ట్రీయ కథాశిబిరంకు సిల్వర్‌బెల్స్‌విద్యార్థులు ఎంపికైనట్లు స్కూలు కరస్పాండెంట్ ఎంవీకుమార్ తెలిపారు. పాఠశాలనుంచి జె.హర్షవర్ధన్‌రెడ్డి, ఏ.జశ్వంత్ అనే 9వతరగతి విద్యార్థులు ఎంపికయ్యారన్నారు.



సంక్షిప్తం



గ్రామసభల్లో మాట్లాడుతున్న పార్టీ అధ్యక్షుడు కె.కె.చౌదరి

గ్రామాల అభివృద్ధే జన్మభూమి లక్ష్యం

చిట్వేలి, జనవరి.4 : గ్రామాలను అన్నివిధాలా అభివృద్ధి చేసేందుకు జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు మండల పార్టీ అధ్యక్షుడు కస్తూరి కోటేశ్వరచౌదరి అన్నారు. చిట్వేలి మండలం పోళ్ళోపల్లెలో గురువారం సర్పంచ్ ఆదిలక్షుమ్మ అధ్యక్షతన జన్మభూమి-మాఊరు గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ కట్టా గుండయ్యనాయుడు మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు సమస్యలను తెలుసుకునేందుకు జన్మభూమి కార్యక్రమం వేదికలా ఉపయోగపడుతుందన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను అందించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశా లలో ఎంపీడీవో మస్తాన్ వల్లీ కబడ్డీ పోటీలను ప్రారంభించారు. ఎంపీటీసీ శివప్రసాద్ రాజు, మం డల ప్రత్యేక అధికారి శివరుద్రగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



గ్రామసభలో లబ్ధిదారులకు చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున్న ఎంపీపీ

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి తప్పనిసరి

పెనగలూరు, జనవరి.4 : గ్రామంలోని ప్రతి నివాసంలో తప్పనిసరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని తహశీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, ఎంపీడీవో ప్రతాప్ సూచించారు. గురువారం సింగనమల, ఓబిలి గ్రామాలలో జన్మభూమి-మాఊరు 5వ విడత కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఓబిలిలో ఎంపీపీ ఇర్షాద్‌బేగం మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా మరుగుదొడ్ల నిర్మాణం ప్రారంభించిందని, అందులో భాగంగా మండలంలోని 16 గ్రామ పంచాయతీలను ఓడీఎఫ్‌గా ప్రకటించడం జరిగిందన్నా రు. సమావేశంలో మండల పార్టీ అధ్యక్షుడు కొత్త బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి వెంకటరమణ, కో-ఆప్షన్ సభ్యుడు షామీర్, తెలుగుయువత రాష్ట్ర నాయకులు చిగురుపాటి ధనుంజయనాయుడు, వెంకటేశ్వర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి పాల్గొన్నారు.

కార్మికులకు ప్రభుత్వ సాయమందించాలి

రైల్వేకోడూరు, జనవరి4: కార్మికులకు ప్రభుత్వం చేయూతనందించాలని రాష్ట్రప్రధాన కార్యదర్శి ముత్యాలు, జిల్లా కార్యదర్శి రమేష్, జిల్లా బీఎంఎస్ ఉపాధ్యక్షుడు కొరముట్లనరసింహులు అన్నారు. గురువారం బీఎంఎస్ కార్యాలయంలో ప్రైవేటుఎలక్ట్రికల్ అసోషియేషన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోడ్లుభవన నిర్మాణ కార్మికులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కార్మికులకు మ్యారేజిగిఫ్టుగా రూ.10వేలు, కార్మికుల భార్యలకు ప్రసూతిసమయంలో రూ.10వేలు, సహజమరణంకు రూ.40వేలు, ప్రమాదంలో చనిపోయిన వారికి రూ.2,50,000, దహనఖర్చులకు రూ.10వేలు ఇవ్వాలని, కోరారు. కార్మికులకు 18నుంచి 60వరకు వయస్సు ఉండాలన్నారు. కొరముట్లనరసింహులు మాట్లాడుతూ కార్మికులు ప్రభుత్వపథకాలను సద్వినియోగంచేసుకోవాలన్నారు. కార్మికులు పటిష్టంగా ఉంటే ఏసమస్యలైనా సాధించుకునే అవకాశం ఉంటుందన్నారు. అలాగే చాలాఏళ్లుగా పట్టణంలో ఎలక్ట్రికల్‌రంగంలో విశ్రాంత సీనియర్ గురువులను ఘనంగా సన్మాంచారు. అనంతరం క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీఎంఎస్ గౌరవాధ్యక్షుడు దశరథరామయ్య, ప్రధానకార్యదర్శి మోహనాచారి, కోశాధికారి పంద్రాసుబ్రమణ్యం(పెద్దోడు), కార్యదర్శి సహదేవ, ఎంజీబాబు, లోకేష్, సాంబయ్య, రాజేష్ ఎలక్ట్రికల్ కార్మికులు, యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశానికి హాజరైన ఎలక్ట్రికల్ కార్మికులు



సమావేశంలో మాట్లాడుతున్న కొరముట్లనరసింహులు

మాంసం దుకాణాలపై దాడులు

» రెండు మాంసపు దుకాణాలకు అపరాధ రుసుము విధించిన ఛైర్మన్



చికెన్‌దుకాణంలో ఈగలువాలిఉన్నాయని ఆగ్రహం వ్యక్తంచేస్తున్న ఛైర్మన్

రైల్వేకోడూరు, జనవరి4: పట్టణంలోని మాంసపుదుకాణాలపై గురువారం రాష్ట్రమాంసపు ఉత్తత్పుల అభివృద్ధిసంస్థ ఛైర్మన్, రైల్వేకోడూరు జన్మభూమిపరిశీలకులు చంద్రదండు ప్రకాష్‌నాయుడు దాడులు నిర్వహించారు. పట్టణంలోని అంకమ్మనగర్, రైల్వేస్టేషన్ రూటు, అల్లూరిసీతారామరాజు విగ్రహం సమీపంలోఉన్న మాంసపుదుకాణాలపై దాడులు చేసి రెండు దుకాణాలపై అపరాధరుసుము విధించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాంసపుదుకాణదారులు కోళ్ళ, పొట్టేళ్ళ, మేకపోతులు కోసిన తర్వాత ఈగలు ముసరకుండా కవర్లు ఏర్పాటుచేసుకోవాలని, ప్రజలారోగ్యం దెబ్బతినకుండా ఉండే విధంగా చర్యలుతీసుకోవాలన్నారు. దుకాణంచుట్టు మెస్‌లాంటిది ఏర్పాటుచేయాలని, నాసిరకమైన మాంసం విక్రయాలు చేయరాదని, అలా చేస్తే చర్యలు కఠినంగా ఉంటాయని, దుకాణాల్లో పరిశుభ్రంగా ఉంచాలని, ప్రతిరోజు హెల్త్‌ఆఫీసర్ పర్యవేక్షించేవిధంగా చర్యలుతీసుకుంటామని సూచించారు. కల్తీమాంసం విక్రయాలు చేస్తే మొదటితప్పు తర్వాత అదేచేస్తే లైసెన్సులు రద్దుచేస్తామని హెచ్చరించారు. రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యమంత్రి ప్రజలకు మంచి మాంసం అందించాలని లక్ష్యంగా మాంసపు ఉత్తత్పుల సంస్థను ఏర్పాటుచేశారని తెలిపారు. విజయవాడ, కర్నూలు, అనంతపురము, విజయవాడ, అమరావతి తదితర ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాపశుసంవర్ధకశాఖ జాయింట్‌డైరెక్టర్ జయకుమార్, డిప్యూటిడైరెక్టర్స్ విజయ్‌కుమార్, సత్యప్రకాష్, శెట్టిగుంట పశువైద్యాధికారి డాక్టర్ ఎన్వీశ్రీకాంత్‌బాబు, రైల్వేకోడూరు గ్రామకార్యదర్శి శివశంకర్‌రాజు, తెలుగుదేశంపార్టీ మండలపార్టీ అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

రైల్వేకోడూరు

లక్ష్మీప్యారడైజ్:హలో
సిద్ధేశ్వర : ఎంసీఏ

ఏఎస్ఆర్ :ఒక్క క్షణం
శ్రీక్రిష్ణ :2 కంట్రీస్
లవ:ఫిదా

సంక్షేమ ఫలాలు అందించడమే లక్ష్యం



రైల్వేకోడూరులో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందిస్తున్న కస్తూరి

రైల్వేకోడూరు, జనవరి2: జన్మభూమి-మాఊరు కార్యక్రమంతో పేదలకు ప్రభుత్వఫలాలు అందించడమే లక్ష్యమని టీడీపీఇన్‌ఛార్జ్ కస్తూరివిశ్వనాధనాయుడు తెలిపారు. గురువారం ఆయన రైల్వేకోడూరులో తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అనారోగ్యపీడుతులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు రాష్ట్రంవిడిపోయిన తర్వాత బడ్జెట్ లోటుఉన్నప్పటికి సమస్యలు తరుముతున్న సమయంలో ఇచ్చినమాటకు కట్టుబడి రైతులకు రుణమాఫీచేశారని పేదలకు అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. ప్రతి సంక్రాంతి, క్రిస్మస్, రంజాన్ పండుగలకు ఉచితంగా నిత్యావసరవస్తువులు ఇస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లాబీసీసెల్‌అధ్యక్షులు బత్తినగంగయ్యయాదవ్, మాజీసర్పంచ్ గడికోటసుబ్బరాయుడు, సీనియర్‌నాయకులు కీర్తిపాటిసురేష్‌వర్మ, గంగురాజుపోడు సర్పంచ్ శివయ్య, మాజీమార్కెట్‌కమిటీసభ్యులు తేనేపల్లెచిన్నా పాల్గొన్నారు.

వైద్యశిబిరానికి విశేష స్పందన

పుల్లంపేట, జనవరి.4 : మండలంలో జన్మభూమి సందర్భంగా నిర్వహిస్తున్న వైద్యశిబిరాలకు గ్రామస్తుల నుంచి విశేష స్పందన లభిస్తోంది. ముఖ్యంగా గ్రామసభలకు వచ్చిన ప్రజలు సభల అనంతరం వైద్యశిబిరాలకు వచ్చి ఉచితంగా రక్తపరీక్షలు, బీపీతో పాటు వివిద రకాల జబ్బులకు చికిత్సలు చేయించుకుని మందులు తీసుకెళుతున్నారు. దీంతో వైద్య శిబిరాలు జన్మభూమికి కొత్త కళ తెస్తున్నాయి. అంతేకాకుండా అధికారులు కూడా బిపి, షుగరు తదితర పరీక్షలు చేయించుకుంటున్నారు. వైద్యశిబిరంతో పాటు ఆయుర్వేద వైద్యులు, పశువైద్యులు కూడా శిబిరాలు నిర్వహించి చికిత్సలు చేస్తున్నారు. ఈ సందర్భంగా డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగరాజు, పి.వి.జి.పల్లె సబ్‌సెంటర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు.





మరుగుదొడ్లపై ర్యాలీ

పుల్లంపేట, జనవరి.4 : మండలంలోని జాగువారిపల్లె పంచాయతీ ప్రకాష్‌నగర్ కాలనీలో శుక్రవారం మరుగుదొడ్ల ఆవశ్యకతపై ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ మరుగుదొడ్లు నిర్మించుకోవాలని నినాదాలు చేశారు. బహిరంగ మలవిసర్జనకు చెక్ పలకాలన్నారు. ఎన్ఎస్ఎస్ పీవో శివ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నవ్యాంధ్రలో రామరాజ్య పాలనే సీఎం లక్ష్యం



కోడూరు జన్మభూమి గ్రామసభ దృశ్యం



కోడూరు సభలో మాట్లాడుతున్న బత్యాల



పుల్లంపేటలో రేషన్‌కార్డుల పంపిణీ దృశ్యం



ఓబులవారిపల్లెలో మాట్లాడుతున్న కస్తూరి

రైల్వేకోడూరు రూరల్, జనవరి.4 : నవాంధ్ర ప్రదేశ్‌లో రామరాజ్యం పాలనకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పునాదులు వేస్తున్నారని రాష్ట్ర మాంసాభివృద్ధి సంస్థ చైర్మన్ చంద్రదండు ప్రకాష్‌నాయుడు అన్నారు. గురువారం మండలంలోని కె.బుడుగుంటపల్లె గ్రామ పంచాయతీలో జన్మభూమి-మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ జన్మభూమి-మాఊరు పరిశీలకుడు చంద్రదండు ప్రకాష్‌నాయుడుతోపాటు కేంద్రమాజీ మంత్రి సాయిప్రతాప్, తెలుగుదేశం నాయకులు, పారిశ్రామిక వేత్త డాక్టర్ జీఎన్‌నాయుడు, టీడీపీ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధనాయుడు తదితరులు ముఖ్యఅతిథులుగా పాల్గొని జన్మభూమిలో రేషన్‌కార్డులు, చంద్రన్న సంక్రాంతి కానుక, పింఛన్‌లు, పంపిణీ చేశారు. గర్భిణులకు సామూహిక శ్రీమంతాలను నిర్వహించారు. తెలుగుదేశం నాయకులు కట్టా బాలాజీ, ఓబులవారిపల్లె ఎంపీపీ వెంకటేశ్వర్‌రాజు, పారిశ్రామిక వేత్త విశ్వేశ్వరనాయుడు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షులు రవికుమార్‌రాజు తదితరులు ఈ జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు. అదే విధంగా మండలంలోని చీయవరం గ్రామంలో రాష్ట్ర టీడీపీ అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్‌రాయులు జన్మభూమి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చీయవరం పంచాయతీలో నూతనంగా 400 పింఛన్‌లు, 73ఇళ్ళు, 3కోట్ల రూపాయలతో బ్రిడ్జిలు అనేక సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధే లక్ష్యంగా చంద్రబాబునాయుడు కృషి చేస్తున్నారన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్‌లు, సామూహిక శ్రీమంతాలు, చంద్రన్న కానుకలు పంపిణీ చేశారు.

అర్హులందరికీ సంక్షేమ ఫలాలు

పుల్లంపేట, జనవరి.4 : ప్రతి గ్రామంలో అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు అందించడానికే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి కార్యక్రమాన్ని తీసుకువచ్చారని నియోజకవర్గ ప్రత్యేక అధికారి ప్రసాద్ పేర్కొన్నారు. గురువారం పి.వి.జి.పల్లె, రామసముద్రం గ్రామపంచాయతీల్లో సర్పంచ్‌లు చంద్రశేఖ, సుబ్బరాయుడుల ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ చంద్రశేఖర్ మాట్లాడుతూ తమ పంచాయతీలో అర్హులైన పేదలందరికీ రేషన్‌కార్డులు అందుతున్నాయన్నారు. తెలుగుదేశం మండల ఇన్‌చార్జి లింగుట్ల వెంకటరమణయ్యనాయుడు, తెలుగుయువత అధ్యక్షులు ఆరే సుధాకర్ నాయుడు, డిప్యూటీ డీఎంహెచ్‌వో నాగరాజు, తెలుగుదేశం జిల్లా కార్యదర్శి పోలూరి కృష్ణమనాయుడు, స్పెషల్ ఆఫీసర్ సుబ్రమణ్యం, తహశీల్దార్ గౌరీశంకర్, ఎంపీడీవో ఎస్ఎండీ హుస్సేన్, అధికారులు పాల్గొన్నారు.

అపరభగీరథుడు సీఎం చంద్రబాబు

ఓబులవారిపల్లె, జనవరి.4 : కరువు జిల్లా అయిన కడపకు సాగునీరు అందించి భగీరథుడుగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిలిచారని తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధనాయుడు స్పష్టం చేశారు. గురువారం ఓబులవారిపల్లె మండలంలోని మంగళంపల్లె, బోటుమీదపల్లె గ్రామ పంచాయతీల్లో జరిగిన 5వ విడత జన్మభూమి-మాఊరు గ్రామసభలకు కస్తూరి విశ్వనాధనాయుడుతో పాటు సీనియర్ టీడీపీ నాయకులు జీఎన్‌నాయుడు, తెలుగుదేశం పార్టీ రాజంపేట పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ కేంద్రమంత్రిసాయిప్రతాప్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కస్తూరి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టు చంద్రబాబునాయుడు హయాంలోనే పూర్తి అవుతుందని స్పష్టం చేశారు. జన్మభూమిలో మంజూరైన రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ యువనాయకులు కట్టా బాలాజీ, ప్రముఖ పారిశ్రామిక వేత్త మాచినేని విశ్వేశ్వరనాయుడు, మండలాధ్యక్షుడు వెంకటేశ్వర్‌రాజు, మండల ఉపాధ్యక్షుడు గునిపాటి చెన్నరాయుడు, తహశీల్దార్ నరసింహులు, ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, స్పెషల్ ఆఫీసర్ రవీంద్రనాథ్‌రెడ్డి, అన్ని శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు పాల్గొన్నారు.

సంక్షిప్తం



రంగనాయక ఆలయ ధర్మకర్త మృతికి నివాళి

చిట్వేలి, జనవరి.4 : చిట్వేలి మండలం నగిరిపాడులోని ప్రముఖ శ్రీ రంగనాయక ఆలయ ధర్మకర్త, టీడీపీ నాయకుడు ఏదోటి శంకరయ్య(44)మృతి పట్ల పలువురు నేతలు నివాళులర్పించారు. గురువారం గుండెపోటుతో శంకరయ్య మృతి చెందారు. జెట్టివారిపల్లె స్వగ్రామంలో ఆయనకు అంత్యక్రియలు నిర్వహించారు. ఏదోటి శంకరయ్య దేవాలయంలో ధర్మకర్తగా ఆలయ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారు. ధర్మకర్త పట్ల మాజీ కేంద్రమంత్రి సాయిప్రతాప్, ప్రముఖ పారిశ్రామిక వేత్త డాక్టర్ జీ.యన్.నాయుడు, రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌చార్జి కస్తూరి విశ్వనాధనాయుడు, మాజీ ఇన్‌చార్జి కట్టా బాలాజీ, నగిరిపాడు సర్పంచ్ కట్టా ఉమాదేవి, ఎంపీటీసీ కట్టా లోకేశ్వర నాయుడు, పారిశ్రామిక వేత్త విశ్వేశ్వర నాయుడు, ఓబులవారిపల్లె ఎంపీపీ వెంకటేశ్వర్‌రాజు, చిట్వేలి సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు రవికుమార్‌రాజు, రైల్వేకోడూరు టీడీపీ సీనియర్ నాయకులు సుబ్బరాయుడు తదితరులు శంకరయ్య మృతదేహాన్ని సందర్శించి ఘన నివాళులర్పించారు.



మాట్లాడుతున్నఎమ్మెల్యే కొరముట్ల

ఎన్ని కుట్రలు చేసినా ప్రజలు వైసీపీతోనే-ఎమ్మెల్యే

రైల్వేకోడూరు, జనవరి4: అధికారపార్టీ నాయకులు ఎన్నికుట్రలు, కుతంత్రాలు చేసినా కడపజిల్లాలో ప్రజలు వైసీపీవైపు ఉన్నారని రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్లశ్రీనివాసులు తెలిపారు. గురువారం కోడూరులో మీడియాతో మాట్లాడుతూ పులివెందులలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు కార్యక్రమం ఫ్లాప్‌అయిందని, ఆయన కడపజిల్లాకు చేసిందిఏమిలేదన్నారు. జగన్ పాదయాత్ర విజయవంతంగా సాగుతుందని, ఆయన ముఖ్యమంత్రి కావడం తధ్యమని జోస్యంచెప్పారు. కార్యక్రమంలో జిల్లాప్రధానకార్యదర్శి పంజం సుకుమార్‌రెడ్డి, మాజీమార్కెట్‌కమిటీచైర్మన్ చెవ్వుశ్రీనివాసులురెడ్డి, జిల్లాస్టీరింగ్‌కమిటీసభ్యులు తదితరులున్నారు.

చేనేత వాసుల అభివృద్ధికి సహకరించాలి



కొత్తమాధవరం గ్రామసభలో మాట్లాడుతున్న ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి

ఒంటిమిట్ట, జనవరి.4 : చేనేత వాసుల అభివృద్ధికి అధికారులు సహకరించాలని కడప జెడ్పీ వైస్ చైర్మన్ ఇరగంరెడ్డి సుబ్బారెడ్డి అన్నారు. మండలంలోని కొత్తమాధవరం కొండమాచుపల్లె గ్రామాల్లో సర్పంచ్ సుబ్రమణ్యం, యానాదయ్యల అధ్యక్షతన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో గ్రామసభలు జరిగాయి. ఈ కార్యక్రమానికి హాజరైన ఇరగంరెడ్డి మాట్లాడుతూ ఇంటి స్థలాలు, పక్కా గృహాలు, రేషన్‌కార్డులు, పింఛన్‌లు వంటి పథకాలు అందక చేనేత కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అలాగే చేనేత వాసుల దాహార్తి తీర్చేందుకు ఓవర్‌హెడ్‌ట్యాంకు మంజూరు చేయాలని ప్రతి జన్మభూమి కార్యక్రమంలోనూ కోరుకున్నా అధికారులు ఎందుకు పట్టించుకోలేదని ఆయన ప్రశ్నించారు. అనంతరం మండల ప్రత్యేక అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ చేనేత వాసుల సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించేందుకు కృషి చేస్తామన్నారు. అనంతరం అధికారులు తమ ప్రగతి గురించి వివరించారు. తరువాత ఇళ్ళ పట్టాలు, చంద్రన్న సంక్రాంతి కానుకలు, పింఛన్‌లను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శిరీష, ఎంపీడీవో వెంకటప్రసాద్, మండల టీడీపీ అధ్యక్షుడు కట్టా నారాయణ, టీడీపీ నాయకులు శ్రీహరి, బొడ్డే సుబ్బానాయుడు, ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు వినియోగించుకోండి



సమావేశంలో మాట్లాడుతున్న నోడల్ అధికారి వెంకటసుబ్బారావు

సిద్దవటం, జనవరి.4 : ప్రజలందరూ ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని నోడల్ అధికారి వెంకటసుబ్బారావు తెలిపారు. మండల పరిధిలోని మూలపల్లె గ్రామంలో నేకనాపురం గ్రామాల్లో గురువారం 5వ విడత జన్మభూమి-మాఊరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నోడల్ అధికారి వెంకటసుబ్బారావు మాట్లాడుతూ యువతీ, యువకులు రక్తదానమును ప్రోత్సహిస్తూ రక్తం అవసరమైన వారికి సమీపంలోని బ్లడ్ బ్యాంకు వివరాలు తెలుసుకొని అందించి ప్రాణాలను రక్షించాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవం చేసుకున్న గ్రామీణ ప్రాంత మహిళలకు 1000రూపాయల నగదు, పట్టణ ప్రాంతంలోని మహిళలకు 600 జెఎస్‌వై పథకం కింద చెల్లిస్తారన్నారు. అలాగే నేకనాపురంలోని ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్నం భోజన పరిశీలించారు.

జగన్‌పాదయాత్రలో పాల్గొన్న కోడూరు ఎమ్మెల్యే

రైల్వేకోడూరు, జనవరి4: చిత్తూరుజిల్లాలో జరుగుతున్న జగన్‌పాదయాత్రకు గురువారం రైల్వేకోడూరు ఎమ్మెల్యే కొరముట్లశ్రీనివాసులు పాల్గొన్నారు. ఆయనతోపాటు జిల్లా వైసీపీ ప్రధానకార్యదర్శి పంజంసుకుమార్‌రెడ్డి, మాజీ మార్కెట్‌కమిటీచైర్మన్ చెవ్వుశ్రీనివాసులురెడ్డి, శెట్టిగుంటకుచెందిన మైనార్టీనేత రఫీ తదితరులు పాల్గొన్నారు.

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 5 , 6, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): ప్రకటనలు, బోధన రంగాల వారికి అనుకూలం. చిన్నారుల విషయంలో బాధ్యతను నిర్వర్తిస్తారు. సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతములు, చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ప్రయాణాల్లో అసౌకర్యం కలుగుతుంది. వేడుకలు, సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. కుటుంబ సభ్యుల వైఖరి ఆవేదన కలిగిస్తుంది. రియల్ ఎస్టేట్, గృహ నిర్మాణ రంగాల వారికి ఉత్సాహం కలిగించే సమాచారం అందుతుంది. సంకల్పం ఫలిస్తుంది.

మిథునరాశి: (మే21-జూన్21): సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. విద్య, ప్రయాణాలు, కాంట్రాక్టు వ్యవహారాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. రవాణా, బోధన రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): బహుమతులు అందుకుంటారు. స్పెక్యులేషన్లు, పందాలు, పోటీల్లో ఆర్థికంగా లాభిస్తుంది. పెట్టుబడుల్లో నిదానం అవసరం. విలువైన వస్తువులు సేకరిస్తారు. అదనపు అదాయం కోసం చేసే ప్రయత్నాలుఫలిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): ఉద్యోగం, నూతన వ్యాపార విషయాల్లో ప్రోత్సాహకరం. ఆరోగ్యంపై దృష్టి సారిస్తారు. పట్టుదలతో పనిచేసి లక్ష్యాలు సాధిస్తారు. విందు, వినోదాల్లో పరిమితి పాటించాలి. వ్యాపార వ్యవహారాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం. సినీ, రాజకీయ రంగాల వారికి శుభప్రదం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురవుతాయి. దూరంలో ఉన్న ప్రియతముల కలయిక ఆనందం కలిగిస్తుంది.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. గృహ రుణాలు మంజూరవుతాయి. సహకార సంఘాలు, కాలనీ సమావేశాల్లో అసౌకర్యం కలుగుతుంది. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. వేడుకలు, శుభకార్యాలకు ఏర్పాట్లు చేస్తారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాలకు సంబంధించిన కీలక సమాచారం అందుకుంటారు. ఇంటర్వ్యూలలో ఆశించిన ఫలితాలు రాకపోవచ్చు. ప్రముఖులతో సమావేశాలు సత్ఫలితాలనిస్తాయి. పెద్దల సహకారంతో విద్యా సంస్థలతో పనులు పూర్తిచేస్తారు.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): అంచనాలు ఫలిస్తాయి. ఆర్థిక విషయాల్లో బంధుమిత్రుల సహకారం లభిస్తుంది. సంకల్పం ఫలిస్తుంది. ఆర్థికపరమైన సమావేశాలు, చర్చల్లో నిరాశ తప్పకపోవచ్చు. దూర ప్రయాణాలకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): రుణ ప్రయత్నాలు ఫలించకపోవచ్చు. సంస్మరణలు, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. పాత వస్తువుల విక్రయంపై దృష్టి సారిస్తారు. లక్ష్య సాధనలో గత అనుభవం తోడ్పడుతుంది. పెట్టుబడులపై దృష్టి పెడతారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): ప్రత్యర్థులపై కన్నేయండి. బృంద కార్యక్రమాలు, వేడుకల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. న్యాయ పోరాటాల్లో విజయం దోబూచులాడే అవకాశం ఉంది. దూరంలో ఉన్న బంధుమిత్రుల కలయిక ఆనందం కలిగిస్తుంది.

మీనరాశి: (ఫిబ్రవరి19మార్చి20): కొత్త పనుల ప్రారంభానికి అనుకూల సమయం కాదు. వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సహోద్యోగుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. వృత్తిపరమైన శిక్షణకు అనుకూలం.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

ఇంటర్ విద్యార్థులకు ప్రారంభమైన పరీక్ష కాలం

- 27న ఎథిక్స్, హ్యూమన్ వాల్యూస్
- 29న ఎన్విరాన్వెంట్ ఎడ్యుకేషన్
- ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్స్
- ఫిబ్రవరి 28 నుంచి థియరీ
- విద్యార్థులు ప్రాక్టికల్స్‌కు 14,247 మంది...

థియరీకి 44,079 మంది



ర్యాలీగా వస్తున్న ఇంటర్ విద్యార్థులు

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 4 : ఇంటర్ విద్యార్థులకు పరీక్షల కాలం మొదలవుతోంది. 27న ఎథిక్స్,హ్యూమన్ వాల్యూస్, 29న ఎన్విరాన్వెంట్ ఎడ్యుకేషన్ పరీక్షలు నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 1వతేది నుంచి ప్రాక్టికల్స్ పరీక్షలు, ఇదే నెల 28 నుంచి థియరీ పరీక్షలు జరగనున్నాయి. వీటి కోసం విద్యార్థులు సన్నద్ధం అవుతున్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సర పరీక్షలు 23,005 మంది, ద్వితీయ సంవత్సరం విద్యార్థులు 21,074 మంది ఉన్నారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు ఈ నెల 27న ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు ఎథిక్స్,హ్యూమన్ వాల్యూస్ పరీక్ష నిర్వహించనున్నారు. ఈ నెల 29న ఎన్విరాన్వెంట్ ఎడ్యుకేషన్ పరీక్షను నిర్వహించనున్నారు. ఈ రెండు పరీక్షలు ఆయా జూనియర్ కళాశాలల్లోనే నిర్వహిస్తారు. విద్యార్థులు ఈ పరీక్షలలో తప్పనిసరిగా ఉత్తీర్ణులు కావాల్సిందే. వీటిలో ఏ ఒక్క దానిలోనైనా పరీక్ష తప్పితే మిగిలిన అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత సాధించినా విద్యార్థులు ఇంటర్‌లో ఫెయిల్ అయినట్లేనని ఇంటర్ విద్యామండలి ప్రకటిస్తుంది.

ఫిబ్రవరి 1 నుంచి ప్రాక్టికల్స్...

ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం బైపీసీ, ఎంపీసీ విద్యార్థులకు ఫిబ్రవరి 1వతేది నుంచి 21వతేదీ వరకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహిస్తారు. జిల్లాలో 14,247 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. వీటి నిర్వహణ కోసం 61 కేంద్రాలు ఏర్పాటు చేశారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 వరకు ప్రాక్టికల్స్ జరుగుతాయి. ఈ ప్రాక్టికల్స్ జంబ్లింగ్ విధానంలో జరగనున్నాయి.

ఫిబ్రవరి 28 నుంచి థియరీ పరీక్షలు...

ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఫిబ్రవరి 28 నుంచి మార్చి 19 వరకు థియరీ పరీక్షలు నిర్వహించనున్నారు. ప్రధాన పరీక్షలు 14వతేదీతో ముగియనున్నాయి. ఈ పరీక్షలకు మొత్తం 44,079 మంది విద్యార్థులు హాజరు కానున్నారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంల వరకు పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షల నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా 92 కేంద్రాలను ఎంపిక చేశారు.

జన్మభూమిలో ఇంటర్ విద్యార్థులు...

ఇంటర్మీడియట్ విద్యార్థులకు పరీక్షల కాలం ప్రారంభమైంది. మరో 25 రోజులు మాత్రమే వ్యవధి ఉంది. ఈ సమయంలో ఇంటర్ విద్యార్థులను జన్మభూమి - మావూరు కార్యక్రమంలో పాల్గొనాలని ఇంటర్ విద్యామండలి ఆదేశాలు జారీ చేయడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీని వల్ల విద్యార్థులు నష్టపోతారని అధ్యాపకులు వాపోతున్నారు. ఈ నెల 2వతేది నుంచి 11 వరకు జరిగే జన్మభూమిలో పాల్గొనాలి. రోజుకో కార్యక్రమం చేపట్టాలి. మధ్యాహ్నం 2గంటల నుంచి 5 వరకు విద్యార్థులు జన్మభూమి - మావూరులో భాగంగా ర్యాలీలు నిర్వహించాలి. ఓఎఫ్‌డీపై ఇంటింటా సర్వేలు చేయాలి. అలాగే రేషన్‌కార్డులు, పింఛన్లు లేనివారిని గుర్తించి వారి నుంచి దరఖాస్తులు తీసుకుని సమీపంలో ఉన్న తహసీల్దార్ కార్యాలయాల్లో విద్యార్థులు సమర్పించాలి. ఈ పదిరోజులు విద్యార్థులు ఇంటింటా సర్వే చేయాల్సిందే. ఇక పరీక్షల్లో విద్యార్థులు మార్కులు తెచ్చుకుంటారో వారికే తెలియాల్సి ఉంది.



స్టడీ తరగతుల్లో విద్యార్థులు

మెరుగైన ఫలితాలకు కృషి

ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల్లో గతం కన్నా మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నట్లు ఆర్ఐవో రవి తెలిపారు. సిలబస్ పూర్తయింది. ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్నారు. ప్రతిరోజూ స్టడీ అవర్స్‌లో పిల్లలను చదివిస్తున్నామన్నారు. ప్రాక్టికల్ పరీక్షలు జంబ్లింగ్ విధానంలో జరగనున్న నేపథ్యంలో ప్రతీ జూనియర్ కళాశాలలో తప్పకుండా ప్రాక్టికల్స్ నిర్వహించాలని తెలిపారు. ఇవి నాలుగు స్టెల్స్‌లో జరుగుతాయి. ఫిబ్రవరి 1 నుంచి 21 వరకు ప్రాక్టికల్స్ జరుగుతాయన్నారు. పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

రాష్ట్రంలో అరాచకపాలన

- కలెక్టర్ పై ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు
- నల్లబ్యాడ్జీలతో వైఎస్ఆర్‌సీపీ నేతల నిరసన

కడప, ఎర్రముక్కపల్లె జనవరి 4 : రాష్ట్రంలో అరాచక పాలన కొనసాగుతోంది. ప్రజాప్రతినిధుల హక్కులను చంద్రబాబు ప్రభుత్వం కాలరాస్తోందని వైసీపీ ఎమ్మెల్యేలు రవీంద్రనాథ్ రెడ్డి, అంజాద్‌బాష, మేయర్ సురేష్‌బాబు ధ్వజమెత్తారు. బుధవారం పులివెందులలో జరిగిన ముఖ్యమంత్రి సభలో ఎంపీ అవినాష్‌రెడ్డికి జరిగిన అవమానానికి నిరసనగా గురువారం వన్‌టౌన్ ఎదురుగా ఉన్న గాంధీ సర్కిల్‌లో వైసీపీ నేతలు మూతులకు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో బ్రిటీష్ ప్రభుత్వం, హిట్లర్ పరిపాలనను తలపించేలా చంద్రబాబుపాలన కొనసాగుతోందన్నారు. పులివెందులలో ఎపీ వైఎస్.అవినాష్‌రెడ్డి ప్రసంగిస్తుంటే ఒక రౌడీషీటర్ ద్వారా మైకులాగించడం దుర్మార్గమని తెలిపారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజాప్రతినిధులుగా పాల్గొనే హక్కు ప్రతి ప్రజాప్రతినిధికి ఉందని చెప్పారు. టీడీపీ ప్రభుత్వం మూడున్నర సంవత్సరాల పాలనలో ఎన్ని నిధులు మంజూరు చేసిందని ప్రశ్నస్తే దానికి మైకులాక్కోవడం దారుణమన్నారు. ప్రభుత్వం కార్యక్రమం ఏదైనా జరిగితే స్థానిక ప్రజాప్రతినిధులు స్టేజి పై ఉండాలని తెలిపారు. అయితే ముఖ్యమంత్రి సభలో ఏ స్థాయీ లేని రౌడీషీటర్ స్టేజి పై ఉండడం దుర్మార్గమన్నారు. ఎంపీ ప్రసంగిస్తుంటే ప్రత్యక్షంగా మైకు లాగడం సీఎం చూస్తూ ఊరుకోవడం సిగ్గుచేటని తెలిపారు

కలెక్టర్ పై ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు...

పార్లెమెంట్ సభ్యుడు ప్రసంగిస్తుంటే కలెక్టర్ ఉండగానే మైక్ లాగడం దారుణమని ఎమ్మెల్యేలు తెలిపారు. దీని పై ఎంపీ వైఎస్.అవినాష్‌రెడ్డి ప్రివిలేజ్ కమిటీకి ఫిర్యాదు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు పులిసునీల్ కుమార్, చల్లారాజశేఖర్, ఆదిత్య, షఫి, నిత్యానందరెడ్డి, సంబటూరు ప్రసాద్‌రెడ్డి, బోళాపద్మావతి, టీపీ.వెంకటసుబ్బమ్మ, కార్పొరేటర్లు నాయకులు పాల్గొన్నారు.





గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న ఎమ్మెల్యే, మేయర్ , ధర్నా చేస్తున్న వైసీపీ నాయకులు

కడప జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలి

ఎంపీ అవినాష్‌రెడ్డి

కడప, ఎర్రముక్కపల్లె జనవరి 4: కడప జిల్లాలో త్వరితగతిన స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కడప పార్లమెంట్ సభ్యుడు వైఎస్. అవినాష్‌రెడ్డి డిమాండ్ చేశారు. న్యూఢిల్లీ ఉద్యోగ భవన్‌లో కేంద్ర మంత్రి బీరేంద్ర సింగ్‌ను ఆయన కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలంటూ పలుమార్లు పార్లమెంట్‌లో ప్రస్తావించామని అలాగే తమ కార్యాలయానికి పలుమార్లు నివేదించినప్పటికీ ఇంత వరకు ఎటువంటి చలనం లేదన్నారు. విభజన చట్టంలో భాగంగా జిల్లాలో స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని కోరారు. స్టీల్ ప్లాంట్ ఏర్పాటైతే కేవలం కడప జిల్లా మాత్రమే కాకుండా రాయలసీమ జిల్లాలకు ఉపయోగపడుతుందని తెలిపారు దీని పై కేంద్ర మంత్రి బీరేంద్రసింగ్ స్పందిస్తూ మెకాక్ లిమిటెడ్ సంస్థకు అప్పగించామని వారి నివేదికలు వచ్చిన వెంటనే తగు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని తెలిపారు.



కేంద్ర ఉక్కు పరిశ్రమ మంత్రితో వైఎస్.అవినాష్

గోవాపై కడప మాస్టర్స్ జట్టు విజయం



మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందుకుంటున్న భరత్‌రెడ్డి



కడప వెటరన్ జట్టు

కడప, స్పోర్ట్స్ జనవరి 4 : వెటరన్ క్రికెట్ పోటీల్లో గోవా (పాండే వెటరన్) పై కడప వెటరన్ జట్టు విజయం సాధించింది. గోవా రాష్ట్రంలో వాస్కో మెటరన్ క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. ఈ పోటీలకు ఆంధ్రప్రదేశ్ నుంచి ప్రాతినిధ్యం వహించిన కడప జట్టు గోవా రాష్ట్రానికి చెందిన పాండే వెటరన్ జట్ల మధ్య గురువారం మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న గోవా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో 114 పరుగులకు ఆలౌట్ అయ్యింది. కడప బౌలర్ భరత్‌రెడ్డి 5 వికెట్లు, అశ్విన్, రమేష్ చెరో రెండు వికెట్లు తీశారు. అనంతరం బ్యాటింగ్ చేసిన కడప మాస్టర్స్ జట్టు 15 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 115 పరుగులు చేసి సూపర్ విక్టరీ సాధించింది. ఇందులో శ్రీకాంత్ 37, రమేష్ 35, మునికుమార్‌రెడ్డి 15, మహేంద్ర 13 పరుగులు చేశారు. జట్టు విజయంలో కీలకపాత్ర పోషించి 5 వికెట్లు తీసిన భరత్‌రెడ్డికి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ లభించింది. కడప వెటరన్ జట్టు భరత్‌రెడ్డిని అభినందనలతో ముంచెత్తింది.

బాక్సింగ్ క్రీడాకారులకు జాతీయ పతకాలు



బాక్సింగ్ క్రీడాకారులను అభినందిస్తున్న నటరాజరావు, శ్రీనివాసరావు

కడప, స్పోర్ట్స్ జనవరి 4 : గత సంవత్సరం డిసెంబర్ 25 - 30 వరకు వారణాసిలో జరిగిన 63వ ఎస్‌జీఎఫ్ఐ బాక్సింగ్ పోటీల్లో క్రీడాపాఠశాలకు రెండు కాంస్య పతకాలు వచ్చాయి. అండర్ -14 బాలుర విభాగంలో ఆర్.పవన్, కె.చైతన్య రామచరణ్‌లు సాధించారు. వీరిని పాఠశాల ప్రత్యేకాధికారి ఎ.నటరాజరావు, శిక్షకుడు కె.శ్రీనివాసరావు, సహశిక్షకులు , ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు. అనంతరం ప్రత్యేకాధికారి మాట్లాడుతూ మరింత సాధన చేసి వచ్చే సంవత్సరం బంగారు పతకం తీసుకురావాలన్నారు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

పెండ్లిమర్రి, జనవరి 4 : ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని మండల ప్రత్యేకాధికారి నరసింహారెడ్డి తెలిపారు. గురువారం వెల్లటూరు, రంపతాడు గ్రామాల్లో జన్మభూమి - మా వూరు కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో సర్పంచ్ రామక్రిష్ణారెడ్డి, తహసీల్దారు ఆంజనేయులు, ఎంపీడీవో మల్‌రెడ్డి, అధికారులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న మండల ప్రత్యేకాధికారి

సంక్షిప్తం

ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం


మాట్లాడుతున్న స్పెషల్ కలెక్టర్ నాగేశ్వర్‌రావు

సీకేదిన్నె, జనవరి 4 : ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని అందుకు అనేక రకాల సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని ప్రత్యేక కలెక్టర్ నాగేశ్వర్ రావు తెలిపారు. మండలంలోని కొలుములపల్లె పంచాయతీలో గురువారం జరిగిన జన్మభూమి - మా వూరు కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం ప్రతి ఇంటికీ మరుగుదొడ్డిని కట్టిస్తుందని, వాటిని ప్రజలు చక్కగా నిర్మించుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం చెంబుకు దహణ సంస్కారం నిర్వహించి చెంబుకు శవయాత్ర నిర్వహించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి చాన్‌బాష, ఎంపీడీవో రామచంద్రారెడ్డి, ఎంఈవో నాగమునిరెడ్డి, సర్పంచ్ మహేంద్రారెడ్డి, ఎంపీటీసీ సుధాకర్‌రెడ్డి, మండల స్థాయి అధికారులు వెంకటసుబ్బయ్య, డీటీ, హరి, చంద్ర తదితరులు పాల్గొన్నారు.

నేడు సాంకేతికోత్సవం

సికేదిన్నె జనవరి 4 : స్థానిక అన్నమాచార్య ఇంజరింగ్ కళాశాలలో శుక్రవారం ఉదయం సాంకేతికోత్సవం నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ.సుధాకర్‌రెడ్డి తెలిపారు. రాయచోటి రోడ్డులోని తమ కళాశాలలో అనంతపురం జవహర్‌లాల్ నెహ్రూ సాంతికే విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో సాంకేతిక ఉత్సవం నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లాలోని అన్ని ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన దాదాపు 220 మోడల్స్‌ను ప్రదర్శిస్తారన్నారు.

ప్రోటోకాల్ పాటించకపోవడం దారుణం

చెన్నూరు జనవరి 4 : కడప జిల్లాపరిషత్ ఛైర్మన్ ఒక దళితుడని అవహేలనగా చూస్తున్నారని కాంగ్రెస్ పార్టీ కమలాపురం నియోజకవర్గ ఇన్‌చార్జ్ పొట్టిపాటి చంద్రశేఖర్‌రెడ్డి అన్నారు. చెన్నూరులో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా ప్రథమ పౌరుడైన జెడ్పీ ఛైర్మన్ గూడూరు రవిని చిన్నచూపు చూడటం, అవమానించడం బాధాకరమన్నారు. గత ఛైర్మన్‌ల వలె ప్రస్తుత జెడ్పీ ఛైర్మన్‌ను గౌరవించాల్సిన బాధ్యత జిల్లా అధికారులపై ఉందన్నారు.

పట్టిసీమ, చంద్రన్న బీమాలు సీఎం ఇచ్చిన వరాలు

గుర్రంపాడు జన్మభూమిలో ఎమ్మెల్సీ బాబు రాజేంద్రప్రసాద్

చెన్నూరు జనవరి 4 : ప్రజా శ్రేయస్సే ధ్యేయంగా నిరంతరం వారి కోసం తపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు పట్టిసీమ రైతులకు చంద్రన్న బీమా అసంఘటిత కార్మికులకు ఇచ్చిన వరమని ఎమ్మెల్సీ బాబురాజేంద్రప్రసాద్ అన్నారు. మూడో రోజు జన్మభూమి కార్యక్రమం మండంలోని గుర్రంపాడు గ్రామంలో గురువారం జరిగింది. కార్యక్రమానికి హాజరైన జన్మభూమి జిల్లా పరిశీలకుడు ఎమ్మెల్సీ బాబురాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ పట్టిసీమ జలాలు ఇక్కడి ప్రాంతానికి వస్తున్నాయని తద్వారా రైతుల కళ్ళలో ఆనందం వెలుగుతోందన్నారు. టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుత్తానరసింహారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు సంక్షేమ పథకాలు ఎన్నో మరెన్నో ప్రజలకు అందజేసేందుకు నిరంతరం కృషి చేస్తున్నారన్నారు. అనంతరం డీఎల్‌పీఓ అపూర్వ సుందరి, ఎంపీపీ బాలమ్మ, ఎంపీడీవో మహబూబ్‌బీ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజలు గర్భిణులకు శ్రీమంతం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కడప మార్కెట్ యార్డ్ కమిటీ ఛైర్మన్ ఐ.శివారెడ్డి, తహసీల్దార్ వైఎస్.సత్యానందం, నోడల్ ఆఫీసర్ పెంచలయ్య, జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ రామకోటిరెడ్డి, సర్పంచ్ రమణమ్మ, ఎంపీటీసీ బాబు, ఈవోఆర్‌డీ పరమేశ్వర్‌రెడ్డి, ఇంజనీర్లు సుధాకర్‌రెడ్డి, గోపాలకృష్ణ, తిరుమలనాయక్, గురురాజప్రసాద్, ఏవో రమేష్ రెడ్డి, ఎంఈవో కృష్ణమూర్తి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె, జనవరి 4 : ఈ ప్రాంత ప్రజలకు మీ మండలంలో నెలకొన్న అభివృద్ధిపనులను ఎవరు చేశారో గమనించి గుర్తించాలని కమలాపురం టీడీపీ ఇన్‌చార్జి పుత్తా నరసింహారెడ్డి అన్నారు. గురువారం అలిదెన గ్రామంలో జన్మభూమి-మా ఊరు గ్రామసభలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు. వీఎన్‌పల్లె మండలంలో ఒక యేడాదిలోనే రూ. 14 కోట్ల పనులను చేయించడం జరిగిందన్నారు. పంచాయతీరాజ్‌నిధులతో సీసీరోడ్ల నిర్మాణానికి నిధులు వెచ్చించింది టీడీపీ ప్రభుత్వమేనని గుర్తుచేశారు. అంతేకాకుండా నియోజకవర్గానికి రూ. 200కోట్ల నిధులను తెప్పించిన ఘనత టీడీపీదేనన్నారు. సర్వరాయసాగర్‌కు నీరు వదలవద్దని అనలేదని, ఆ పనులు పూర్తి అయి ఉంటే 2 టీఎంసీల నీటిని నిల్వ చేసుకుంటే సాగర్ ద్వారా 25వేల ఎకరాలకు పంటలకు అందేదన్నారు. కేవలం వదిలిన 28 క్యూసెక్కుల నీటి వలన సాగర్ పనులు ఆగిపోవడంతో పాటు పంట పొలాలకు ఎలాంటి ప్రయోజనం ఉండదని తెలిపారు. సాగర్ కట్ట నిర్మాణ పనుల గుత్తేదారుడైన ఎమ్మెల్యే అయి కూడా గుత్తేదారుడిని నేనుకాదని చెప్పుకుంటున్నారని దుయ్యబట్టారు. ఈ విషయం మీకందరికి తెలుసునని పనిని పూర్తిచేయక కోట్లాది రూపాయలు దండుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాదరెడ్డి, అడవిచెర్లోపల్లె ఓబయ్య యాదవ్, శేఖర్‌రెడ్డి, గోవిందరెడ్డి, అలిదెన ఓబాయపల్లె ఓబులేసు, పాయసంపల్లె శ్రీనివాసులరెడ్డి, మొయిళ్ల చెరువు తిరుమల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ. 10వేల ఆదాయం

గ్రామీణ ప్రాంతాల్లో ఉండే ప్రతి కుటుంబానికి రూ. 10వేల ఆదాయం తగ్గకుండా బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిరంతరం కృషి చేస్తున్నారని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, ఎమ్మెల్సీ బాబురాజేంద్రప్రసాద్ అన్నారు. గురువారం అలిదెన గ్రామంలో జరిగిన జన్మభూమి గ్రామసభలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీ సమస్యలన్నిటిని కమలాపురం టీడీపీ ఇన్‌చార్జి పుత్తానరసింహారెడ్డి సారథ్యంలో మీ సమస్యలు తప్పకుండా పరిష్కరిస్తారని సూచించారు. కమలాపురం టీడీపీ ఇన్‌చార్జి పుత్తానరసింహారెడ్డి మాట్లాడుతూ పేద బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే టీడీపీ జన్మభూమి-మాఊరు గ్రామసభలను ఏర్పాటుచేసిందని, ఈ గ్రామసభల్లో వచ్చిన ఫిర్యాదులను అధికారులు సానుకూలంగా స్వీకరించి సమస్యలను అక్కడికక్కడే పరిష్కారం అయ్యేలా చూడాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రసాదరెడ్డి, తహసీల్దార్ కృష్ణానాయక్, ఏఓ అరవింద్‌నాయక్, వెలుగు ఏపీఎం సునిల్‌బాబు, పశు వైద్యాధికారి విజయ్‌కుమార్, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



గుర్రంపాడు జన్మభూమిలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ బాబురాజేంద్రప్రసాద్, వీరపునాయునిపల్లెలో మాట్లాడుతున్న పుత్తానరసింహారెడ్డి

సీపీఐ దీక్షల విరమణ

పెండ్లిమర్రి, జనవరి 4 : సీపీఐ ఆధ్వర్యంలో నంది మండలం గ్రామంలో పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వాలని బుధవారం నుంచి మండల కేంద్రంలోని తహసీల్దారు కార్యాలయం ఆవరణలో చేపట్టిన దీక్షలను గురువారం తహసీల్దారు ఆంజనేయులు విరమింపజేశారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ నంది మండలం గ్రామంలో జనాభా ఎక్కువ ఉండడం వల్ల సమస్య జఠిలమైందని, అందుకే ఇళ్ల పట్టాల పంపిణీ ఆలస్యమైందన్నారు. కడప ఆర్డీవో ఈ సమస్యను పరిష్కరించి ఈ నెల 11న పేదలకు పట్టాలు పంపిణీ చేయమని తెలిపారన్నారు. సీపీఐ కమలాపురం ఏరియా కార్యదర్శి చంద్రశేఖర్ మాట్లాడుతూ ఆర్డీవోను సీపీఐ బృందం కలిసి ఇళ్ల స్థలాల గురించి చర్చించడం జరిగిందన్నారు. సీపీఐ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పట్టాల కోసం చేస్తున్న రెండు సంవత్సరాల పోరాటం ఫలించిందన్నారు. అనంతరం తహసీల్దారు దీక్షల్లో ఉన్న వారికి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.

రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయండి

కమలాపురం రూరల్ జనవరి 4 : ఎమ్మార్పీ (ఎంఎస్ రాజువర్గం) రాజకీయ శిక్షణ తరగతులను జయప్రదం చేయాలని ఆ సంఘం కమలాపురం నియోజకవర్గం ఇన్‌చార్జ్ రాజాచంద్రశేకర్ తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ రాజకీయ శిక్షణ తరగుతులు 6,7 తేదీలలో రెండు తెలుగు రాష్ట్రాలకు కలిపి నల్గొండ జిల్లాలోని నాగార్జునసాగర్ నందు శిక్షణ కార్యక్రమాలు ఇస్తున్నారన్నారు. చంద్రబాబునాయుడు మీ కోసం పాదయాత్రలో చెప్పులు కుట్టి-డప్పుకొట్టి మాదిగలకు పెద్దన్నగా టీడీపీ ప్రభుత్వం అధికారులంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ వర్గీకరణ చేస్తానని హామీ ఇచ్చి 4 సంవత్సరాలు అవుతున్నా ఎస్సీ వర్గీకరణ గురించి మాట్లాడలేదని, ఇచ్చిన మాటను నిలుపుకొని మాదిగలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి చర్మకారులకు డప్పు కళాకారులకు నెలకు 3000 వేలు పింఛన్ ఇవ్వాలని మరియు ప్రతి కుటుంభానికి భూమి ఇవ్వాలని, ఇండ్లులేని వారికి 2 సెంట్లు స్థలంతో పాటు పక్కా గృహం కటించాలని లేని పక్షంలో రాబోవు ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెపుతామన్నారు. ప్రతి ఒక్కరూ ఈ రాజకీయ శిక్షణశిబిరంలో పాల్గొనాలని తె లిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా మహిళా అధ్యక్షురాలు మున్నెమ్మ, రామచంద్రయ్య, రెడ్డయ్య, కొండయ్య పాల్గొన్నారు.

సినిమా గైడ్

కమలాపురం	
ప్రదీప్	: హలో

చెన్నూరు	
కృష్ణ	: జవాన్

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా ‘ఆంధ్రజ్యోతి’ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

కమలాపురం	9912317979
కమలాపురం రూరల్	9618839425
వల్లూరు	6281076621
పెండ్లిమర్రి	9550811311
వీఎన్‌పల్లె	9490987063
సీకే దిన్నె	9866078351
చెన్నూరు	9966813830

బద్వేలు

నియోజకవర్గం

జీకె ఒలంపియాడ్‌లో ఎస్‌ఎల్‌వీఎంవీ విద్యార్థుల ప్రతిభ

బద్వేలు టౌన్, జనవరి 4 : అంతర్జాతీయ జీకె ఒలంపియాడ్ పరీక్షల్లో శ్రీలక్ష్మీవిద్యారణ్య పాఠశాల విద్యార్థులు బంగారు, వెండి, రజిత పతకాలు సాదించారని పాఠశాల కరెస్పాండెంట్ గాజులపల్లె శంకర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో గాజులపల్లె వెంకటసుబ్బారెడ్డి, ప్రధానోపాధ్యాయుడు ఆసిఫ్‌బాష, తదితరులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



సీమంతం నిర్వహిస్తున్న ఎంపీడీఓ మైథిలి

తూతూ మంత్రంగా జన్మభూమి సభలు

కలసపాడు, జనవరి 4 : మండలంలోని చెన్నుపల్లె, రాజుపాలెం పంచాయతీల్లో గురువారం నిర్వహించిన జన్మభూమి గ్రామసభలను తూతూ మంత్రంగా నిర్వహించారు. ఫొటోలకు ఫోజులు ఇచ్చి రేషన్‌కార్డులు, పెన్షన్ల పంపిణీ చేసి చేతులు దులుపుకున్నారు. జన్మభూమి గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు గ్రామంలో తెలిపిఉంటే అర్జీలు అధికారులకు ఇచ్చేవారమని, అయితే రేషన్‌కార్డులు లేనివారు, పెన్షన్లు రానివారు జన్మభూమి గ్రామసభల్లో ఇచ్చేందుకు జిరాక్స్‌లకోసం, అర్జీల కోసం తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు అమరావతి, ఓబయ్య, ఎంపీడీఓ మైథిలి, తహసీల్దార్ రాజేంద్ర, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

పథకాలను ప్రజల్లోకి చేర్చడమే జన్మభూమి లక్ష్యం

బద్వేలు, జనవరి 4 : ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేర్చి వారి అభివృద్ధికి పాటుపడటమే జన్మభూమి కార్యక్రమం లక్ష్యమని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, మున్సిపల్ చైర్మన్ పార్థసారథిలు అన్నారు. గురువారం పట్టణంలోని ఫాతిమా చర్చి ఆవరణలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏమైనా సమస్యలు ఉంటే, జన్మభూమి కార్యక్రమంలో దరఖాస్తు రూపంలో అందజేయాలన్నారు. మున్సిపాలిటీలో పారిశుధ్యం దారుణంగా ఉందని, అధికారులు, పారిశుధ్య కార్మికులను పంపించి డ్రైనేజీల్లో పూడిక తీత పనులను చేయించాలన్నారు. జన్మభూమి దృష్టికి వచ్చిన వినతులను ఆన్‌లైన్‌చేసి పరిష్కరిస్తామన్నారు. పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న ఘనత ముఖ్యమంత్రికే దక్కుతుందన్నారు.

సినిమా గైడ్

బద్వేలు	
శేఖర్	: ఒక్కక్షణం
నౌషాద్	: ఎంసీఏ
లక్ష్మీనరసింహ	: హలో
పోరుమామిళ్ళ	
వెంకటేశ్వర	: హలో
దేశాయి	: ఎంసీఏ

నియోజకవర్గ అభివృద్ధి కోసం సీఎంకు ప్రతిపాదనలు

బద్వేలు, జనవరి 4 : బద్వేలు నియోజకవర్గ అభివృద్ధి కోసం జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా పులివెందులకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడును కలసి ప్రతిపాదనలను నివేదిక రూపంలో అందజేశామని బద్వేలు ఎమ్మెల్యే జయరాములు అన్నారు. గురువారం స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోమశిల నికరజలాలు బద్వేలు ప్రాంతానికి తెచ్చేందుకు తెలుగుగంగ ఎడమ కాలువ ద్వారా లిఫ్ట్ ఇరిగేషన్ ఏర్పాటు చేయాలని కోరామన్నారు. వెలుగోడు రిజర్వాయర్ ద్వారా రా చెరువుకు నీరు అందించాలని, చెరువుల మరమ్మత్తులు చేపట్టాలని ప్రతిపాదనలను నివేదిక రూపంలో అందజేసి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు వివరించామన్నారు. అలాగే నియోజకవర్గాన్ని హార్టికల్చర్‌హబ్‌గా మార్చాలని కోరామన్నారు.

ఆరోపణలు మాని అభివృద్ధికి సహకరించండి : నియోజకవర్గ అభివృద్ధికోసం, సీఎం ఆదేశాల మేరకు అభివృద్ధికి పాటుపడుతుంటే కొంత మంది ఆరోపణలు చేయడం తగదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. బద్వేలు-పోరుమామిళ్ల రహదారి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రూ.37కోట్ల నిధులను మంజూరు చేశారని, రహదారి పనులు జరుగుతుంటే తల్లి కాంగ్రెస్, పిల్లకాంగ్రెస్ నాయకులు ఆరోపణలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. అభివృద్ధి కోసం సలహాలు, సూచనలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు కొంకుల రాంబాబు, రైతుసంఘం జిల్లా కోశాధికారి కొంకుల రమణ, టీడీపీ నాయకులు చెంద్రాయుడు, కొంకుల రవి, గొడుగునూరు క్రిష్ణ, ప్రభాకర్‌రెడ్డి, శ్రీరాములు, పసుపులేటి రమణ, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాములు

మహిళా నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు

పోరుమామిళ్ల, జనవరి 4 : నిరుద్యోగ యువతులకు శిక్షణతో నిమిత్తం లేకుండా రైజింగ్ స్టార్ మొబైల్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్‌లో ఉద్యోగ అవకాశాలు ఉన్నాయని డీఆర్‌డీఏ జేఆర్పీ ఆంజనేయులు తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఎంప్లాయ్‌మెంట్ జనరేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం కడప జేఎంజే కళాశాల టిసివిసిలో ఇంటర్వ్యూలు నిర్వహిస్తారన్నారు. వివరాలకు 9063125346లను సంప్రదించాలన్నారు.

నేడు కుట్టుమిషన్లు పంపిణీ

పోరుమామిళ్ల : మైనారిటీ కార్పొరేషన్ ద్వారా నేడు పోరుమామిళ్లలోని 1వ వార్డులో శిక్షణ పొందిన 100 మంది ముస్లిం మహిళలకు ఎమ్మెల్యే జయరాములు చేతులమీదుగా ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

శ్మశానాల అభివృద్ధికి ప్రభుత్వమే నిధులు ఇవ్వాలి

బి.కోడూరు, జనవరి 4 : మండలంలోని అన్ని గ్రామాల స్మశానాల అభివృద్ధి కోసం ప్రభుత్వమే పూర్తిగా నిధులు మంజూరుచేయాలని ఎంపీపీ బోరెడ్డి పద్మావతి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ప్రభలవీడు గ్రామంలో స్థానిక సర్పంచ్ జయరామిరెడ్డి అధ్యక్షతన ఎంపీడీఓ మల్లయ్య ఆధ్వర్యంలో జన్మభూమి - మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సం దర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ ప్రభుత్వం శ్మశానాల అభివృద్ధికి రూ.7లక్షలు ఇస్తూ, రూ.3లక్షలను గ్రామస్థులు లేదా దాతల సహకారంతో చేసుకోవాలని తెలపడంతో.., ఇంత వరకు ఏ ఒక్క గ్రామంలో శ్మశానాలు అభివృద్ధి చెందడం లేదన్నారు. ప్రభుత్వమే పూర్తిగా నిధులు కేటాయించాలని ఆమె కోరారు. ఎంపీటీసీ రామక్రిష్ణారెడ్డి మాట్లాడుతూ బ్రహ్మంసాగర్‌లో పుష్కళంగా నీరు ఉన్నా.. ఇరిగేషన్ అధికారులు లోయర్‌సగిలేరు ప్రాజెక్టు ద్వారా 2గ్రామాలకు మాత్రమే నీరు అందించారని తెలిపారు. తహసీల్దార్ దుగ్గిరెడ్డి మాట్లాడుతూ గత జన్మభూమిలో ఇచ్చిన అర్జీలకు అన్నీ పరిష్కారం చేశామని ఆయన తెలిపారు. అనంతరం చంద్రన్న తోఫాను అందజేశారు. ఏపీఎం సుజాత ఆధ్వర్యంలో చంద్రన్న భీమా పథకం ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ హరినాథ్, మండల విద్యాశాఖాధికారి మురళీదేవి, వ్యవసాయాధికారి చంద్రమోహన్‌రెడ్డి, విద్యుత్తు ఏఈ రమేష్‌బాబు, మండల ఇంజినీర్లు విశ్వనాథం, దేవిక, ఎంపిహెచ్‌ఓ నరసింహారెడ్డి, ఏపీఓ నాగిరెడ్డి, పశువైద్యాధికారి గురివిరెడ్డి, ఫారెస్ట్ అధికారి కరుణాకర్, హౌసింగ్‌ఏఇ చిన్నారెడ్డి, అంగన్వాడీ సూపర్‌వైజర్ పార్వతి, పంచాయతీ సెక్రటరీలు క్రిష్ణ, అమర్‌నాథ్, నాగలక్ష్మి, వీఆర్వో అమర్‌నాథ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న పథకం ద్వారా విద్యార్థులకు స్కాలర్‌షిప్ అందిస్తున్న అధికారులు

ప్రగతి పథంలో ఏపీజీబీ



బ్యాంకులో రికార్డులను పరిశీలిస్తున్న ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు చైర్మన్ వెంకటరెడ్డి

కలసపాడు, జనవరి 4 : ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు (ఏపీజీబీ) ప్రగతి పథంలో నడుస్తోందని ఆ బ్యాంకు చైర్మన్ వెంకటరెడ్డి పేర్కొన్నారు. గురువారం ఆయన కలసపాడులోని ఏపీజీబీని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా బ్యాంకుల్లో ఉన్న రికార్డులను తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు ద్వారా 13లక్షల మందికి రుణాలను అందించామన్నారు. ఏపీజీబీ అన్ని బ్యాంకుల్లో మాదిరిగానే ఆంధ్రప్రగతి గ్రామీణబ్యాంకు ఖాతాదారులకు ఆన్‌లైన్‌బ్యాంకింగ్‌ను అందిస్తుందన్నారు. అంతేగాకుండా ఎస్‌ఎస్‌ఎం అలర్ట్, రేషన్‌కార్డు, డిజిటల్ పాస్‌బుక్ అందిస్తున్నామన్నారు. ఇప్పటికే బ్యాంకులో 5జిల్లాల్లో కలసి రూ.23వేలకోట్లు టన్నవర్ జరుగుతుందన్నారు. అన్ని బ్యాంకులకంటే మిన్నగా ఖాతాదారులకు సేవలు అందించడంలో బ్యాంకు సిబ్బంది పాతర ఉందన్నారు. కార్యక్రమంలో బ్యాంకు మేనేజర్ ప్రసాదరావు, అసిస్టెంట్ బ్యాంకు మేనేజర్ రాజమ్మ, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

పేదరికం లేని సమాజమే సీఎం లక్ష్యం...మాజీ ఎమ్మెల్యే

గోపవరం, జనవరి 4 : పేదరికం లేని సమాజం కోసం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. గురువారం మండలంలోని రాచాయిపేటలో జరిగిన జన్మభూమి కార్యక్రమానికి ఆమె హాజరయ్యారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు సక్రమంగా పేదలకు అందించడంతోపాటు అర్హులకు పథకాలు వర్తింపచేసేలా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారన్నారు. పేదలకు ఏ దేశంలో ఏ సీఎం అందించని విధంగా చంద్రబాబు మన రాష్ట్రంలో పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతూ, వాటిని పారదర్శకంగా ప్రజలకు అందిస్తున్నారన్నారు. వీటిని సద్వినియోగం చేసుకొని ప్రతి ఒక్కరూ ఆర్థికాభివృద్ధిని సాధించాలన్నదే ఆయన ఆశయమని ఆమె పేర్కొన్నారు. ఎంపీడీఓ ప్రభాకర్‌రెడ్డి, తహసీల్దార్ నరసింహులు ప్రభుత్వం అందజేస్తున్న పలు సంక్షేమ పథకాల వివరాలను, వాటిని పొందే విధానాలను ప్రజలకు వివరించారు. అనంతరం చంద్రన్న కానుకలను లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో జన్మభూమి పరిశీలకులు విజయలక్ష్మి, మండల ప్రత్యేకాధికారి పద్మజ, జడ్పీటీసీ రమణయ్య, ఎంపీటీసీ సాంబశివారెడ్డి, సర్పంచ్ వెంకటసుబ్బయ్య, స్వచ్ఛభారత్ అధికారి సుబ్బారెడ్డి, టీడీపీ నేతలు ఎల్లారెడ్డి, మునిరెడ్డి, రామ్మోహన్‌రెడ్డి, కోఆప్షన్ మెంబర్ మస్తాన్, , రమణారెడ్డి, కేవీసుబ్బారెడ్డి, శంకర్‌రెడ్డి, బద్వేలు హాస్పిటల్ కమిటీ చైర్మన్ అశోక్‌కుమార్‌రాజు, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, చంద్రన్న కానుక అందజేస్తున్న అధికారులు

సోమశిల ఎత్తిపోతలపై అర్జీలు ఇవ్వండి

గోపవరం, జనవరి 4 : సోమశిల వెనుకజలాల ఎత్తిపోతల పథకాన్ని సాధించుకునే క్రమంలో ప్రస్తుతం జరుగుతున్న జన్మభూమి కార్యక్రమంలో ఆయా ప్రాంత నేతలు, అధికారులకు అర్జీలు సమర్పించాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ పేర్కొన్నారు. ఈవిషయాన్ని కడపకు వచ్చిన ముఖ్యమంత్రి దృష్టికి కూడా తీసుకువెళ్లడం జరిగిందని, ప్రతి గ్రామంలో జరిగే జన్మభూమి కార్యక్రమాల్లో తప్పనిసరిగా నేతలంతా ఎత్తిపోతల పథకం మంజూరు చేయాలని అర్జీలను అధికారులకు సమర్పించాలన్నారు. అధికారులు కూడా ఈవిషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లి ఎత్తిపోతల పథకం మంజూరయ్యేందుకు కృషి చేయాలన్నారు. సర్పంచ్‌లు జయరామిరెడ్డి, వెంకటసుబ్బయ్య, ఎంపీటీసీ సాంబశివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లతోనే పరిశుభ్రత

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 4: ప్రతిఒక్కరూ మరుగుదొడ్లను ఉపయోగించి గ్రామాలను పరిశుభ్రంగా మార్చుకోవాలని కొత్తపల్లె పంచాయతీ కార్యదర్శి క్రిష్ణప్రసాద్ అన్నారు. గురువారం జన్మభూమి గ్రామ సభల సందర్భంగా నిత్యం ప్రజల పథకాలను వివరించడంలో భాగంగా మరుగుదొడ్ల నిర్మాణాల ఆవశ్యకత గురించి వివరించారు.



సంక్షిప్తం



ఘనంగా బ్రెయిలీ జయంతి

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 4 : స్థానిక శ్రీరాములపేటలోని ఒంటేరు ఉపాధ్యాయ సేవా కేంద్రంలో గురువారం బ్రెయిలీ లిపి రూపకర్త లూయీ బ్రెయిలీ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఫోరం ఆఫ్ రిజిస్టర్డ్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి, ఉపాధ్యాయులతో కలిసి బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ అంధులకు ప్రత్యేక లిపి లూయీ బ్రెయిలీ కనుగొన్నారని, ఈ లిపి స్పర్శపై అధారపడి ఉందన్నారు. అనంతరం రచయిత జింకా సుబ్రమణ్యం మాట్లాడారు. కార్యక్రమంలో రిటైర్డు టీచర్స్ రవీంద్రనాధరెడ్డి, చంద్రశేఖర్, వ్యాయామ సంచాలకులు ఓబులరెడ్డి, ఎంటీపే నాయకులు రామచంద్ర, సుందరం, నరేష్‌కుమార్, రమణ తదితరులు పాల్గొన్నారు.

రేపు ఊరంతా సంక్రాంతి ఉత్సవం

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 4: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని 6వ తేదీ విద్యార్థులకు ఊరంతా సంక్రాంతి ఉత్సవం పేరుతో డ్యాన్స్, ముగ్గుల పోటీలు నిర్వహిస్తున్నట్లు సాయిరాజేశ్వరి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజినీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వీరసుదర్శన్‌రెడ్డి తెలిపారు. గురువారం ప్రెస్‌క్లబ్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ శనివారం ఉదయం 10వ తరగతి, ఇంటర్, పాలిటెక్నిక్ విద్యార్థులకు సోలో, గ్రూప్ డ్యాన్స్, ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేస్తామన్నారు. ముగ్గుల పోటీల్లో పాల్గొనే వారు ముగ్గుపిండి, రంగులు తెచ్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఏవో జగదీశ్వర్‌రెడ్డి, ప్రొఫెసర్ ఇమ్రాన్‌లు పాల్గొన్నారు.

రక్షణ కల్పించాలని తహసీల్దారుకు వినతి

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 4: ఆస్తుల వ్యవహారంలో వచ్చిన వివాదంలో తన అన్న గుద్దేటి చౌడయ్య దౌర్జన్యాల నుంచి రక్షణ కల్పించాలని తమ్ముడు రాజశేఖర్ తహసీల్దారు వెంకటరెడ్డికి వినతి పత్రాన్ని గురువారం అందజేశారు. రాజశేఖర్‌రెడ్డి మధ్యాహ్నం నుంచి సాయంత్రం వరకు నిరసన దీక్ష చేపట్టారు. తహసీల్దారును కలిసి ఇచ్చిన వినతిలో తన ఇంటికి తాళం వేసి ఇంట్లోకి వెళ్లనివ్వకుండా చేశారని, ప్రాణరక్షణ కల్పించాలని పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని విన్నవించారు.

ఇవి... సంక్షేమ పథకాల కార్డులు : లింగారెడ్డి

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 4: తెల్లరేషన్ కార్డు బియ్యం తదితర నిత్యావసర సరుకులను అందించడంతో పాటు ఒక్కొక్కరికి రూ.8 లక్షల విలువైన సంక్షేమ పథకాలను ఈ కార్డుల ద్వారా ప్రభుత్వం అందిస్తోందని పౌరసరఫరాల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మల్లెల లింగారెడ్డి అన్నారు. గురువారం చెన్నమరాజుపల్లె గ్రామంలో జరిగిన జన్మభూమికి అతిథిగా ఆయన విచ్చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోనే దాదాపు గత జన్మభూముల నుంచి నేటి వరకు 20 వేల తెల్లరేషన్‌కార్డును అందజేశామన్నారు. ఈ కార్డుల ద్వారా దాదాపు 70 వేల జనాభాకు ప్రయోజనం కల్పించామని ఆయన తెలిపారు. హజ్ కమిటీ రాష్ట్ర చైర్మెన్ అహమ్మద్‌హుస్సేన్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాలను ప్రతి ఒక్కరూ అవగాహన చేసుకోవాలన్నారు. మైనార్టీ, వెనుకబడిన తదితర అన్ని వర్గాల పేదల సంక్షేమానికై ప్రభుత్వం నిధులను, పథకాలను అందిస్తోందని వివరించారు.



సమావేశంలో మాట్లాడుతున్న పౌరసరఫరాల కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ మల్లెల లింగారెడ్డి

సంక్రాంతి కానుకలు పంపిణీ

పౌరసరఫరాల శాఖ కార్పొరేషన్ చైర్మెన్ లింగారెడ్డి, హజ్ కమిటీ రాష్ట్ర చైర్మెన్ అహమ్మద్ హుస్సేన్, చెన్నమరాజుపల్లె సర్పంచ్ యర్రగుడి సుబ్బమ్మలు తెల్లరేషన్‌కార్డు దారులందరికీ సంక్రాంతి కానులను అందచేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ మాజీ ప్రెసిడెంట్ వెంకటసుబ్బయ్య, కెసి కెనాల్ నీటి సంఘం అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, టీడీపీ నాయకుడు యర్రగుడి రమణారెడ్డి, మల్లెల శ్రీను, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

● కామనూరు- జన్మభూమి గ్రామసభను సర్పంచ్ కిరణ్‌యాదవ్, ఎంపీటీసీ సభ్యురాలు రాధాల ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో మండలాధికారులు సంక్షేమ పథకాల అమలు తీరును వివరించారు.

అంగన్‌వాడీలకు పంచాయతీ నిధులు

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 4: మండలంలోని కామనూరు, చెన్నమరాజుపల్లె గ్రామ పంచాయతీల్లో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాలకు పంచాయతీ నిధులను మంజూరు చేసినట్లు కార్యదర్శి రవి తెలిపారు. ఒక్కొక్క కేంద్రానికి రూ.5వేల చొప్పున అందచేస్తున్నట్లు చెప్పారు. కామనూరులో మూడు అంగన్వాడీలు, చెన్నమరాజుపల్లెలో 2కేంద్రాలకు నిధులు కేటాయించామన్నారు. ఈనిధులతో ఆకేంద్రాలకు అవసరమైన సరుకులు అందచేస్తామన్నారు.

ఐసీడీఎస్ డైరెక్టర్ పురుషోత్తంరెడ్డికి సన్మానం

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 4: జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొనడానికి వచ్చిన ఏపీఎస్ఐడీసీ డైరెక్టర్ చెమికల పురుషోత్తంరెడ్డిని యువకులు ఘనంగా సన్మానించారు. హోమస్‌పేటలో జరిగిన కార్యక్రమంలో చెమికల సోమశేఖర్‌రెడ్డి ఆధ్వర్యంలో దుశ్శాలువాతో సత్కరించి జ్ఞాపికను బహూకరించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసులు, గోవిందస్వామి, చిరంజీవిరెడ్డి, చరణ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భవన నిర్మాణానికి అనుమతి ఇప్పించండి

మంత్రి ఆదినారాయణరెడ్డికి వినతి



మంత్రి ఆదినారాయణరెడ్డికి వినతి పత్రం ఇస్తున్న దృశ్యం

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 4: ప్రొద్దుటూరు శాఖా గ్రంథాలయ భవన నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా అనుమతులు మంజూరు చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ పాలక మండలి సభ్యుడు జింకా సుబ్రమణ్యం మంత్రి ఆదినారాయణరెడ్డిని కోరారు. గురువారం కాన్పుల ఆస్పత్రి ఆవరణలో జరిగిన జన్మభూమి-మావూరు కార్యక్రమంలో పాల్గొన్న మంత్రికి ఉపాధ్యాయ సంఘాల సమన్వయ వేదిక రాష్ట్ర అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 64 ఏళ్లుగా గ్రంథాలయం అద్దె భవనంలో కొనసాగుతోందన్నారు. భవన నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ రూ.50 లక్షల నిధులు మంజూరు చేయడానికి సిద్ధంగా ఉందన్నారు. స్థలం ఇవ్వడానికి మున్సిపల్ కౌన్సిల్ తీర్మాణం ఆమోదించిందని, కలెక్టర్ కూడా సానుకూలంగా సిఫార్సు చేసినట్లు తెలిపారు. మున్సిపల్ శాఖ అనుమతులకు కృషి చేయాలని కోరారు. దీనిపై కన్నబాబుతో మాట్లాడుతూ అనుమతులు మంజూరు చేయిస్తానని మంత్రి వాగ్దానం చేసినట్లు తెలిపారు.

అమృతానగర్‌లో ఇళ్లపట్టాలు రద్దు చేయొద్దు

కలెక్టర్ బాబూరావునాయుడుకు లింగారెడ్డి లేఖ

ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్, జనవరి 4: ప్రొద్దుటూరు పట్టణ సమీపంలోని అమృతానగర్‌లో గతంలో ప్రభుత్వం లబ్ధిదారులకు కేటాయించిన ఇళ్లపట్టాలను ఇప్పుడు రద్దు చేయవద్దని జిల్లా కలెక్టర్ బాబూరావునాయుడుకు రాష్ట్ర పౌరసరఫరాల శాఖ అధ్యక్షులు మల్లెల లింగారెడ్డి గురువారం లేఖ రాశారు. ఆ లేఖను ఆయన పత్రికలకు విడుదల చేశారు. పదిసంవత్సరాల క్రితం ప్రొద్దుటూరు ప్రాంతంలోని సొంత ఇళ్లులేని పేదలకు అమృతానగర్‌లో ఫేజ్-2లో 470 మందికి, ఫేజ్-3లో 2358 మందికి ఇళ్ల పట్టాలను మంజూరు చేయడం జరిగిందన్నారు. వాటి అసలు పత్రాలు హౌసింగ్ కార్పొరేషన్ అధికారుల వద్ద ఉన్నాయన్నారు. లబ్ధిదారుల వద్ద వాటి జిరాక్స్ కాపీలు మాత్రమే ఉన్నాయన్నారు. దాంతో వారు సొంత డబ్బులతో ఇళ్లు నిర్మించు కోలేకపోయారన్నారు. అయితే ఇటీవల ఒక ముఖ్య నాయకుడు 2828 మందికి చెందిన ఇళ్ల పట్టాలను రద్దు చేయాలని కలెక్టర్‌ను కోరడం జరిగిందన్నారు. ఈ మేరకు వీఆర్వోలు పట్టాల రద్దుకు ఉన్నతాధికారులకు నివేదిక పంపారన్నారు. అయితే వారికి ఇళ్ల నిర్మాణానికి కొంత సమయం ఇచ్చి ఆ తర్వాత వాటిని రద్దు చేయవచ్చన్నారు. ఆ పట్టాలు రద్దు చేస్తే వైసీపీ నాయకులు రాజకీయంగా, తమకు అనుకూలంగా వాడుకునే పరిస్థితి ఉందని లింగారెడ్డి ఆలేఖలో కలెక్టర్‌కు విన్నవించారు.

సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకోండి



కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపీపీ దివ్య అనుజ్ఞ

రాజుపాళెం, జనవరి 4: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ దివ్య అనుజ్ఞ పేర్కొన్నారు. గురువారం కూలూరు, గాదెగూడూరు గ్రామాల్లో 5వ విడత జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద ప్రజలకోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, వాటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. చంద్రన్న కానుక, ఉపాధి హామీ కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దారు కిరణ్‌జ్ఞానమూర్తి, ఎంపీడీవో శివప్రసాద్‌వర్మ, జడ్పీటీసీ మంజుల, ఏవో అమర్‌నాథ్‌రెడ్డి, పీఆర్ ఏఈ వివేకానందబాబు, సర్పంచ్ మల్లికార్జునరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని వినతి

ప్రొద్దుటూరు రూరల్, జనవరి 4: కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానం (సీపీఎస్)ను రద్దు చేయాలని పీహెచ్‌సీ సిబ్బందితో కలిసి ఏపీ నాన్ గెజిటెడ్ అసోసియేషన్ తాలూకా సహాధ్యక్షుడు సోము వెంకటరమణ, కామనూరు పీహెచ్‌సీ డాక్టర్ కల్పన, మండల ప్రత్యేకాధికారి, డిప్యూటీ స్పెషల్ కలెక్టర్ అజయ్‌కుమార్‌కు వినతి పత్రాన్ని అందజేశారు. గురువారం కామనూరులో జరిగిన జన్మభూమిలో వైద్య సిబ్బంది ఇచ్చిన వినతిలో 1 సెప్టెంబరు 2004 నుంచి నేటి వరకు 1.84 లక్షల మంది ఉద్యోగ ఉపాధ్యాయులు ఉన్నారన్నారు. దీని వల్ల పదవీ విరమణ అనంతరం ఆర్థిక భద్రత ఉండదన్నారు. 13 ఏళ్ల కాలంలో సీపీఎస్ విధానం వల్ల 280 మంది ఉద్యోగులు మరణిస్తే వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యులకు ఆర్థిక ప్రయోజనాలు అందలేదన్నారు. ఈ విధానాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది మధుసూదన్‌రావు, కళావతి, రమాదేవిలు పాల్గొన్నారు.

చంద్రన్న కానుక పంపిణీ

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 4: ప్రొద్దుటూరు మున్సిపల్ పరిధిలోని 5వ వార్డులో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి ఆధ్వర్యంలో గురువారం చంద్రన్న కానుక పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే పథకాలను వైసీపీ హర్షిస్తోందన్నారు. ఈ కానుక వల్ల పేదల ఇళ్లలో పండుగ వాతావరణం కనిపిస్తోందన్నారు.

బల్లల వితరణ

టీజుండుపల్లె, జనవరి 4 :మండలంలోని కస్తూరిభా బాలికల గురుకుల పాఠశాలకు మడితాడికి చెందిన గల్ఫ్ ఏజెంటు ఎస్.ఆజం రూ. 60వేల విలువగల బెంచీలను వితరణగా ఇచ్చారు. గురువారం ఎస్ఐ నరసింహారెడ్డి చేతుల మీదుగా 16 బల్లలను పాఠశాల ప్రత్యేకాధికారికి అందజేశారు. ఈపాఠశాలను ఎస్ఐ నరసింహారెడ్డి దత్తత తీసుకున్న విషయం తెలిసందే.



సంక్షిప్తం

బహిరంగ మలవిసర్జన బహిరంగ నేరం



ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

గాలివీడు, జనవరి 4 : బహిరంగంగా మల విసర్జన చేయడం బహిరంగ నేరం చేసినట్లు అవుతుందని ఎగువగొట్టివీడు జడ్పీ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివభాస్కర్ పేర్కొన్నారు. గురువారం పాఠశాల విద్యార్థులతో మరుగుదొడ్ల నిర్మాణాలపై గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బహిరంగ మలవిసర్జన ద్వారా కలిగే నష్టాలను ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పాఠశాల సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఎగువగొట్టివీడులో మరుగుదొడ్ల నిర్మాణాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ నెల 23 లోపు మరుగుదొడ్ల నిర్మాణాల కోసం దరఖాస్తు చేసుకున్న వారికి ప్రభుత్వం మరుగుదొడ్ల నిర్మాణానికి ఆర్థిక సాయం అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పూలతోటపల్లెలో స్వచ్ఛభారత్ ర్యాలీ



ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

రాయచోటిటౌన్, జనవరి 4 : మండల పరిధిలోని చెన్నముక్కపల్లె పంచాయతీ పూలతోటపల్లెలో గురువారం సర్పంచ్ శ్రీనివాసులరెడ్డి ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రత్యేకాధికారి గీత, ప్రధానోపాధ్యాయులు సహదేవరెడ్డి, చంద్ర, విద్యార్థులు గ్రామ వీధుల్లో ర్యాలీ చేశారు. ప్రతి ఒక్కరూ వ్యక్తిగత మరుగుదొడ్లు నిర్మించుకుని పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని వారు పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధుల నుంచి రక్షణ పొందాలన్నారు. ఇంటింటికీ మొక్కలను నాటాలన్నారు.

ముందస్తు సంక్రాంతిలా జన్మభూమి - మా ఊరు





గాలివీడు సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జ్ జేసీ నాగేశ్వర్‌రావు, రామాపురం సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో దేవంద్రారెడ్డి

గాలివీడు, జనవరి 4 : జిల్లాలో గత రెండు రోజులుగా జన్మభూమి-మా ఊరు కార్యక్రమం ముందస్తు సంక్రాంతి పండుగలా జరుగుతోందని ఇన్‌ఛార్జ్ జాయింట్ కలెక్టర్ నాగేశ్వర్‌రావు పేర్కొన్నారు. గురువారం గుండ్లచెరువులో ఎంపీడీవో వెంకటసబ్బయ్య ఆధ్వర్యంలో గరుగుపల్లెలో తాహసీల్దార్ భవాని ఆధ్వర్యంలో జన్మభూమి- మా ఊరు గ్రామ సభలు జరిగాయి. గరుగుపల్లె గ్రామ సభకు ఇన్‌చార్జ్ జేసీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో జన్మభూమి-మా ఊరు గ్రామ సభలకు వచ్చిన ప్రజలను చూస్తుంటే ముందుగానే సంక్రాంతి పండుగ జరుపుకుంటున్నట్లు ఉందని ఆనందాన్ని వ్యక్తం చేశారు. గ్రామ సభలు జరుగుతున్న తీరు పట్ల ఆయన అధికారులను అభినందించారు. పేర్లలో ఎలాంటి తప్పులు దొర్లినా సంక్షేమ పథకాలు ప్రజలకు అందక ఏళ్ల తరబడి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉంటాయన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలు, వెలుగు ద్వారా విద్యార్థులకు ఉపకార వేతనాలు, వెలుగు మహిళలకు పసుపు-కుంకుమలకు ఆర్థికసాయం తదితర సంక్షేమ పథకాలను ప్రజలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి సురేంద్రారెడ్డి, ఎంపీపీ చిన్నరెడ్డి, సర్పంచ్ చిన్నపరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటనారాయణరెడ్డి, మండల టిడీపీ అధ్యక్షుడు రవీంద్రబాబు, ఉపాధ్యక్షుడు పార్తసారథిరెడ్డి, గాలివీడు ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గీదర ఈశ్వర్‌రెడ్డి, ఎవో రామాంజనేయాచారితో పాటు పలువురు మండల అధికారులు పాల్గొన్నారు.

రామాపురంలో..

రామాపురం, జనవరి 4 : గ్రామాల్లో అర్హులైన పేదలందరికీ సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని కడప ఆర్‌డీవో దేవంద్రరెడ్డి అన్నారు. మండలంలోని హసనాపురం గ్రామంలో గురువారం ఆ గ్రామ సర్పంచ్ రాజారెడ్డి అధ్యక్షతన జన్మభూమి - మా ఊరు కార్యక్రమంపై గ్రామ సభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ.. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు గ్రామ సభల ద్వారా పరిష్కారిస్తామన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జన్మభూమి - మా ఊరు కార్యక్రమం ద్వారానే గ్రామాలలో అభివృద్ధి జరుతుందని పేర్కొన్నారు. అనంతరం ఆయన అధికారులతో కలిసి చంద్రన్న కానుక, రేషన్‌కార్డులు, ఫించన్లను లబ్ధిదారులకు అందచేశారు. మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. పార్టీలకు అతీతంగా ప్రభుత్వం అన్ని వర్గాల వారికి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేకాధికారి, చంద్రమ్మ, తాహసీల్దార్ దేవలానాయక్, ఎంపీడీవో అబ్దుల్ రహీమ్‌తో పాటు మండలంలోని అన్ని శాఖల అధికారులు, మండల టీడీపీ అధ్యక్షుడు శేఖర్, టిడీపీ నాయకులు సహదేవరెడ్డి, అమరనాథరెడ్డి, ఎంఎల్ వెంకట్రామిరెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, సుధాకర్, పెంచలయ్య, తదితరులు పాల్గొన్నారు.

లక్కిరెడ్డిపల్లెలో..

లక్కిరెడ్డిపల్లె, జనవరి 4 : స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ధ్యేయమని మండల ప్రత్యేకాధికారి శివప్రసాద్, ఎంపీడీవో రవికుమార్‌రెడ్డిలు పేర్కొన్నారు. జన్మభూమి-మన ఊరు కార్యక్రమంలో భాగంగా సర్పంచ్ ఈశ్వరమ్మ అధ్యక్షతన గురువారం గ్రామసభను నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గ్రామానికి 26 రేషన్‌కార్డులు, ఉపాధిపనుల కల్పన, పక్కాగృహాలు మంజూరు అయ్యాయని తెలిపారు. ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి ఖచ్చితంగా నిర్మించుకోవాలన్నారు. ఇంకా ఎవరైనా రేషన్‌కార్డులు అవసరముంటే దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు సిద్దక వెంకట్రామిరెడ్డి, తాహసీల్దార్ వెంకట్రమణ, ఎవో వెంకట్రామిరెడ్డి, హౌసింగ్ ఏఈ రెడ్డెయ్య, అన్ని శాఖల అధికారులు, వైద్య, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

చిన్నమండెంలో..

చిన్నమండెం, జనవరి 4 : అర్హులందరికీ సంక్షేమపథకాలను అందేలా చూస్తామని మండల ప్రత్యేకాధికారి గుణశేఖర్‌పిళ్లై, ఎంపీడీఓ జీవీ రమణారెడ్డి, తహసీల్దార్ మల్లికార్జులను పేర్కొన్నారు. చిన్నమండెం మండలంలోని కేశాపురం, బోనమల గ్రామాలలో గురువారం జన్మభూమి గ్రామ సభలు నిర్వహించారు. కేశాపురం జన్మభూమి మాఊరు గ్రామసభకు ఎంపీడీఓ జీవీ రమణారెడ్డి అధ్యక్షత వహించగా బోనమల జన్మ భూమి మాఊరు గ్రామసభకు తహసీల్దార్ మల్లికార్జున అధ్యక్షత వహించారు. ప్రార్థనతో గ్రామ సభలు ప్రారంభించారు. జన్మభూమి ప్రాముఖ్యత, ముఖ్యమంత్రి సందేశంను చదివి వినిపించారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు, వృద్ధిరేటు, సమాజ వికాశం తదితర అంశాలపై వివరించారు. గతంలో ఇచ్చిన అర్జీల ఏమేరకు పరిష్కారం చేశారు. ఇంకా ఎన్ని పెండింగ్‌లో ఉన్నాయని అనే విషయాలను చదివి వినిపించారు. పించన్లు, చంద్రన్న కానుకలు, ఉపకార వేతనాల పంపిణీ చేశారు. ఆరోగ్యవైద్యశిబిరాలు, పశువైద్యశిబిరాలు నిర్వహించారు. ప్రజల నుంచి అర్జీలు తీసుకొని రసీదులు ఇచ్చారు. సీఎం సందేశం టీవీ ద్వారా చూపించారు. పిల్లలకు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు నరసింహారెడ్డి, బోనమల సర్పంచ్ లక్ష్మిదేవి, ఎంఈఓ శివనాయక్, ఏఓ నాగమణి, ఈఓపీఆర్‌డి పద్మావతి, డాక్టర్ మధుసూధన్‌రెడ్డి, పశువైద్యాధికారి నాగలింగేశ్వరరెడ్డి, ఏపీఓ విజయమ్మ, ఏపీఎం చంద్రమోహన్, పీఆర్‌జేఈ బ్రహానందరెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ జేఈ రియాజ్, సూపరింటెండెంట్ శివశంకర్, వీఆర్వో నవీన్, సుభాన్, కార్యదర్శులు రవీంద్రారెడ్డి, వేణుగోపాల్, అన్ని శాఖల అధికారులు, టీడీపీ నాయకులు చెన్న క్రిష్ణారెడ్డి ప్రజలు పాల్గొన్నారు.

సుండుపల్లెలో..

టీసుండుపల్లె, జనవరి 4 : సంక్షేమఫలాలను ప్రజలు అందిపుచ్చుకోవాలని డ్వామా పీడీ హరిహరనాథరావు పేర్కొన్నారు. జన్మభూమి కార్యక్రమంలో భాగంగా రాయవరం ఉన్నత పాఠశాల ఆవరణలో గురువారం జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమఫలాలు అందిపుచ్చుకొని అన్ని రంగాలలో ఎదగాలని ఆయన ప్రజలకు సూచించారు. విద్య, ఉపాధి, కల్పనకోసం ప్రభుత్వం వివిధపథకాలను అమలుచేస్తున్నదన్నారు. గర్భిణుల ఆరోగ్యం కోసం ప్రతి నెల 9వ తేదీన గర్భిణులకు పరీక్షలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. అనంతం జన్మభూమి ప్రాముఖ్యతను, ముఖ్యమంత్రి సందేశం చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి రంగయ్య, ఎంపీడీఓ సుధాకర్‌రెడ్డి, తహసీల్దార్ సుబ్రమణ్యంరెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు శివారెడ్డి, మాజీ సర్పంచ్ రమణయ్య, అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.





బోనమలలో చంద్రన్న సంక్రాంతి కానులను పంపిణీ చేస్తున్న మండల ప్రత్యేకాధికారి గుణశేఖర్ పిళ్లై, సుండుపల్లెలో చంద్రన్న సంక్రాంతి కానుకలను అందజేస్తున్న అధికారులు

కడప నగరం
నియోజక వర్గం

సెవెన్‌రోడ్స్ - ఎర్రముక్కపల్లె - మారుతీనగర్ - వినాయకనగర్



ఉచిత వైద్యశిబిరానికి అనూహ్య స్పందన

కడప మారుతీనగర్, జనవరి 4 : జనవికాస్ సేవా సమితి, డాక్టర్ అమీర్‌బాషా ఫిజియోథెరపీ క్లినిక్ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం స్థానిక పాలెంపాపయ్యవీధిలోని 'డాక్టర్ అమీర్‌బాషా ఫిజియోథెరపీ క్లినిక్‌లో ఉచిత ఎముకల సాంద్రత పరీక్ష శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఎమ్మెల్యే అంజద్‌బాషా శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జేవీఎస్ఎస్ అధ్యక్షుడు తాహీర్, క్లినిక్ సిబ్బంది పాల్గొన్నారు.

సంక్షిప్తం

నగర సంక్షేమానికి ప్రత్యేక నిధులు కేటాయించాలి

కడప ఐటిఐ సర్కిల్, జనవరి 4 : రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల కులాల్లో ఆర్థికంగా, సామాజికంగా, విద్య , ఉపాధిపరంగా అత్యంత వెనుకబడి ఉన్న నగర (ఉప్పర) కులస్థుల అభివృద్ధికి, సంక్షేమానికి రూ.10 కోట్లతో ప్రత్యేక నిధులు కేటాయించి ఆర్థిక చేయూత నివ్వాలని జిల్లా నగర సంక్షేమ సంఘం అధ్యక్షుడు మాదాసు మురళి ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. నగరంలోని తమ సంఘ కార్యాలయంలో గురువారం 2018 నూతన క్యాలెండరును ఆవిష్కరించారు. సంఘం జిల్లా కార్యదర్శి రెడ్డయ్య, చరణ్‌రాజ్, కోశాధికారి పార్థసారధి, సురేష్, శేఖర్ పాల్గొన్నారు.

ఓడీఎఫ్‌పై విద్యార్థులు ర్యాలీ

కడప వైవీయూ, జనవరి 4 : యోగివేమన విశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం విద్యార్థులు పెండ్లిమర్రి మండలంలోని వెల్లటూరు గ్రామంలో ఓడీఎఫ్‌పై ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాతీయ సేవా పథకం ప్రోగ్రామ్ ఆఫీసర్లు డాక్టర్ ఉస్మాన్ బాషా, డాక్టర్ శ్రీనివాస గౌడ్, కో ఆర్డినేటర్ ప్రొఫెసర్ రామప్రసాద్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రిన్సిపల్ సత్యనారాయణ రెడ్డి ప్రారంభించారు.

హంగు, ఆర్భాటాలకే జన్మభూమి

కడప రవీంద్రనగర్, జనవరి 4 : నగరంలో ప్రారంభమైన జన్మభూమి కార్యక్రమం హంగు, ఆర్భాటాలకే పరిమితమైందని, ప్రజా సమస్యలను గాలికొదిలేశారని ఆర్‌సీపీ నగర కార్యదర్శి ఎస్.మగ్బుల్‌బాష ఆరోపించారు. గురువారం ఆర్‌సీపీ నగర కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నాయకులు తులసీరామ్, నరసింహ, విజయ్ పాల్గొన్నారు.

జడ్పీ ఛైర్మన్‌ను అగౌరవపరచడం బాధాకరం

కడప రవీంద్రనగర్, జనవరి 4 : ప్రజా పౌరుడు అయిన వైఎస్ఆర్ జిల్లా జడ్పీ ఛైర్మన్ గూడూరు రవిని దళితుడు అనే కారణంగా అగౌరవ వరచడం చాలా బాధాకరమని వైసీపీ నాయకుడు , వైఎస్‌జగన్ యూత్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం.చంద్రశేఖర్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.జగన్ యూత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో క్రిష్టారెడ్డి, కరుణాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

9న వైవీయూలో పురుషుల హాకీ జట్టు ఎంపిక

కడప, వైవీయూ జనవరి 4 : దక్షిణ మండల అంతర్ విశ్వవిద్యాలయ టోర్నమెంట్‌లో పాల్గొనుటకు యోగివేమన విశ్వవిద్యాలయ హాకీ పురుషుల క్రీడా జట్టును ఎంపికను నిర్వహిస్తున్నట్లు వైవీయూ క్రీడా బోర్డు సెక్రటరీ డాక్టర్ రామసుబ్బారెడ్డి తెలిపారు. ఈ నెల 9న వైవీయూ క్రీడా మైదానంలో ఉదయం 9 గంటలకు ఎంపికలు జరుగుతాయని పాల్గొను క్రీడాకారులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లు తోపాటు స్టడీ సర్టిఫికెట్‌తో హాజరు కావాలన్నారు.

సమస్యలు పరిష్కరించండి 'బాబూ'

» మురుగునీరంతా రోడ్లపైనే
» సమస్యల వలయంలో బాబూజగ్జీవన్‌రామ్‌నగర్

కడప రవీంద్రనగర్, జనవరి 4 : కడప నగరంలోని శివారు ప్రాంతమైన బాబూజగ్జీవన్‌రామ్ నగర్‌లో అన్నీ సమస్యలే తిష్ట వేసి ఉన్నాయి. ఈ కాలనీ ఏర్పడి సుమారు 35 సంవత్సరాలు అవుతోంది. అయితే ఇప్పటికీ కనీస సౌకర్యాలకు నోచుకోలేదు. కాలనీలో సుమారు 70 కుటుంబాలకు పైగా నివాసం ఉంటున్నారు. ఎన్నికల సమయంలో ఓట్లు అడుగడానికి మాత్రం నాయకులు ఈ కాలనీకి వస్తుంటారని, పని అయిపోయాక పత్తా లేకుండా పోతున్నారని స్థానికులు పేర్కొంటున్నారు. అంతే కానీ ఏ పార్టీ నాయకుడు కూడా తమను ఆదుకోవడంలేదని వాపోతున్నారు. కాలనీలో సరైన కాలువలు లేక మట్టి రోడ్లపైనే మురుగునీరు ప్రవహిస్తోంది. ఎక్కడ చూసినా రోడ్లపై మురికినీటితో చాలా అధ్వాన స్థితిగా ఉంది. ఇక వర్షం వచ్చిందంటే రోడ్ల పరిస్థితి ఏ విధంగా తయారవుతుందో అర్థం చేసుకోవాల్సిందే. అయినా కార్పొరేషన్ వారు కనీసం ఇటువైపు చూసిన పాపానపోలేదని కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. కొన్ని ఇళ్ల మధ్యలో ఒక్కో చోట ఖాళీ స్థలాల్లో మురుగునీరు ప్రవేశించి ఆగిపోతోంది. దీంతో ఆ ప్రాంతమంతా దుర్గంధం వ్యాపిస్తోంది. దీంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. అంతేకాకుండా కాలనీకి ఇండస్ట్రియల్ ఎస్టేట్‌కు దగ్గరగా ఉండడంతో ఆ పరిశ్రమ నుంచి వదిలే వ్యర్థపదార్థాలతో కూడిన మురుగు అంతా కాలనీకి వచ్చి చేరుతోందని స్థానికులు అంటున్నారు. దీని వల్ల అనేక అంటురోగాలబారిన పడుతున్నామని వాపోతున్నారు. దోమలు కూడా విపరీతంగా ఉన్నాయని, పగలు, రేయి తేడా లేకుండా కుట్టి పెడుతున్నాయని వాపోతున్నారు. కాలనీకి రావాలంటే రాజీవ్ గృహ కల్ప రోడ్డులో నుంచే రావాలి, ఇక్కడ హెలెన్‌కెల్లర్ బధిరుల పాఠశాల, బసిరెడ్డి లా కాలేజీ ఉన్నాయి. రోడ్డు చాలా అధ్వానంగా గుంతలు పడి ఉంటుంది. వర్షం పడితే రోడ్డంతా బురదమయంగా తయారవుతోంది. వీధిలైట్లు కూడా లేవు. దీంతో కాలనీలో నుంచి మెయిన్‌రోడ్డు చేరాలంటే సుమారు అర్థగంట పడుతోందని అంటున్నారు. అంతేకాకుండా ఈ కాలనీలో అంగన్‌వాడీ సెంటరును నెలకొల్పాలని వీధివాసులు కోరుతున్నారు. చిన్నపిల్లలు స్కూలుకు వెళ్లాలంటే ఒక్క అంగన్‌వాడీ కేంద్రం కూడా లేదని అంటున్నారు. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి కాలనీ సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.



దుమ్ము రేగాల్సిందే.. మట్టితో గుంతలమయంగా ఉన్న రాజీవ్ గృహకల్ప మెయిన్‌రోడ్డు



మురుగు కాల్వలు లేక రోడ్డుపైన ఉన్న మురుగునీరు

అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

కడప క్రైం, జనవరి 4 : అగ్ని ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలని, విద్యార్థి దశ నుంచే అగ్ని ప్రమాదంపై అవగాహన కలిగి ఉండాలని కడప లీడింగ్ ఫైర్‌మన్ వెంకటసుబ్బయ్య అన్నారు. కడప నగరం మారుతీనగర్‌లోని కేతిరెడ్డి ఎంఎం ఇంగ్లీష్ మీడియం స్కూలులో అగ్ని ప్రమాదంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏదైనా అగ్ని ప్రమాదం జరిగిన వెంటనే భయంతో పరిగెత్తకూడదన్నారు. ధైర్యంగా మంటలను అదుపు చేయాలన్నారు. మండే పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. అగ్ని ప్రమాదాలపై అవగాహన కలిగి ఉంటే ప్రమాదాలను దూరం చేయవచ్చన్నారు. అనంతరం అగ్ని ప్రమాదాలపై డెమో చేసి చూపించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు, విద్యార్థులు, ఫైర్ సిబ్బంది పాల్గొన్నారు.



అవగాహన కల్పిస్తున్న లీడింగ్ ఫైర్‌మన్ వెంకటసుబ్బయ్య

విద్యార్థినిపై లైంగిక దాడి జరిగి నెలరోజులైనా స్పందించని అధికారులు

దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం

కడప రవీంద్రనగర్, జనవరి 4 : ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుతున్న విద్యార్థిని పై లైంగిక దాడికి పాల్పడిన వారి మీద చర్యలు తీసుకోకుండా వారిని 30 రోజుల నుంచి పోలీసులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని దళిత గిరిజన హక్కుల పోరాట సంఘం (డీజీహెచ్‌పీఎస్), రాయలసీమ విద్యార్థి యువజన సంఘం (ఆర్ఎస్‌వైఎఫ్) నాయకులు పి.రాజు, సుబ్బరాయుడు పేర్కొన్నారు. గురువారం ఆర్‌సీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థిని మీద డిసెంబరు 5వతేదీన అదే కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న రామక్రిష్ణారెడ్డి అతనికి సహకరించిన లైబ్రేరియన్ క్రిష్ణవేణి, ఆర్ఐవో లైంగిక వేధింపులకు గురిచేశారు. దీని మీద దళిత సంఘాలు, ఆర్ఎస్‌వైఎఫ్ ఆందోళనలు చేశాయి. అయితే పై ముగ్గురిపై కేసు పెట్టి ఒక్క రామక్రిష్ణారెడ్డిని మాత్రమే అరెస్టు చేసి క్రిష్ణవేణి, రవిని అరెస్టు చేయలేదన్నారు. ఇదంతా జరిగి నెలరోజులు అవుతున్నా నిందితులు కళ్లముందే తిరుగుతున్నా వారిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదన్నారు. వెంటనే కలెక్టరు స్పందించి నిందితులపై చర్యలు తీసుకోవాలని, అలాగే జిల్లా ఎస్పీ కూడా నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శంకర్, నరసింహ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి

కడప, వైవీయూ, జనవరి 4: ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని యోగివేమన విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ ప్రొఫెసర్ అత్తిపల్లి రామచంద్రారెడ్డి అన్నారు. గురువారం పెండ్లిమర్రి మండలంలోని రంపతాడు గ్రామంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక క్యాంపును ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సత్యనారాయణ రెడ్డి, ఓడీఎఫ్ సమన్వయకర్త ప్రొఫెసర్ పద్మ, గ్రామ ప్రజలు, విద్యార్థులు పాల్గొన్నారు.

బీజేపీ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్‌గా మధుసూదన్‌శర్మ

కడప మారుతీనగర్, జనవరి 4 : భారతీయ జనతా పార్టీ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్‌గా నగరానికి చెందిన కంబాలూరు మధుసూదన శర్మ నియమితులయ్యారు. ఈ మేరకు గురువారం బీజేపీ జిల్లా అధ్యక్షుడు పి.శ్రీనాథ్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపు ఉత్తర్వుల పత్రాలను శర్మ అందుకున్నారు.

కడప ట్రాఫిక్ సీఐగా రియాజ్ అహ్మద్

కడప, క్రైం జనవరి 4 : కడప ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ ఇన్‌చార్జ్ సీఐగా రియాజ్ అహ్మద్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. ప్రస్తుతం ఈయన సీసీఎస్ పోలీస్‌స్టేషన్ సీఐగా విధులు నిర్వహిస్తున్నారు. ఇటీవల ట్రాఫిక్ డీఎస్పీ శ్రీవత్సలం బదిలీకావడంతో రియాజ్ అహ్మద్‌కు ఇన్‌చార్జ్‌గా బాధ్యతలు అప్పగిస్తూ ఎస్పీ ఉత్తర్వులు జారీ చేశారు.

ఆంధ్రజ్యోతి 5
కడప • శుక్రవారం
5 జనవరి 2018
www.andhrajyothy.com

బద్వేలు నియోజకవర్గం

కాశినాయన - బి.కోడూరు - అట్లూరు

బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా తీర్చిదిద్దుతాం

బి.కోడూరు, జనవరి 4 : మండల పరిధిలోని గోవిందాయపల్లె జిల్లాపరిషత్తు హైస్కూలులో గురువారం జిల్లా విద్యాశాఖాధికారి ఆదేశాల మేరకు జన్మభూమి - మా ఊరు కార్యక్రమంలో భాగంగా బహిరంగ మలవిసర్జన రహిత మండలంగా తీర్చిదిద్దుదామంటూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రధానోపాధ్యాయుడు వెంకటసుబ్బారెడ్డి మాట్లాడారు. ఉపాధ్యాయులు పాపయ్య, కొండయ్య, తిరుపతయ్య, రామక్రిష్టారెడ్డి, నారాయణ, శ్రీనివాసులు, ప్రసాదు విద్యార్థులు పాల్గొన్నారు.

సంక్షిప్తం

మరుగుదొడ్ల నిర్మాణాలపై గ్రామాల్లో ర్యాలీ



డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

పోరుమామిళ్ల, జనవరి 24 : మరుగుదొడ్లను నిర్మించుకొని వాడటం వల్ల గ్రామ శుభ్రత చేకూరుతాయని డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ ఆదినారాయణరెడ్డి తెలిపారు. 5వ విడత జన్మభూమి - మా ఊరు కార్యక్రమం సందర్భంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఆధ్వర్యంలో ఎన్‌సీసీ వాలెంటీర్లు, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఎరసాల, కొండగారిపల్లె గ్రామాల్లో పాల్గొని ప్రజలకు బహిరంగ మలవిసర్జన వల్ల అనర్థాలను వివరించారు. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లప్రసాద్, రవీంద్ర పాల్గొన్నారు. అలాగే ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జయసుబ్బారెడ్డి ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం మా ఊరు -జన్మభూమి కార్యక్రమం విజయవంతం కావాలని కోరుతూ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి మహాత్మాగాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి గోవిందరెడ్డి, విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

నేటి నుంచి సీపీఐ జనసేవాదళ్ శిక్షణ కార్యక్రమం

గోపవరం, జనవరి 4 : సీపీఐ జనసేవాదళ్ జిల్లాస్థాయి శిక్షణా కార్యక్రమం ఈనెల 5, 6, 7, 8 తేదీల్లో నిర్వహిస్తున్నట్లు జనసేవాదళ్ కన్వీనర్ మద్దిలేటి పేర్కొన్నారు. గురువారం స్థానిక మొల్ల హరిత రెస్టారెంట్ ప్రాంగణంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ సమాజంలో దిగజారి పోతున్న సామాజిక, నైతిక విలువలను కాపాడటంలో భాగంగా శిక్షణ శిబిరం తోడ్పడుతుందన్నారు. ఏఐవైఎఫ్ ఇన్‌చార్జి చంద్రశేఖర్, జకరయ్య, రాజు, ఏఐఎస్ఎఫ్ ఏరియా కార్యదర్శి అనిల్, పెంచలయ్య, శివరాం, మహేంద్ర పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులు రాకుండా టీకాలు వేయించాలి

కాశినాయన, జనవరి 4 : సీజనల్ వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండి ముందస్తుగా టీకాలు వేయించాలని మండల పశువైద్యాధికారి డాక్టర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఆకులనారాయణపల్లెలో ఉచిత పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా 70 పశువులకు, 30 దూడలకు దాదాపు 150గొర్రెలకు వైద్యసేవలు అందించి మందులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పశువైద్యసిబ్బంది పాల్గొన్నారు.

మరుగుదొడ్లు నిర్మించి...మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడండి



ఎరసాలలో జరిగిన గ్రామసభల్లో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు



సమస్యలపై అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

పోరుమామిళ్ల, జనవరి 4 : పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ప్రతి కుటుంబం తప్పనిసరిగా మరుగుదొడ్లను నిర్మించుకొని, మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని కలెక్టర్ బాబూరావునాయుడు పేర్కొన్నారు. గురువారం ఆయన పోరుమామిళ్ల మండలంలో చిన్నఎరసాల, తిమ్మారెడ్డిపల్లె పంచాయితీల్లో జరుగుతున్న మా ఊరు - జన్మభూమి కార్యక్రమాలకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాలుగా తీర్చిదిద్దాలన్నారు. దీంతో వ్యాధులు దరిచేరవన్నారు. ప్రజల సమస్యలను పరిష్కరించేందుకే ప్రభుత్వం జన్మభూమి - మా ఊరు కార్యక్రమాన్ని చేపట్టిందని, ఇది ప్రభుత్వ కార్యక్రమమన్నారు. ప్రతి ఒక్కరూ తమ సమస్యలను గ్రామసభల్లో అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కరించుకోవాలన్నారు. అనంతరం తిమ్మారెడ్డిపల్లెలో ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. ఎరసాలలో రోడ్డు వెడల్పు చేయాలనే ప్రతిపాదనను ప్రజలు కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లారు. ఈగ్రామసభల్లో ప్రజలు ఇచ్చిన అర్జీలకు రసీదులు పొందాలని ఆయన పేర్కొన్నారు. అలాగే దమ్మనపల్లెలో మరుగుదొడ్ల నిర్మాణాలపై తనిఖీ చేశారు. అనంతరం ప్రభుత్వ పథకాలకు సంబంధించి కానుకలను, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఎంపీపీ చిత్తా విజయప్రతాప్‌రెడ్డి, తహసీల్దార్ శేషారాంసింగ్, స్పెషల్ ఆఫీసర్ క్రిష్ణమూర్తి ఎంపీడీఓ రామక్రిష్ణయ్య, ఏఓ రామాంజులరెడ్డి, సీడీపీఓ హైమావతి, ఆర్ఐ దక్షిణామూర్తి, వీఆర్వోలు సదానందం, నాగేశ్వరయ్య, వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో పనిచేయాలి

కాశినాయన, జనవరి 4 : జిల్లా అధికారులు వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ విషయంలో చిత్తశుద్ధితో పనిచేయాలని కలెక్టర్ బాబూరావునాయుడు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సూచించారు. గురువారం నర్సాపురం తహసీల్దార్ కార్యాలయం నుంచి జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈసందర్భంగా వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణ ప్రక్రియలోని పురోగతిపై అధికారులతో సమీక్షించారు. అనంతరం విలేఖరులతో మాట్లాడుతూ కాశినాయన మండలానికి ప్రత్యేక పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు సంబంధించి ఇప్పటికే జిల్లా ఎస్పీతో మాట్లాడానని, ఈవిషయంపై రాష్ట్రస్థాయి అధికారులతో మాట్లాడి స్టేషన్ ఏర్పాటుకు కృషి చేస్తానన్నారు. నర్సాపురం గ్రామశివారులోని ఉప్పలూరు రహదారి వద్ద రోడ్డుకు అడ్డంగా తీసిన గొయ్యి విషయంపై స్థానికులు కలెక్టర్‌కు చూపించడంతో ఈసమస్యను పరిష్కరించే విధంగా కృషి చేస్తామన్నారు.

ప్రతి విలేకరికిఇంటిస్థలం ఇప్పిస్తా : జిల్లాలో ఉన్న ప్రతి విలేకరికి ఇంటిస్థలాలు మంజూరు చేసే ప్రక్రియపై ప్రతి తహసీల్దార్‌కు వీడియోకాన్ఫరెన్స్ ద్వారా సూచనలు చేశామన్నారు. జిల్లాస్థాయి నుంచి మండలస్థాయి వరకు పనిచేస్తున్న ప్రతి జర్నలిస్ట్‌కు ఇంటిస్థలం ఇప్పించేందుకు కృషి చేస్తామన్నారు. మారుమూల మండలాల్లో ఇంటిస్థలాల్లో లభించకపోతే అక్కడి తహసీల్దార్ పక్క తహసీల్దార్‌తో మాట్లాడి జర్నలిస్ట్‌లకు ఇంటిస్థలాలు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రజా సమస్యలు పట్టని పాలకులు

బద్వేలు, జనవరి 4 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా సమస్యలను గాలిలోకి వదిలేశాయని సీపీఎం జిల్లాకార్యదర్శి వర్గ సభ్యుడు జి.చంద్రశేఖర్ పేర్కొన్నారు. గురువారం స్థానిక సుందరయ్యభవన్‌లో జి. ప్రభాకర్‌రెడ్డి అధ్యక్షతన కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జి.చంద్రశేఖర్ మాట్లాడుతూ జనవరి 22, 23 తేదీల్లో జిల్లా 10వ మహాసభలు కడప నగరంలో జరగనున్నాయని ఆయన తెలిపారు. ఈమహాసభలకు సీపీఎం కేంద్రకమిటీ సభ్యుడు ఎం.గఫూర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు ఉమామహేశ్వరరావు హాజరవుతున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలోని రాజకీయ, ఆర్థిక పరిస్థితులపై వారు ప్రసంగిస్తారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయులు పి.వెంకటరమణ, పీవీ రమణ, ఎన్. భైరవప్రసాద్, వీరయ్య, పెంచలరాజు పాల్గొన్నారు.

కొలవలి వేణుగోపాల్‌ను అభినందించిన సీఎం

బద్వేలు, జనవరి 4 : సంచారజాతులు బీసీ, ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలోకి తీసుకుపోయి వారిలో చైతన్యాన్ని నింపిన నియోజకవర్గ టీడీపీనేత కొలవలి వేణుగోపాల్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అభినందించారు. పులివెందులో జరిగిన జన్మభూమి బహిరంగ సభలో జిల్లా ఇన్‌చార్జి మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, బద్వేలు ఎమ్మెల్యే జయరాములు ఆధ్వర్యంలో ఆయన సీఎంకు చిత్రపటాన్ని అందజేశారు.

రైతు సదస్సును జయప్రదం చేయండి

బద్వేలు, జనవరి 4 : బిజివేముల వీరారెడ్డి వ్యవసాయ కళాశాలను స్థాపించి సంవత్సరకాలం అయిన సందర్భంగా ఈనెల 6వ తేదీ రైతు సదస్సును నిర్వహిస్తున్నామని, ఈసదస్సులో రైతులు, విద్యార్థులు పాల్గొని జయప్రదం చేయాలని కళాశాల అసోసియేట్ డీన్ గిడ్డారెడ్డి అన్నారు. గురువారం పట్టణంలోని బిజివేముల వీరారెడ్డి వ్యవసాయ కళాశాలలో విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ కళాశాల ముఖ్యఉద్దేశం వ్యవసాయపట్టభద్రులను తయారుచేసి రైతులకు వ్యవసాయంపై అవగాహన కల్పించడమే ధ్యేయమన్నారు.

ప్రజల సంక్షేమమే టీడీపీ లక్ష్యం... ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే జయరాములు



చంద్రన్న కానుకలను అందజేస్తున్న ఎమ్మెల్యే

అట్లూరు, జనవరి 4 : రాష్ట్రంలోని ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించడమే టీడీపీ లక్ష్యమని ఎమ్మెల్యే జయరాములు పేర్కొన్నారు. గురువారం జన్మభూమి కార్యక్రమంలో భాగంగా మాడపూరు గ్రామ పంచాయితీలో 5వ విడత జన్మభూమి - మాఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడం టీడీపీ లక్ష్యమన్నారు. రాష్ట్రంలోని ప్రతి కుటుంబాన్ని, గ్రామాన్ని అభివృద్ధి పరిచేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు అహర్నిశలు కృషి చేస్తున్నారన్నారు. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు రూ. 5కోట్లు పెంచిన ఘనత చంద్రబాబునాయుడుదే అన్నారు. రాష్ట్రంలోని ప్రజలు పండుగలను సంతోషంగా జరుపుకోవాలనే ఉద్దేశ్యంతో చంద్రన్నకానుకలను అందిస్తున్నారన్నారు. ప్రతి రైతుకూ సాగునీరు అందించాలనే లక్ష్యంతో ప్రాజెక్టుల నిర్మాణానికి నీరు విడుదల చేయడం జరుగుతుందన్నారు. స్పెషల్ ఆఫీసర్ రాజశేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ రెడ్డెయ్య నాయుడు, తహసీల్దార్ రాంభూపాల్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ రవితేజ, పశువైద్యాధికారి మాధవరెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సుగుణ, సర్పంచ్ ఎల్లయ్య, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రతి పేదవాడికి న్యాయం

కాశినాయన, జనవరి 4 : టీడీపీ ప్రభుత్వ పాలనలో ప్రతి పేదవాడికి న్యాయం జరుగుతుందని ఎమ్మెల్యే జయరాములు పేర్కొన్నారు. గురువారం కాశినాయన మండలంలోని ఆకులనారాయణపల్లెలో నిర్వహించిన జన్మభూమి-మాఊరు కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. స్థానిక సర్పంచ్ నరసింహులు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు నిర్వహించిన ఆటల పోటీలను ఆయన తిలకించారు. గురువారం నాటి ఆకులనారాయణపల్లె, కోడిగుడ్లపాడు గ్రామాల్లో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో సర్పంచ్ పోరుమామిళ్ల పెద్ద ఓబయ్య, ఎంపీడీఓ సృజన్ కుమార్, తహసీల్దార్ రాజేష్ ఉదయ్‌సంతోష్, ఎంఈఓ బాలఓబయ్య, ఆర్‌డబ్ల్యూఎస్ఏఈ అల్లాబకాష్, టీడీపీ నాయకులు నరసిరెడ్డి, పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సీఎం సానుకూల స్పందన

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 4 : రజకులను ఎస్సీ జాబితాలో చేర్చడానికి సీఎం చంద్రబాబునాయుడు సానుకూలంగా ఉన్నారని ప్రొద్దుటూరు రజక సంఘాల ఐక్యవేదిక అధ్యక్షుడు పి.గంగాధర్ పేర్కొన్నారు. బుధవరం పులివెందులలో జరిగిన జన్మభూమి-మావూరు సభల్లో పాల్గొన్న ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసి రజకులను ఎస్సీ జాబితాలో చేర్చాలని వినతి పత్రం ఇచ్చామన్నారు. వచ్చే అసెంబ్లీ సమవేశాల్లో బిల్లు పెట్టి కేంద్రానికి పంపమని కోరగా సీఎం సనుకూలంగా స్పందించారన్నరు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసులు, చెంద్రాయుడు, వెంకటరమణ, సుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

ఉచిత గృహాలు ఎక్కడ నిర్మించారు ?

- జన్మభూమిలో వైసీపీ నేతల నిలదీత
- అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యం
- మంత్రి ఆదినారాయణరెడ్డి


మంత్రి ఆది, వరదలతో మాట్లాడుతున్న వైసీపీ నేతలు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 4 : టీడీపీ ఎన్నికల మేనిఫెస్టోలో మూడు సెంట్ల స్థలంలో ఉచితంగా ఇళ్లు నిర్మించి ఇస్తామని ఇచ్చిన హామీ మేరకు ఉచిత గృహాలు ఎక్కడ నిర్మించారో తెలపాలని వైసీపీ నేతలు మురళీధర్‌రెడ్డి, బంగారురెడ్డి, షేక్షావలిలు జన్మభూమి సభలో నిలదీశారు. గురువారం 11వ వార్డు కాన్పుల ఆస్పత్రిలో జరిగిన జన్మభూమి సభలో మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతుండగా వైసీపీ నేతలు ఇళ్లు మంజూరు కాని లబ్ధిదారులతో మంత్రిని ప్రశ్నించారు. దీంతో మంత్రి ఆదినారాయణరెడ్డి, మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డిలు మాట్లాడుతూ మూడు సెంట్ల స్థలంలో ఉచితంగా ఇళ్లు నిర్మిస్తామని మేనిఫెస్టోలో చెప్పారని ఆరోపించటం కాదని, చూపించాలన్నారు. దీంతో మంత్రి హౌసింగ్ పి.డి.రాజశేఖర్‌తో గృహ నిర్మాణ పథకం గురించి వివరిస్తుండగా వైసీపీ నేతలు వాదనకు దిగడంతో మంత్రి ఆది అభివృద్ధిని అడ్డుకోవడమే వైసీపీ లక్ష్యమని నీళ్లలో కాళ్లు అద్దే రకమని మీ వల్ల ఏం కాదన్నారు. దీంతో పోలీసులు రంగప్రవేశం చేసి వైసీపీ నేతలను వేదిక వద్ద నుంచి బయటికి తరలించారు.



కుట్టు శిక్షణతో ఉజ్వల భవిష్యత్తు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 4: కుట్టుశిక్షణ ద్వారా టైలరింగ్ వృత్తిలో భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని మంత్రి ఆదినారాయణ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కాపు కార్పొరేషన్ ద్వారా మంజూరైన 40 కుట్టుమిషన్లను శిక్షణ పొందిన మహిళలకు ఉచితంగా అందజేశారు. కాపుల సంక్షేమం కోసం ప్రభుత్వం కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణాలందించడమే కాకుండా శిక్షణ ఉపాధి కల్పనను అందిస్తున్నదని మంత్రి ఆదినారాయణ తెలిపారు. కార్యక్రమంలో కాపు కార్పొరేషన్ స్టీరింగ్ కమిటీ సభ్యులు అల్లం చంద్రశేఖర్, మాజీ ఎమ్మెల్యే వరదరాజులరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఆసం రఘురామిరెడ్డి, హజ్ కమిటీ చైర్మన్ అహ్మద్ హుస్సేన్, కౌన్సిలర్ ఘంటశాల సావిత్రమ్మ, బలిజ సంఘం నేతలు గుమ్మటమయ్య, మంచిరాజా, కోనేటి కన్న, ఘంటశాల అనిల్, చైతన్యలు పాల్గొన్నారు.



ఏపీకి సమర్థుడైన సీఎం నారా చంద్రబాబు

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 4: విభజన కష్టాల నుంచి ఆంధ్రప్రదేశ్‌ను స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేయగల సమర్థుడైన సీఎం చంద్రబాబు ఒక్కరేనని రాష్ట్ర హజ్ కమిటీ చైర్మన్, జన్మభూమి రాష్ట్ర పరిశీలకుడు అహ్మద్‌హుస్సేన్ పేర్కొన్నారు. గురువారం మధ్యాహ్నం 12వ వార్డులో మాజీ ఇన్‌ఛార్జి చైర్మన్, వార్డు కౌన్సిలర్ వి.ఎస్.ముక్తియార్ ఆధ్వర్యంలో జన్మభూమి-మావూరు సభ జరిగింది. ఈ సభలో అహ్మద్‌హుస్సేన్ మాట్లాడుతూ అన్ని వర్గాల సంక్షేమానికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి వారిని అభివృద్ధికిలోకి తీసుకు వస్తున్నారన్నారు. రాష్ట్ర పౌరసరఫరాల చైర్మన్ లింగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ నియోజకవర్గంలో మంజూరుకాని విధంగా రేషన్‌కార్డులు ప్రొద్దుటూరుకు మంజూరు చేయించామన్నారు. చైర్మన్ ఆసం రఘు మాట్లాడుతూ వచ్చే ఏడాదికి పట్టణంలో 24 గంటలు తాగునీరు, ఇంటింటికి కుళాయిలు అందిస్తామన్నారు. ఈ సందర్భంగా చంద్రన్న సంక్రాంతి కానుక పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ పట్టణ అధ్యక్షుడు ఇ.వి.సుధాకర్‌రెడ్డి, మాజీ చైర్మన్ గురివిరెడ్డి, కౌన్సిలర్లు బాబయ్య, రాందాసు, అంజి, ఖలీల్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రక్తదానంతో ఆరోగ్యం



రక్తదానం చేస్తున్న ఎన్ఎస్ఎస్ యూనిట్ విద్యార్థి

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 4: రక్తదానంతో ఆరోగ్యంగా ఉండవచ్చని ఎస్వీ డిగ్రీ, పీజీ కళాశాల ప్రిన్సిపాల్ ఎ.హరినారాయణ పేర్కొన్నారు. గురువారం కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ సంస్కృతి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కళాశాలలో మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ రక్తదానంపై అపోహలు విడనాడి రక్తదానం చేసి ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడాలన్నారు. సంస్కృతి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు ఒంటేరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ రక్తదానం వల్ల ఎటువంటి నష్టం లేదని, 120 రోజుల్లో కొత్త రక్తం వస్తుందన్నారు. మూడు నెలలకొకసారి రక్తదానం చేయవచ్చన్నారు. ఆర్‌సీపీఈ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.గోపాల్‌రెడ్డి మాట్లాడుతూ అన్ని దానాల కన్నా రక్తదానం మిన్న అని, ఎక్కువసార్లు రక్తదానం చేసినవారే రాయల్ హీరోలన్నారు. అనంతరం డాక్టర్ వరుణ్‌కుమార్‌రెడ్డి, జిల్లా ప్రభుత్వాసుపత్రి రక్తనిధి కేంద్రం డాక్టర్ కవిత మాట్లాడారు. మొదట అంధులకు బ్రెయిలి లిపిని కనుగొన్న లూయి బ్రెయిల్ 209వ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వెంకటేశ్వరరెడ్డి, రామమోహన్, ఇన్‌ఛార్జి ప్రిన్సిపాల్ శ్రీకాంత్‌రెడ్డి, అధ్యాపకులు, శ్రీనివాస ఫార్మసి కళాశాల విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం


దీక్షను విరమింపచేసిన ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి

ఉద్యమంతోనే చేనేత పించన్ల పంపిణీ : ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు అర్బన్, జనవరి 4 : ఉద్యమం ద్వారానే చేనేత పించన్ల పంపిణీ జరిగిందని, వరదరాజులరెడ్డి అడ్డుకున్నా గాంధీ చూపిన బాటలో చేనేత పించన్లు సాధించుకున్నామని ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయం ఎదుట ఏడు రోజులుగా నిరాహార దీక్షలు చేస్తున్న చేనేతల దీక్షలను ఎమ్మెల్యే విరమింపచేశారు. ఈ సందర్భంగా ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ చేనేతల మీద టీడీపీ ప్రభుత్వానికి ఎంత ప్రేమ ఉందో ఈ నెల రోజుల్లో చేనేతలు బాగా గమనించారన్నారు. 77 మంది చేనేత కార్మికులకు సంక్రాంతికి బట్టలు పంపిణీ చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మురళీధర్‌రెడ్డి, చిప్పగిరి ప్రసాద్, బంగారురెడ్డి, పోసా భాస్కర్, బలిమిడి చిన్నరాజు, నాగభూషణం, షేక్షావలి, కౌన్సిలర్లు శివకుమార్‌యాదవ్, టప్పా గైబూసా పాల్గొన్నారు. సందర్భంగా ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్‌రెడ్డిని 77 మంది చేనేత కార్మికులు శాలువా కప్పి సన్మానించారు. ఎట్టకేలకు నెల రోజులుగా చేనేతలు చేస్తున్న ఆందోళనకు పించన్ల పంపిణీతో తెరపడింది.

వైద్యశిబిరాన్ని సందర్శించిన మంత్రి ఆది


మందుల గురించి ఆరా తీస్తున్న మంత్రి

ప్రొద్దుటూరు క్రైం, జనవరి 4 : జన్మభూమి మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం స్థానిక శ్రీరాముల పేటలోని కాన్పులాసుపత్రిలో వైద్య ఆరోగ్యశాఖ వారు వైద్యశిబిరంతో పాటు ఆరోగ్య పథకాల ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సి.ఆదినారాయణరెడ్డి హాజరయ్యారు. కాగా సభ ముగిశాక అక్కడే ఏర్పాటు చేసి ఉన్న వైద్య శిబిరాన్ని మంత్రి పరిశీలించారు. రోగులకు అందిస్తున్న మందుల గురించి తెలుసుకున్నారు. మందుల కాలపరిమితిని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్యానికి ఎంతో ప్రాధాన్యతనిస్తోందని, ప్రభుత్వాసుపత్రుల్లో అన్నిరకాల జబ్బులకు పరీక్షలు, వైద్య పరికరాలు అందుబాటులో ఉన్నాయన్నారు. కార్పొరేట్ స్థాయికి ధీటుగా ప్రొద్దుటూరు జిల్లా ఆస్పత్రి ఉందని, పేదలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మంత్రి వెంట మున్సిపల్ చైర్మన్ అసం రఘురామిరెడ్డి, టీడీపీ నాయకులు ఈవీ సుధాకర్‌రెడ్డిలు ఉండగా, మంత్రికి వైద్యశిబిరం వివరాలను హెల్త్ ఎడ్యుకేటర్ వెంకటేశ్వర్లు, సిర్డ్ సొసైటీ అధ్యక్షుడు ఎంవీ సుబ్బారెడ్డి వివరించారు.

ఎంటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రొద్దుటూరు టౌన్, జనవరి 4: మున్సిపల్ టీచర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న గురవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎంటీఎఫ్ జిల్లా కన్వీనర్ రఫీవుద్దీన్, ప్రధాన కార్యదర్శి మురళీధర్‌రెడ్డి, కార్యదర్శి వీరశేఖరాచారి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మానసికోల్లాసానికి క్రీడలు ఎంతో అవసరం

రామాపురం, జనవరి 4 : హసనాపురం పంచాయతీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ప్రత్యేకాధికారి చంద్రశేఖర్‌రెడ్డి క్రీడలను ప్రారంభించారు. లక్కిరెడ్డిపల్లె మార్కెట్ కమిటీ చైర్మన్ రమేష్‌రెడ్డి, తాహసీల్దార్, సర్పంచ్, ఎంపీడీవో, ఎంఈవోలు కబడ్డీ ఆడారు.


కబడ్డీ ఆడుతున్న తాహసీల్దార్

ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలా చూడాలి

రాయచోటిటౌన్, జనవరి 4 : ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. గురువారం మునిసిపాలిటీలోని 9, 10, 11 వార్డులకు సంబంధించి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జన్మభూమి గ్రామ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. మునిసిపాలిటీ ప్రజలు చాలా సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు. వాటిని పరిష్కరించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు రాజకీయాలకు అతీతంగా అందాలన్నారు. మాజీ ఎమ్మెల్యే రమేష్‌రెడ్డి మాట్లాడుతూ.. తెలుగుదేశం ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు నెరవేర్చడమే కాకుండా.. అందరికీ పెన్షన్లు, రేషన్‌కార్డులు ఇచ్చిందన్నారు. ప్రాజెక్టు నిర్మాణం, మైనార్టీల సంక్షేమం కోసం పెద్ద ఎత్తున నిధులు కేటాయింపు చంద్రబాబు చేశాడన్నారు. పేదల సంతోషం కోసం చంద్రన్న సంకాంత్రి కానుక, క్రిస్మస్ కానుక, రంజాన్‌తోపాలు ఇచ్చాడన్నారు. సుగవాసి ప్రసాద్‌బాబు మాట్లాడుతూ.. తెలుగుదేశం హయాంలోనే మునిసిపాలిటీ అన్ని రంగాల్లోనూ అబివృద్ధి చెందిందన్నారు. అన్ని వార్డులకు సిమెంటు రోడ్లు, ప్రజలకు తాగునీటి సౌకర్యం, వీధిలైట్లు ఏర్పాటు చేయించినట్లు తెలిపారు. అర్హులందరికీ పెన్షన్లు, రేషన్‌కార్డులు, పక్కాగృహాలు ఇచ్చిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. కార్యక్రమంలో పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, అదికారులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం

గ్రామాల అబివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని మాజీ ఎమ్మెల్యే, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ రమేష్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని కస్పాలో సర్పంచ్ బసయ్య ఆధర్యంలో జన్మభూమి-మా ఊరు గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టీడీపీ హయాంలోనే గ్రామాలు అన్ని కోణాల్లో అభివృద్ధి చెందినట్లు తెలిపారు.

కార్యక్రమంలో డ్వామా పీడీ హరిహరన్, ప్రత్యేకాధికారి లక్ష్మికాంతమ్మ, ఏపీడీ రవికుమార్, మండల టీడీపీ అధ్యక్షుడు మురికినాటి వెంకటసుబ్బారెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి సైకం రమేష్‌రెడ్డి, జిల్లా కోశాధికారి సుబ్బయ్యనాయుడు, తాహసీల్దార్ మదుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



చంద్రన్న సంక్రాంతి కానుకను అందిస్తున్న రమేష్‌రెడ్డి, ప్రసాద్‌బాబు, పెమ్మాడపల్లె గ్రామ సభలో మాట్లాడుతున్న రమేష్‌రెడ్డి

పీఆర్‌సీ బకాయిలు విడుదల చేయాలి

లక్కిరెడ్డిపల్లె, జనవరి 4 : ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉద్యోగులకు రావాల్సిన పీఆర్‌సీ బకాయిలు అందే విధంగా రెండు విడతల డీఏలను వెంటనే ప్రకటించాలని పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండూరు శ్రీనివాసరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం లక్కిరెడ్డిపల్లె ప్రాథమిక పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతూ.. 2015 పీఆర్‌సీ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, అదే విధంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు రావాల్సిన రెండు విడతల డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. 2018 పీఆర్‌సీ కమిటీని వెంటనే ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అదే విధంగా సర్వీసు రూల్స్ అమలులో భాగంగా కొన్ని నెలలుగా పెడింగ్ లోఉన్న ప్రమోషన్ల ప్రక్రియలను ప్రారంభించాలని కోరారు. 2008 హామీ పత్ర ఉపాధ్యాయులకు, 398 వేతనంతో పని చేసిన వారికి ఇంక్రిమెంట్స్‌ను ఇవ్వాలన్నారు. అదే విధంగా అర్హత ఉన్న వారికి జేఎల్, డీఎల్, డైట్ లెక్చరర్స్‌గా ప్రమోషన్స్ ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నల్లపల్లి శ్రీనివాసులు, మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు టి. రవీంద్ర, హెచ్‌సి శ్రీనివాసులు, జిల్లా కౌన్సిలర్ సురేష్‌బాబు, జిల్లా ఉపాధ్యక్షుడు లక్ష్మీపతి, రామాంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసరాజు

చెంబు చచ్చింది.. ఆత్మగౌరవం బతికింది

గాలివీడు, జనవరి 4 : ప్రస్తుతం గ్రామాలలో ఎక్కడ చూసినా మరుగుదొడ్ల నిర్మాణాలు చేస్తుండడంతో బహిరంగ మలవిసర్జనకు స్వస్తి చెప్పడంతో చెంబు చచ్చి ఆత్మగౌరవం బతికిందని స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు రెడ్డెన్న తెలిపారు. ఐదో విడత జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో భాగంగా గురువారం ఉపాధ్యాయ బృందం, గ్రామస్థులతో కలిసి చెంబు శవయాత్రను నిర్వహించి చెంబును బహిరంగ మలవిసర్జన చేసే ప్రాంతంలో పాతిపెట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. స్వచ్ఛతే సేవ అనే నినాదంతో ప్రతి ఒక్కరూ బహిరంగ మలవిసర్జనను మానుకుని ఆత్మగౌరవాన్ని కాపాడుకోవడంలో భాగస్వాములు కావాలన్నారు. ఈ జన్మభూమి-మా ఊరు కార్యక్రమంలో విద్యార్థులకు కూడా వారివారి ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

టీకాలు వేయించాలి

కాశినాయన, జనవరి 4 : సీజనల్ వ్యాధులపై పాడి రైతులు అప్రమత్తంగా ఉండి ముందస్తుగా టీకాలు వేయించాల ని మండల పశువైద్యాధికారి డాక్టర్ వెం కటేశ్వర్లు పేర్కొన్నారు. గురువారం ఆకులనారాయణపలెలో ఉచిత పశువైద్యశిబిరాన్ని నిర్వహించారు.

సంక్షిప్తం

వృత్తినైపుణ్య కోర్సులతోనే ఉద్యోగావకాశాలు


విద్యార్థులకు సర్టిఫికెట్లను అందిస్తున్న సీఐ, ఎస్ఐలు

రాయచోటిటౌన్, జనవరి 4 : వృత్తినైపుణ్య కోర్సులతోనే ప్రభుత్వ, ప్రవేటు రంగాలలో మంచి ఉద్యోగవకాశాలు ఉన్నాయని రాయచోటి రూరల్ సీఐ నరసింహరాజు అన్నారు. స్థానిక శ్రీ దేవపట్ల హరినాధరెడ్డి డిగ్రీ కళాశాలలో ఏపీఎస్ ఎస్‌డీసీ ఆధ్వర్యంలో విద్యార్థులకు ట్యాలీ కోర్సు శిక్షణ ఇచ్చారు. ఆన్‌లైన్‌లో పరీక్షల అనంతరం విద్యార్థులకు సర్టిఫికేట్లను సీఐ, ఎస్ఐ రమేష్‌బాబు చేతుల మీదుగా అందజేశారు. అనంతరం విద్యార్థులకు వాళ్ళ సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్‌డీహెచ్ఆర్ డైరెక్టర్ రామసునీల్‌రెడ్డి, ప్రిన్సిపాల్ చెన్నక్రిష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన నిర్మూలిద్దాం

లక్కిరెడ్డిపల్లె, జనవరి 4 : బహిరంగంగా మలవిసర్జన చేయడాన్ని నిర్మూలించేందుకు అందరూ కలిసికట్టుగా ముందుకు రావాలని ఎంపీడీవో రవికుమార్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ సహదేవరెడ్డిలు పేర్కొన్నారు. గురువారం స్థానిక శ్రీ వెంకటేశ్వరా జూనియర్ కళాశాల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. స్థానిక కళాశాల నుంచి మూడు రోడ్ల వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ.. స్వచ్ఛభారత్ కాదు.. స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దడం.. విద్యార్థుల చేతుల్లో ఉందన్నారు. మరుగుదొడ్లు నిర్మించుకోవాలని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ రామమోహన్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

14 మంది జూదరల అరెస్టు

లక్కిరెడ్డిపల్లె, జనవరి 4 : మండలంలోని దిన్నెపాడు పంచాయతీలోని దూదేకులపల్లె సమీపంలో 14 మంది జూదం ఆడుతుండగా గురువారం వీరిని అరెస్టు చేసినట్లు ఎస్ఐ సురేష్‌రెడ్డి తెలిపారు. వీరి వద్ద నుంచి రూ. 11,800లు నగదు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. వీరిని కోర్టుకు హాజరుపర్చనున్నట్లు తెలిపారు.

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhra Jyothi

మీ ప్రాంతంలో ఉన్న సమస్యలు తెలపాలన్నా, ఇతరత్రా సమాచారం ఇవ్వాలన్నా 'ఆంధ్రజ్యోతి'ని ఈ క్రింది నెంబర్లలో సంప్రదించండి.

రాయచోటి	9985411187
రాయచోటి టౌన్	9441794427
రాయచోటిరూరల్	9676860131
సంబేపల్లె	9703163108
గాలివీడు	9441049010
చిన్నమండెం	8886297090
లక్కిరెడ్డిపల్లె	8897095884
రామాపురం	9441079032

భూముల విషయమై ఘర్షణ .. ఒకరికి గాయాలు

చిన్నమండెం జనవరి 4 : మండలంలోని చాకిబండ నల్లపురెడ్డిగారిపల్లెలో భూముల విషయమై దాయాదుల మధ్య జరిగిన ఘర్షణలో నల్లపురెడ్డి వెంకట్రామిరెడ్డి గాయపడ్డారు. చిన్నమండెం ఎస్ఐ సుధాకర్ కథనం మేరకు నల్లపురెడ్డిగారిపల్లెకు చెందిన వెంకట్రామిరెడ్డికి, వీరి దాయాది ఈశ్వరరెడ్డి కుటుంబాల మధ్య 1992 నుంచి ఆస్థి తగాదాలు ఉన్నాయి. ఈ విషయమై తరచూ గొడవలు పడటం గ్రామ పెద్దమనుషులు పంచాయతీలు చేసి సర్దిచెప్పడం జరుగుతుండేదన్నారు. గురువారం ఉదయం వెంకట్రామిరెడ్డి ఇతడి పొలంలోని వేప చెట్లను కొడుతుండుగా ఈశ్వరెడ్డి ఇతడి కుటంబ సభ్యులు అభ్యంతరం తెలిపారన్నారు. ఈవిసయమై వెంకట్రామిరెడ్డి తమ్ముడు మాపొలంలో చెట్లు మేము కొట్టుకుంటే మీకేమి అభ్యంతరం అని చెప్పడంతో ఇరువర్గాల మధ్య మాట మాట పెరిగి ఘర్షణ జరిగిందన్నారు. ఈ ఘర్షణలో ఈశ్వరరెడ్డి, తమ్ముడు చినపరెడ్డి, మరో తమ్ముడు సుబ్బారెడ్డిలు వెంకట్రామిరెడ్డిని పట్టుకోగా ఈశ్వరరెడ్డి భార్య అంజనమ్మ కొడవలితో దాడి చేసి తలపై నరికిందని తెలిపారు. ఈమేరకు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.


గాయపడ్డ వెంకట్రామిరెడ్డి

సినిమాగ్రేడ్

రాయచోటి

ప్రసాద్	: 2 కంట్రీస్
గౌతమ్	: హలో
సాయి	: ఎంసీఏ
సోనీరాజ్	: సప్తగిరి ఎల్ఎల్‌బీ

కడప నగరం

రాయలసీమ ప్రజలను మోసం చేస్తున్న పాలకులు

కడప, రవీంద్రనగర్ జనవరి 4 : కడప జిల్లాలో ఉక్కు పరిశ్రమను ఏర్పాటు చేయాలని ఆర్‌సీపీ ఆధ్వర్యంలో జరుగుతున్న ఉక్కు నిరాహార దీక్షలు గురువారం 182వ రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్షలను శ్రీహరి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ కరునాకర్ ప్రారంభిచి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో అదిత్య, శివ, సాయి, భాను, కిషోర్, తదితరులు పాల్గొన్నారు.



ప్రజా సమస్యల పరిష్కారానికే జన్మభూమి





ప్రతిజ్ఞ చేస్తున్న టీడీపీ నేతలు హరిప్రసాద్ తదితరులు, రేషన్‌కార్డులు అందజేస్తున్న గోవర్ధన్‌రెడ్డి, సీమంతం చేస్తున్న డిప్యూటీ కమిషనర్ సుశీల

కడప, ఎర్రముక్కపల్లె జనవరి 4: ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జన్మభూమి మా ఊరు కార్యక్రమం చేపట్టారని తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి బి.హరిప్రసాద్ పేర్కొన్నారు. కడప నగరం సంస్థ పరిధిలో గురువారం 3, 14, 23, 33, 43 డివిజన్లలో జన్మభూమి మా ఊరు కార్యక్రమం నిర్వహించారు. 23, 43 డివిజన్లలో జరిగిన జన్మభూమిలో ఆయన పాల్గొని ప్రసంగించారు. బడుగు, బలహీన వర్గాల ప్రజలకు సామాజిక న్యాయం చేయాలన్నదే చంద్రబాబు లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో 43వ డివిజన్ ఇన్‌చార్జ్ సజ్జిసాయిబాబా నాయకులు సుభాన్‌బాష, మల్లేష్, రవి, గోపిశెట్టినాగరాజు, శేఖర్, మార్కెట్‌యార్డ్ డైరెక్టర్ రెడ్డిప్రసాద్ పాల్గొన్నారు.

14వ డివిజన్‌లో ... కడప, నగరం 14వ డివిజన్‌లో రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్ రెడ్డి, కృష్ణమూర్తి జన్మభూమి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం రాష్ట్ర సభ్యుడు పీరయ్య, జయరామ్, కార్పొరేషన్ అధికారులు సుశీలమ్మ, విశ్వనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

33వ డివిజన్‌లో... ఈ డివిజన్‌లో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమంలో టీడీపీ నేత దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఆయన ప్రసంగిస్తూ ఎన్నికల వాగ్దానాల్లో ఇచ్చిన ప్రతి హామీని ముఖ్యమంత్రి నెరవేర్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్‌ఆర్‌సీపీ ఇన్‌చార్జ్ పవర్ అల్తాఫ్, టీడీపీ నగర అధ్యక్షుడు జిలానీ బాష, టీపీవో ఆసీఫ్ పాల్గొన్నారు.

సామూహిక సీమంతం... సామూహిక సీమంతంలో భాగంగా 14వ డివిజన్‌లో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో సామూహిక సీమంతం నిర్వహించారు. డిప్యూటీ కమిషనర్ సుశీల, బాలింతలు , గర్భిణులను పౌష్టిక ఆహారం ఇచ్చారు.

సంక్షిప్తం

రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

కడప, రవీంద్రనగర్ జనవరి 4 : నేడు దేశంలో జరుగుతున్న దళితులపై దాడులను అరికట్టాలని డిమాండ్‌తో డీహెచ్‌పీఎస్ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో 6వ తేదీ రాష్ట్ర సదస్సును జయప్రదం చేయాలని దళితుల పౌర సమాజం ప్రగతిశీల శక్తులు పెద్ద ఎత్తున ఈ సదస్సులో పాల్గొనాలని డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె.మునెయ్య, సీనియర్ నాయకుడు ఓబులయ్య పిలుపునిచ్చారు. గురువారం డీహెచ్‌పీఎస కార్యాలయంలో రాష్ట్ర సదస్సు కరపత్రం విడుదల చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వినోద్ కిరణ్, ప్రవీణ్, మనోహర్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాన్ని విడుదల చేస్తున్న నేతలు

ఆర్థికసాయం



చెక్‌ను అందిస్తున్న సీపీఐ నాయకుడు జి.ఈశ్వరయ్య

కడప, రవీంద్రనగర్ జనవరి 4 : కామ్రేడ్ దుంపల ఆదిలక్ష్మమ్మ 2వ వర్థంతి సందర్భంగా జిల్లా సీనియర్ సీపీఐ నేత అబ్దుల్ ఖాదర్, వైద్యఖర్చుల నిమిత్తం 15 వేల నగదు ఆర్థిక సహకారం అందించడం అభినందనీయమని సీపీఐ జిల్లా కార్యదర్శి జి.ఈశ్వరయ్య పేర్కొన్నారు. గురువారం స్థానిక హోచ్‌మెన్ భవన్లఓ పార్టీ ఈనియర్ నాయకులు కామ్రేడ్ దుంపల ఆదిలక్ష్మమ్మ 2వ వర్థంతి సందర్భంగా అమె చిత్రపటానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ సీపీఐ ఉద్యమంలో పని చేసి అమరులైన కామ్రేడ్ బాలిరెడ్డి , ఆదిలక్ష్మమ్మ వర్ధంతుల సందర్భంగా వారి కుమారులు దుంపల రమేష్‌రెడ్డి, దుంపల నాగార్జునరెడ్డి పలుసేవా కార్యక్రమాలు నిర్వహించడం మంచి శుభపరిణామామన్నారు. ఏళ్ళు తరబడి కమ్యూనిస్టు ఉద్యమాలలో పని చేసిన అబ్దుల్‌ఖాదర్‌కు వైద్యం ఖర్చుల కోసం 15 వేల ఆర్థిక సహాయం అందించారు. వివిధ సందర్భాలలో అనేక మందికి వివిధ రూపాలలో సీపీఐ తరపున సహకారం అందిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దుంపల నాగార్జునరెడ్డి, రాము, టక్కోలి రమేష్‌రెడ్డి, వెంకటశివ, అంకుశం పాల్గొన్నారు.

ఘనంగా లూయీ బ్రెయిలీ జయంతి వేడుకలు

కడప, రవీంద్రనగర్ జనవరి 4 : లూయీ బ్రెయిలీ జయంతి సందర్భంగా ప్రపంచ బ్రెయలీ డేని పురస్కరించుకొని గురువారం ప్రభుత్వం అంధుల ఉన్నత పాఠశాల శంకరాపురంలోని ఆర్తి విజయ్ ఫౌండేషన్ ట్రస్టు వారి ఆధ్వర్యంలో ఉమెన్స్ ఎడ్యుకేషన్ ప్రాజెక్టు తరపున ఆర్తి ఇంగ్లీష్‌మీడియం స్కూల్ పిల్లలు అంధుల విద్యాబ్యాసం ఎలా చేస్తారు , క్రీడలు ఎలా ఆడుతారు అని వారి గురించి తెలుసుకోవడం జరిగింది. విద్యార్థులు లూయి బ్రెయిలీ జీవితం గురించి బ్రెయిలీ లిపి తయారు చేయడంలో బ్రెయిలీ కృషి గురించి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్తి స్కూల్ ప్రిన్సిపాల్ నర్సినాగయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



అంధుల వివరాలు తెలుసుకుంటున్న విద్యార్థులు

అంధుల అరాధ్య దైవం బ్రెయిలీ

కడప మారుతీనగర్, జనవరి 4 : అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ అని ఆంధ్రప్రదేశ్ వికలాంగుల హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కోడూరు వెంకటరామిరెడ్డి కొనియాడారు. లూయీ బ్రెయిలీ జయంతిని పురస్కరించుకుని సమితి ఆధ్వర్యంలో గురువారం స్థానిక శంకరాపురం అంధుల పాఠశాలలోని లూయీ బ్రెయిలీ విగ్రహానికి ఆయన పూలమాల వేసి ఘన నివాళి అర్పించి మాట్లాడారు. కార్యక్రమంలో సమితి జిల్లా అధ్యక్షుడు చిన్న సుబ్బయ్య, ప్రధాన కార్యదర్శి బీఎన్‌బాబు, సలహాదారుడు ప్రభుదేవా, నాయకులు వీరారెడ్డి, చెంద్రాయుడు, అంధుల నాయకులు పాల్గొన్నారు.

లూయీ బ్రెయిలీ మహనీయుడు

కడప, ఎర్రముక్కపల్లె జనవరి 4 : అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ మహనీయుడని తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకుడు 37వ డివిజన్ కార్పొరేటర్ సంఘం జాకీరుద్దీన్ కొనియాడారు. గురువారం బ్రెయిలీ జయంతి వేడుకలు అగాడి వీధిలోని ఆంధ్రప్రదేశ్ వలంటరీ ఆర్గనైజేషన్ ఫర్ పీపుల్ రిలీఫ్ ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు ముఖ్య అతిధిగా హాజరై చిత్రపటానికి పూల మాల వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ప్రతి సంవత్సరం లూయీబ్రెయిలీ జయంతి రోజున నాలుగు ప్యాకెట్ల బియ్యం , రూ. 6 వేల నగదును సంస్థకు విరాళంగా ఇస్తుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రూప్ చైర్మన్ షేక్ నసీరుద్దీన్, ప్రధాన కార్యదర్శి ఎస్.కమాల్‌బాష, గోపాల్, కిషోర్, ఖాజావల్లి, వెంకటరెడ్డి, నాగార్జున, నాగయ్య, తదితరులు పాల్గొన్నారు.




అంధులకు బియ్యం పాకెట్లు, నగదును అందిస్తున్న సంఘం జాకీరుద్దీన్ , లూయీ బ్రెయిలీ విగ్రహానికి పూలమాల వేస్తున్న వెంకటరామిరెడ్డి

మైదుకూరు

నియోజకవర్గం

మైదుకూరు - దువ్వూరు - ఖాజీపేట

ముస్లిం మహిళలకు 100 కుట్టుమిషన్లు పంపిణీ

మైదుకూరు, జనవరి 4 : రాష్ట్ర మైనార్టీ ఆర్థిక సంస్థ ద్వారా మంజూరైన 100 కుట్టుమిషన్లను తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్ పంపిణీ చేశారు. పట్టణంలోని మహిళా శిక్షణా కేంద్రం ద్వారా మూడు నెలల పాటు శిక్షణ పొందిన మహిళలకు ఈ కుట్టుమిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీడీపీ రాష్ట్ర మైనార్టీ అధ్యక్షుడు అమీర్ బాషా మాట్లాడుతూ ముస్లి మైనార్టీలకు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందని తెలిపారు. ఉర్దూ అకాడమీ చైర్మన్ మహ్మద్ నౌమన్, నాయకులు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, మున్సిపల్ చైర్మన్ రంగసింహా పార్టీ నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



విజయకుమారికి
ఆర్థికసాయం చేస్తున్న పుట్టా

పుట్టా ఆర్థిక సాయం

దువ్వూరు, జనవరి 4 : మండల పరిధి లోని ఏకోపల్లెకు చెందిన మూరతోటి విజయకుమారి గత నాలుగు నెలలుగా తలలో రక్తం గడ్డకట్టంతో అనారోగ్యానికి గురైంది. సుమారు లక్షల రూపాయల్లో ఖర్చు చేసినా ఫలితం లేకపోయింది. కాళ్ళ, చేతులు పనిచేయకపోవడంతో మంచానికే పరిమితమైంది. గురువారం వెంకుపల్లెలో నిర్వహిస్తున్న జన్మభూమిలో విజయకుమారి దీనగాథ విన్న పుట్టా సుధాకర్‌యాదవ్ స్పందిస్తూ తక్షణమే రూ.10వేలు ఆర్థికసాయాన్ని అందజేశారు. విజయకుమారి తల్లిదండ్రులతో మాట్లాడుతూ మెరుగైన వైద్యం కోసం తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.



చంద్రన్న కానుకను అందిస్తున్న
డీ.ఈ.ఓ, తహసీల్దార్

చదువు విజ్ఞానాన్ని పెంపొందిస్తుంది

మైదుకూరు రూరల్, జనవరి 4 : విద్యార్థులకు చదువు విజ్ఞానంతో పాటు వివేకాన్ని కూడా అందిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారినీ శైలజ పేర్కోన్నారు.మండలంలో గురువారం మిట్టమానుపల్లె, ఢాంకాంన్‌పల్లెలలో జన్మభూమి కార్యక్రమం జరిగింది.డీ.ఆ.ఓ మిట్టమానుపల్లెలోని జన్మభూమి కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నందు చదువుకోవాలని సూచించారు.ప్రతి ఇంటికి మరుగుదొడ్డి కట్టించుకోవాలని తెలిపారు. తహ సీల్దార్ మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమంతో ప్రజలు ఆఫీసుల చుట్టు తిరగకుండా తమ ఇండ్ల వద్దనే సమస్యలకు పరిష్కారం చేసుకొనే అద్బుతమైన అవకాశమని తెలిపారు. కార్యక్రమంలో అన్ని శాఖలకు చెందిన అధికారులు,వీఆర్వోఓ దుర్గదేవి తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోండి... పుట్టా

మైదుకూరు, జనవరి 4 : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్ యాదవ్ పేర్కొన్నారు. 5వ విడత జన్మభూమి మా ఊరు కార్యక్రమాల్లో భాగంగా గురువారం పట్టణంలోని 9వ వార్డులోగల బాలజీనగర్‌లో వార్డు కౌన్సిలర్ సీఎన్ భారతీదేవి అధ్యక్షతన మున్సిపల్ కమిషనరు కేవి కృష్ణారెడ్డి గ్రామసభను నిర్వహించారు. గ్రామసభలో పుట్టా మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు మరెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమపథకాలు అందిస్తామని తెలిపారు. అనంతరం మంజూరైన కొత్త రేషన్‌కార్డులు, చంద్రన్న బీమా పత్రాలు, రైతులకు రుణమాఫీ పత్రాలను అందచేశారు. జన్మభూమి గ్రామ సభలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరం, అంగన్‌వాడీ కార్యకర్తల పోషక పదార్థాల స్టాల్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగసింహా, కమిషనరు కృష్ణారెడ్డి, వైస్ చైర్మన్ సొద్దల గుర్రప్ప, టీడీపీ రాష్ట్ర నేత రెడ్యం



మైదుకూరులో కొత్త రేషన్‌కార్డులను అందచేస్తున్న సుధాకర్‌యాదవ్

వెంకట సుబ్బారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బీపీ సుధాకర్‌రెడ్డి, జిల్లా గ్రంధాలయ సంస్థ డైరెక్టర్ ఏపీ రవీంద్ర, శ్రీలక్ష్మీ మాధవరాయ స్వామి ఆలయ చైర్మన్ ఆకుల కృష్ణయ్య, పార్టీ పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ గుండంరాజు సుబ్బయ్య, పార్టీ నాయకులు ఆర్.శ్రీనివాసులు, నాయబ్, ఎంఆర్‌ఎఫ్ సుబ్బయ్య, శాంతినగర్ ప్రసాద్, పసల సుందరం, పిచ్చపాటి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రెండు చోట్ల గ్రామసభలు : మున్సిపల్ పరిధిలోని మరో రెండు వార్డుల్లో అధికారులు జన్మభూమి మా ఊరు గ్రామసభలను నిర్వహించారు. స్థానిక శివునిమాన్యం వీధిలో 7వ వార్డు కౌన్సిలర్ ఎం.వెంకట సుబ్బన్న అధ్యక్షతన, అలాగే పాత సాయిబాబా దేవస్థానం వీధిలో 8వ వార్డు కౌన్సిలర్ రమాదేవి అధ్యక్షతన అధికారులు గ్రామసభలను నిర్వహించారు. ప్రజాసమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు.

ఎర్రచందనం అక్రమరవాణాను అరికట్టండి



అవగాహన కల్పిస్తున్న అధికారులు

మైదుకూరు రూరల్, జనవరి 4 : ప్రపంచంలోనే ఎక్కడా లభించని ఎర్రచందనం చెట్లు మన నల్లమల్ల అడువుల్లోనే లభించడం మన అదృష్టమని.. అలాంటి ఎర్రచందనం చెట్లని నరికి అక్రమరవాణాను చేయవద్దని టాస్క్‌ఫోర్స్ రేంజ్ అధికారి దుర్గారాం పేర్కొన్నారు. ఎర్రచందన అక్రమరవాణా నిరోధక తిరుపతి కార్యదళం ఆధ్వర్యంలో ఐజీ కాంతారావు ఆదేశాల మేరకు మండలంలోని ముద్దిరెడ్డిపల్లె సుగాలితాండాలో గురువారం ఎర్రచందనం అక్రమరవాణాపై అవగాహన సదస్సు, లఘుచిత్రాన్ని ప్రదర్శించారు. కార్యక్రమంలో టాస్కఫోర్స్ అధికారులు శ్రీనివాసరావు, పాపారావు, సుబ్రహణ్యం, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మరుగుదొడ్లపై విద్యార్థుల ర్యాలీ



ర్యాలీ చేస్తున్న విద్యార్థులు

చాపాడు, జనవరి 4: మండలంలోని చిన్నగురవలూరు, లక్ష్మిపేట గ్రామాల్లో ఉన్న శ్రీస్వామి వివేకానంద విద్యానికేతన్, జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల విద్యార్థులు ఆగ్రామాల్లో గురువారం మరుగుదొడ్లపై ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరు మరుగుదొడ్డి నిర్మించుకోవాలని వారు ప్రజల్లో చైతన్యం కల్పించారు. ప్రభుత్వం ఇచ్చే ఆర్థికసాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు సలహాలు ఇచ్చారు. వీధులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ర్యాలీలో కరస్పాండెంట్ నాగేశ్వరరెడ్డి, హెడ్మాస్టర్ నరహరిశర్మ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జన్మభూమిలో రసాభాస

చాపాడు, జనవరి 4 : మండల కేంద్రమైన చాపాడులో గురువారం జరిగిన జన్మభూమి కార్యక్రమం రసాభాసగా సాగింది. టీడీపీ, వైసీపీ నాయకులు వాగ్వాదానికి దిగారు. ఇళ్ల స్థలాలు, మరుగుదొడ్లు మంజూరు చేయాలని, మహిళలు అధికారులను నిలదీశారు. టీడీపీ నాయకులు అక్బర్‌వల్లి, వైసీపీకి చెందిన జడ్పీటీసీ బాలనరసింహారెడ్డి, ఉపమండలాధ్యక్షుడు సానా నరసింహారెడ్డి ఇళ్లస్థలాల విషయమై వాగ్వాదానికి దిగారు. జన్మభూమి కమిటీ సభ్యులు ఇళ్లస్థలాలు, పింఛన్లు మంజూరులో పక్షపాతంగా వ్యవహరిస్తున్నారని జడ్పీటీసీ ఆరోపించారు. దీంతో గ్రామసభ గందరగోళంగా తయారైంది. ఎవరు ఏమి మాట్లాడుతున్నారో అర్థంకాక ప్రజలు ఇబ్బంది పడ్డారు. పలుమార్లు అర్జీలు పెట్టుకున్నప్పటికీ గ్రీవెన్స్‌సెల్ దరఖాస్తులకు అధికారులు విలువ ఇవ్వడం లేదని మహిళలు వాపోయారు. మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీకాంత్‌రెడ్డి జోక్యం చేసుకుని సర్దుబాటు చేశారు. మడూరు గ్రామంలో జరిగిన గ్రామసభలో తహసీల్దారు పుల్లారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన చంద్రన్న బీమా, పసుపు,



వాగ్వాదం చేసుకుంటున్న
టీడీపీ, వైసీపీ నాయకులు

కుంకుమ, అభయహస్తం వంటి సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల నుంచి రేషన్‌కార్డులు, పింఛన్లు సబ్సిడీ రుణాల కోసం అర్జీలు వచ్చినట్లు ఎంపీడీవో చెప్పారు. మండల టీడీపీ నాయకుడు మడూరు పత్రాప్‌రెడ్డి, తహసీల్దారు పుల్లారెడ్డి సంక్రాంతి కానుకలను మహిళలకు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండలాధ్యక్షురాలు వెంకటలక్షుమ్మ, ఎంపీటీసీ భారతి, వెంకటసుబ్బయ్య, సర్పంచులు షేక్ ఫర్వీన్, ఈశ్వరమ్మ, టీడీపీ నాయకులు రామచంద్రారెడ్డి, వైసీపీ నాయకులు లక్షుమయ్య పాల్గొన్నారు.

ఏపీటీఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ



దువ్వూరు, జనవరి 4 : ఆంధ్రప్రదేశ్ టీచర్స్ ఫెడరేషన్ నూతన క్యాలెండర్‌ను మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం ఎంఈవో సుబ్బరాయుడు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల శాఖ ఆధ్వర్యంలో ఎమ్మార్సీ భవనంలో ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించే దిశగా ఏపీటీఎఫ్ విధులు నిర్వహిస్తుందన్నారు. అనంతరం ఉపాధ్యాయులకు నూతన క్యాలెండర్లను అంద జేశారు. ప్రతి ఉపాధ్యాయుడు సమాజంలో తమ కర్తవ్యాలను గుర్తించుకుని సామాజిక సేవకు తోడ్పాడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు సుబ్బారెడ్డి, ప్రధాన కార్యదర్శి సుబహాన్, జిల్లా ఉపాధ్యక్షుడు రమేష్‌రెడ్డి, ఖాదర్ బాష, పుల్లారెడ్డి, మధుసూదన్ పాల్గొన్నారు.

పులివెందులకు నీళ్ళిస్తుంటే... చంద్రబాబును లష్కర్ అంటావా..!

ఖాజీపేట, జనవరి 4 : నీతండ్రి, దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్‌రెడ్డి మీ సొంత నియోజకవర్గం పులివెందులకు సాగు నీరు ఇవ్వలేకపోయిన పరిస్థితుల్లో, తన సొంత నియోజకవర్గం కుప్పం కంటే ముందే పులివెందులకు నీరిస్తుంటే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడును కనీస గౌరవం లేకుండా లష్కర్ అంటావా.. అని వైయస్ జగన్‌పై టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. గురువారం ఖాజీపేటలో ఆయన పాత్రికేయులతో మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా, అభివృద్ధే అజెండాగా జన్మభూమి కార్యక్రమం జరుగుతుంటే వైయస్ రాజశేఖర్ రెడ్డి 85శాతం పనులు చేశారని ఎంపీ వైయస్ అవి

వైఎస్ జగన్‌పై ధ్వజమెత్తిన రెడ్యం

నాష్‌రెడ్డి గొప్పలు చెప్పడం, రాజకీయం చేయడం దారుణమన్నారు. చంద్రబాబు అభివృద్ధితో మీ కుటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారన్నారు. చిత్రావతి రిజర్వాయర్‌కు నీరిచ్చేందుకు అడ్డంకిగా ఉన్న గొడ్డమర్రి ఆనకట్ట పనులు సీబీఆర్ 5 లిఫ్టస్కీం అసంపూర్తి పనులు పూర్తిచేసేందుకు 3ఏళ్ళలో చంద్రబాబు ప్రభుత్వం 150 కోట్లు ఖర్చు చేసిందన్నారు. గండికోట ముంపువాసులకు ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద రైతాంగం పూర్తిస్థాయిలో సంతృప్తి చెందే విధంగా రూ.479 కోట్లు చెల్లించినందునే మొట్టమొదటసారిగా చిత్రావతి బాలెన్సింగ్ రిజర్వాయర్‌లో 5 టీఎంసీల నీటిని నిల్వచేసే పరిస్థితి వచ్చిందన్నారు. వైయస్ జగన్ వాస్తవాలు తెలుసుకోకుండా రైతాంగాన్ని తప్పుదారి పట్టించేందుకు చంద్రబాబు ప్రభుత్వం కేవలం రూ20 కోట్లు ఖర్చు చేసి ప్రచారం చేసుకుంటోందని విమర్శిస్తూ నీచరాజకీయం చేస్తున్నారన్నారు. సమావేశంలో టీడీపీ జిల్లా కార్యదర్శి బండి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శి వీయస్ జలీల్ అహ్మద్, నేతలు ముత్తూరు రఘురామిరెడ్డి, కమలాపురం ఫరూఖ్ అహ్మద్, ఇబ్రహీం, సారె పిచ్చినాయుడు, పూల రియాజ్ అహ్మద్, కమలాపురం గౌస్, గంగవరం కిషోర్ కుమార్ రెడ్డి, నంద్యాల సుబ్బయ్య యాదవ్, బొంగు శ్రీను, బచ్చల శ్రీను, తెల్లదాల వెంకటయ్య యాదవ్, కె.రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

నేడు సైకిల్ ర్యాలీ

మైదుకూరు, , జనవరి 4 : పర్యావరణ పరిరక్షణకై ఆంధ్రప్రదేశ్ ప్రత్యేక రక్షణ దళం ఆధ్వర్యంలో కర్నూలు జిల్లా చాగలమర్రిలో చేపట్టిన సైకిల్ ర్యాలీ శుక్రవారం మైదుకూరుకు చేరుకుంటుందని ఎయిర్‌ఫోర్టు సీఐ అశోక్‌కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జనరల్ డైరెక్టర్ మాదిరెడ్డి ప్రతాప్ ప్రారంభించిన ఈ సైకిల్ యాత్ర మైదుకూరు నుంచి కడప ఎయిర్‌పోర్టు వరకు జరుగుతుందని, ఏపీఎస్‌పీఎఫ్ కమాండర్ బీవి రామిరెడ్డితో పాటు ఇతర అధికారులు పాల్గొంటున్నారని, ఉత్సాహం ఉన్న యువతీ,యువకులు కూడా ఈ సైకిల్‌యాత్రలో పాల్గొనాలని కోరారు.

జమ్మలమడుగు

మహిళల ఆత్మగౌరవం కాపాడుదాం

మైలవరం, జనవరి 4 : గ్రామంలోని ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించి మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుదామని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయలు పరమేశ్వరయ్య, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం మైలవరం గ్రామ పురవీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఆర్‌పీలు రామకృష్ణ, నారాయణ, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



సంక్షిప్తం



ఓబులాపురం పాఠశాలకు ప్రొజెక్టర్ వితరణ

ముద్దనూరు, జనవరి 4: మండల పరిధిలోని ఓబులాపురం గ్రామ ప్రాథమిక పాఠశాలకు ఆ గ్రామ టీడీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, రవిచంద్రారెడ్డిలు విద్యార్థులకు అవసరమైన వీడియో ప్రొజెక్టర్, స్పీకర్లు వితరణ చేశారు. దాదాపు రూ.10వేల విలువ చేసే వీడియో ప్రొజెక్టర్, స్పీకర్లను ఎంపీడీఓ మనోహర్‌రాజు, ఎంఈఓ విజయభాస్కర్‌రెడ్డిల చేతుల మీదుగా ప్రధానోపాధ్యాయుడు శివనారాయణకు జన్మభూమి కార్యక్రమంలో అందజేశారు. ఇంకా మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని వారు తెలిపారు.



పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

జమ్మలమడుగు రూరల్, జనవరి 4: ప్రతి ఒక్కరూ ఇంటి పరిసరాలు, వంటగది వ్యాపార సముదాయాలు శుభ్రంగా పెట్టుకోవాలని చైర్‌పర్సన్ తులసి, కమిషనర్ లక్ష్మీరాజ్యం సూచించారు. గురువారం ఉదయం 10 గంటలకు జమ్మలమడుగు పాత బస్టాండు, గాంధీ విగ్రహం వద్ద వ్యర్థపదార్థాలు నింపే ప్లాస్టిక్ బకెట్లను ప్రదర్శనగా పెట్టారు. తడిచెత్త, పొడిచెత్త వేరువేరుగా ప్లాస్టిక్ బకెట్లను ఏర్పాటు చేసి వ్యాపార సముదాయ యజమానులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం జమ్మలమడుగులో పారిశుధ్య చర్యలు బాగున్నాయన్నారు. తమ సిబ్బంది అన్ని వీధుల్లో తిరుగుతూ ఎప్పటికప్పుడు వ్యర్థపదార్థాలను తొలగించి శుభ్రం చేస్తున్నారన్నారు. ఎక్కడైనా సమస్య ఉంటే తెలపాలన్నారు. ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజలు బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదన్నారు. అలా చేస్తే రోగాలు వస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, సీడీపీఓ ముంతాజ్, శానిటరీ ఇన్‌స్పెక్టర్ అంజాద్ బాష, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

గూడెం చెరువు జన్మభూమి రసాభాస

జమ్మలమడుగు రూరల్, జనవరి 4 : మండలంలోని గూడెం చెరువు గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఆవరణలో గురువారం ఏర్పాటు చేసిన 5వ విడత జన్మభూమి కార్యక్రమం రసాభాసగా సాగింది. ఈ కార్యక్రమం జమ్మలమడుగు ఎంపీడీవో నాగరాజు అధ్యక్షతన జరిగింది. ముందుగా అధికారులు రాష్ట్ర ప్రభుత్వం ముద్రించిన జన్మభూమి మార్గదర్శిని చదివి వినిపించారు. అనంతరం మండలస్థాయి అధికారులు ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు. అందులో భాగంగా స్థానికులు సర్పంచ్ సురేష్, అతని అనుచరులు గూడెం చెరువులో చెరువుకు సంబంధించిన పనులు తదితరవన్నీ వారే చేస్తున్నారని ఆరోపించారు. వెంటనే మాట మాట పెరిగి రసాభాసగా మారింది. వెంటనే అర్బన్ సీఐ ప్రవీణ్‌కుమార్, ఎస్‌ఐ హనుమంతు జన్మభూమి కార్యక్రమానికి చేరుకుని గ్రామస్థులకు సర్ధిచెప్పారు. అనంతరం ఆర్‌డబ్ల్యుఎస్ డీఈ సరస్వతి, ప్రత్యేక అధికారిణి విజయలక్ష్మి సమావేశంలో మాట్లాడారు. జమ్మలమడుగు నాగులకట్ట ప్రాంతంలో జన్మభూమి కార్యక్రమంలో ఉన్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి సమాచారం తెలుసుకుని నేరుగా గూడెం చెరువు జన్మభూమి కార్యక్రమం వద్దకు చేరుకున్నారు. రసాభాసకు సంబంధించిన సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అధికారులు అనవసరంగా స్థానికులకు ఇబ్బంది కలిగించరాదన్నారు. అనంతరం జన్మభూమి ర్యాలీలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండలస్థాయి అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



జన్మభూమి ర్యాలీలో పాల్గొన్న రామసుబ్బారెడ్డి


కత్తినరసింహారెడ్డికి వినతి పత్రం ఇస్తున్న ఉద్యోగులు

ఉద్యోగ భద్రత కల్పించాలి : ఎమ్మెల్సీ

మైలవరం, జనవరి 4: ఎన్నో సంవత్సరాలుగా అరకొర వేతనాలతో పనిచేస్తున్న ఒప్పంద ఉపాధ్యాయులకు ఉద్యోగ భద్రత కల్పించాలని శాసన మండలి సభ్యులు కత్తినరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం మైలవరంలోని ఏపీరెసిడెన్షియల్ పాఠశాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా శాసనమండలి సభ్యులు కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో కాంట్రాక్టు ఔట్‌సోర్సింగ్ విధానంలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ వారికి ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలన్నారు. తదితర సమస్యలపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి గురుకుమార్, రాష్ట్ర కౌన్సిలర్ రంగేశ్వరరెడ్డి, జిల్లా బాధ్యులు ప్రతాప్‌రెడ్డి, ప్రసాద్‌బాబు, తదితరులు పాల్గొన్నారు.

రేపు ఎస్‌పీఎఫ్ సైకిల్ ర్యాలీ

కడప ఎయిర్‌పోర్టు నుంచి కొండాపురం వరకు

ఎర్రగుంట్ల, జనవరి 4: ఎస్‌పీఎఫ్ డైరెక్టర్ జనరల్ మాదిరెడ్డి ప్రతాప్ ఐపీఎస్ ఆధ్వర్యంలో జనవరి 6వ తేది శనివారం కడప ఎయిర్‌పోర్టు నుంచి కొండాపురం వరకు సైకిల్‌ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తిరుపతి కమాండెంట్ వి.వి. రామిరెడ్డి, ఆర్టీపీపీ ఎస్‌పీఎఫ్ ఆర్‌ఐ డి.హుస్సేనయ్యలు తెలిపారు. చిన్నచిన్న అవసరాలకోసం సైకిల్‌ను వాడటం వల్ల కాలుష్యాన్ని నివారించేందుకు, సంపూర్ణ ఆరోగ్యం కోసం ఈ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డిసెంబర్ 27న ప్రారంభమైన ఈ ర్యాలీ జనవరి7న అనంతపురానికి చేరుకుంటుంది. సుమారు 1500 ఎస్.పి.ఎఫ్ సిబ్బంది వివిధ ప్రాంతాల్లో పాల్గొన్నారు. జిల్లాలోని ఆర్టీపీపీ నుంచి 70 ఎస్‌పీఎఫ్ సిబ్బందితో స్కూల్ విద్యార్థులు పాల్గొంటున్నారు. కార్యక్రమంలో ఏఎస్పీ, డీఎస్పీలు, కమాండెంట్ వీబీ రామిరెడ్డి, ఆర్టీపీపీ ఆర్‌ఐ హుస్సేనయ్యలు పాల్గొని ప్రారంభిస్తారన్నారు.

మా ఊరికి... ప్రభుత్వ పథకాలు ఇవ్వరా !

వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి


జన్మభూమిలో సమస్యలను వివరిస్తున్న వైసీపీ కన్వీనర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల, జనవరి 4: మా ఊరికి ప్రభుత్వ పథకాలు ఇవ్వరా.. జన్మభూమి ఇక ఎందుకని వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ సుధీర్‌రెడ్డి అధికారులను విమర్శించారు. గురువారం నిడుజువ్విలో జన్మభూమి మాఊరు కార్యక్రమం ఎంపీడీవో అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ నాలుగేళ్లుగా చంద్రబాబు పరిపాలన సాగుతోందని, ఇప్పటి వరకు ఒక్క ఇల్లు మంజూరు కాలేదన్నారు. ప్రతిపక్షం ఉండే గ్రామాలకు ప్రభుత్వ పథకాలు వర్తించవా అంటూ అధికారులపై ధ్వజమెత్తారు. స్పెషలాఫీసర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో కె.శివకుమారి, డిప్యూటీ తహసీల్దార్ అలీఖాన్‌లు సమాధానం చెబుతూ గ్రామానికి ఎన్టీఆర్ రూరల్ పథకం కింద 65 ఇళ్లు మంజూరయ్యాయని జూన్ నుంచి నిర్మాణం మొదలు పెట్టవచ్చన్నారు. అర్హులైన వారందరికి పింఛన్లు తప్పక ఇస్తామన్నారు.

● ఐసీడీఎస్ సూపర్‌వైజర్ కళావతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహారం ప్రదర్శన, వంటల పోటీలు అందరినీ ఆకట్టుకున్నాయి. స్పెషలాఫీసర్ మధుసూదన్‌రెడ్డి, ఎంపీడీవో శివకుమారి, డాక్టర్ సురేష్, కార్యదర్శి, ఏపీవో అపర్ణలు గర్భవతులకు సామూహిక సీమంతాలు సంప్రదాయ పద్ధతిలో నిర్వహించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి శ్రీధర్‌రెడ్డి, సీఐ శ్రీనివాసరెడ్డి, ఎస్‌ఐ వెంకటనాయుడు, ఏఎస్‌ఐ శ్రీనివాసులు, సిబ్బంది, ఇతర అధికారులు పాల్గొన్నారు.

సీపీఎస్ విధానం రద్దు చేయాలి

జమ్మలమడుగు రూరల్, జనవరి 4 : ఉద్యోగ ఉపాధ్యాయులకు పెన్షన్, సామాజిక భద్రత అని ఎన్నో పోరాటాలు చేసి సాధించుకున్న పెన్షన్ లేకుండా చేయడం దారుణమని ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం ఉదయం జమ్మలమడుగు పట్టణంలోని ఐటీఐ కళాశాల, జూనియర్ కళాశాల, వివేకానంద జూనియర్ కళాశాల, గర్ల్స్ హైస్కూలు తదితర చోట్ల సందర్శించి ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఈ సందర్భంగా జమ్మలమడుగు వివేకానంద జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానం తీసుకొచ్చి ఉద్యోగ, ఉపాధ్యాయులకు సామాజిక భద్రత కల్పించాలని కోరారు. ఇందుకోసం ఉద్యోగ ఉపాధ్యాయులు చేస్తున్న ప్రతి పోరాటానికి తాను మద్దతిస్తానన్నారు. అర్ధవేతన సెలవుపై మూడు రకాల ఉత్తర్వులు ఇవ్వడం అర్థ రహితమన్నారు. మే 2010 నుంచి పదవీ విరమణ పొందిన వారికి అర్ధవేతన సెలవు మంజూరు చేయాలని తెలిపారు. రూ.398తో పనిచేసి నోషనల్ ఇంక్రిమెంట్లకు పలుమార్లు మంత్రిని, అధికారులను కలవడం జరిగిందన్నారు. త్వరలో ఉత్తర్వులు రావచ్చని ఆశాభావం వ్యక్తం చేశారు. పాలిటెక్నిక్ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులకు ఏడవ వేతన స్కేలు జాప్యం లేకుండా చెల్లించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ రాష్ట్ర కార్యదర్శి గురుకుమార్, కౌన్సిలర్ రంగేశ్వర రెడ్డి, పార్థసారధి, సంజీవరాయుడు, శివారెడ్డి, శివకుమార్‌రెడ్డి, జనార్దన్‌రెడ్డి, ప్రతాప్‌బాబు, ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.


ఉపాధ్యాయులతో మాట్లాడుతున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి

స్వచ్ఛభారత్‌పై ర్యాలీ

లింగాల, జనవరి 4 : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు స్వచ్ఛభారత్‌పై ర్యాలీ నిర్వహించారు. కళాశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం, పోలీస్‌స్టేషన్, బస్టాండ్ వరకు ర్యాలీ సాగింది. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మురళీదేవి, రాజేశ్వరి, చంద్రశేఖర్‌రెడ్డి, రామమోహన్, సుబ్బారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



లింగాలలో ఏర్పడ్డ మానవహారం

సంక్షిప్తం



నిర్మాణంలో ఉన్న పంప్‌హౌస్

కొనసాగుతున్న ఎత్తిపోతల సంపు పనులు

లింగాల, జనవరి 4: లింగాల కుడికాల్వ ద్వారా పలు గ్రామాల చెరువులకు సరఫరాచేసే ఎత్తిపోతల పనులు సాగుతూనేఉన్నాయి. లింగాల చెరువుకు నీరందించేందుకు లోపట్నూతల సమీపంలో సంపు ఏర్పాటు చేశారు. అక్కడి నుంచి దాదాపు ఐదు కిలోమీటర్ల నుంచి లింగాల చెరువుకు నీటిని సరఫరా చేయాలి. ఐటీఐ కళాశాల వద్ద ఏర్పాటు చేసిన కాల్వ, 10 అడుగుల లోతు, 15 అడుగుల వెడల్పుతో చిన్నపాటి సంపును తయారుచేశారు. అయితే మోటార్లు ఏర్పాటు చేసుకునే పంప్‌హౌస్ ఇంకా నిర్మాణ దశలోనే ఉంది. రెండు మోటార్లతో లింగాల చెరువుకు నీటిని తరలించాలి. చెరువుకు వెళ్లే పైప్‌లైన్ పనులు అలాగే ఉన్నాయి. పనులు త్వరగా పూర్తిచేసి చెరువుకు నీటిని వదలాలని రైతులు కోరుతున్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు, విద్యార్థులు

ఓడీఎఫ్‌పై విద్యార్థుల ర్యాలీ

సింహాద్రిపురం, జనవరి 4: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛభారత్‌లో వ్యక్తిగత మరుగుదొడ్లపై శుక్రవారం అంకాళమ్మగూడూరులో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. జడ్పీ హైస్కూల్ నుంచి బయలుదేరి అంకాళమ్మగూడూరు పురవీధుల్లో విద్యార్థులు నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఢిల్లీషేట్ల చేతిలో మోసపోతున్న అరటి రైతులు

పులివెందుల టౌన్, జనవరి 4: అరటి రైతులను ఢిల్లీషేట్లు మోసగిస్తున్నారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి మల్లికార్జునయాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఢిల్లీలో ఒక రేటు ఉండగా ఇక్కడ తక్కువ రేటు చూపి ఇక్కడ కొందరి నేతల అండదండలు చూసుకుని వారికి కమీషన్ ఇస్తూ రైతులను మోసగిస్తున్నారన్నారు. వారిపై అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

చరిత్ర తిరగరాయబడుతుంది

» వ్యవస్థలో మార్పు రావాలి » సమస్యలను తీర్చేందుకే జన్మభూమి





జన్మభూమి సభలో మాట్లాడుతున్న సతీష్‌రెడ్డి, ఎర్రబొమ్మనపల్లెలో జన్మభూమి ప్రతిజ్ఞ చేస్తున్న దృశ్యం, మడూరు జన్మభూమిలో రుణమాఫీపై ఏఓను ప్రశ్నిస్తున్న ప్రజలు

పులివెందుల టౌన్, జనవరి 4: పులివెందుల చరిత్ర తిరగరాయబడుతుందని శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి అన్నారు. గురువారం 20వ వార్డులో జన్మభూమి సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు పులివెందులలో సాగు, తాగునీరు లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనేవారని, ప్రస్తుతం నీరు సంవృద్ధిగా చేరడంతో ఈ ప్రాంత చరిత్ర తిరగరాయబడుతుందన్నారు. అంతేకాకుండా రూ. 45కోట్లతో మున్సిపాలిటీ అభివృద్ధికి ముఖ్యమంత్రి నిధులు ఇచ్చారన్నారు. పూర్తిస్థాయిలో మీ సమస్యలను తెలుసుకునేందుకు ఈ జన్మభూమి ఏర్పాటు చేశారని, అన్ని శాఖల అధికారులు హాజరవుతారని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి మీకు క్షుణ్ణంగా వివరించారన్నారు. ఏ సమస్యకు ఎక్కడి వెళ్లాలో ఈ సభలో తెలియజేస్తారన్నారు. ముఖ్యంగా ఆరోగ్యం కాపాడుకోవాలని, ఆరోగ్యమే మహాభాగ్యమని, ప్రస్తుతం పులివెందుల ఏరియా ఆస్పత్రిలో ప్రసవాలు జరుగుతున్నాయని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో అన్ని వసతులు కల్పించామన్నారు. ప్రసవం అనంతరం బేబికిట్లను కూడా ఇస్తారన్నారు. తదనంతరం పౌష్టికాహారానికి రూ. 1000 డబ్బు కూడా అందిస్తారన్నారు. ప్రతి ఒక్కరికీ ఇళ్లు ఉండాలని, ఇళ్లు కూడా ప్రభుత్వం మంజూరు చేస్తోందని, కొత్త పింఛన్లు, కొత్త రేషన్‌కార్డులు కూడా చాలా మందికి మంజూరయ్యాయన్నారు. అనంతరం రేషన్‌కార్డులు, పింఛన్లు సతీష్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు. తహసీల్దార్ ఎల్వీ ప్రసాద్, పట్టణ అధ్యక్షుడు మహబూబ్ బాష, ఏరియా ఆస్పత్రి అభివృద్ధి కమిటీ ఛైర్మన్ హేమాద్రిరెడ్డి, నల్లగారి భాస్కర్‌రెడ్డి, పుచ్చాప్రసాదరెడ్డి, అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

లింగాలలో....

లింగాల, జనవరి 4: ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే జన్మభూమి-మాఊరు ప్రభుత్వం ప్రవేశపెట్టినట్లు మండల స్పెషలాఫీసర్ పురుషోత్తం తెలిపారు. గురువారం బోనాల, కర్ణపాపాయపల్లె గ్రామాల్లో కార్యక్రమం నిర్వహించారన్నారు. ఈ సందర్భంగా ముందుగా ఆయా గ్రామాల్లో ఈ కార్యక్రమంపై అధికారులు ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆయా గ్రామాల్లోని పాఠశాలల వద్ద నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు రేషన్‌కార్డులు, పింఛన్లు, పట్టాదారు పాసుబుక్కులకు అర్జీలు ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీడీఓ సురేంద్రనాథ్, తహసీల్దార్ ఖాసింఖాన్, ఉపాధి, వైద్యఆరోగ్య, విద్యుత్, ఐసీడీసీ, వ్యవసాయ, ఉద్యానవన తదిరత శాఖల అధికారులు పాల్గొన్నారు.

చక్రాయపేటలో...

చక్రాయపేట, జనవరి 4: జన్మభూమి కార్యక్రమంలో రైతులకు సంబంధించిన ఏ సమస్యనైనా తక్షణం పరిష్కరించేందుకు ఎంతో ఉపయోగపడుతోందని తహసీల్దార్ నాగేశ్వర్‌రావు, ఎంపీడీఓ విజయమ్మ తెలిపారు. గురువారం ఎర్రబొమ్మనపల్లె, కల్లూరుపల్లెలో జన్మభూమి-మాఊరు గ్రామసభలో వారు మాట్లాడుతూ మీ సమస్యలు మా దృష్టికి తీసుకొస్తే ఇక్కడికక్కడే పరిష్కరిస్తామని తెలిపారు. ముందుగా జన్మభూమిపై ర్యాలీ నిర్వహించారు. అనంతరం గ్రామసభలను నిర్వహించారు. పింఛన్లు, రేషన్‌కార్డులు, సంక్రాంతి కానుకలు పంపిణీ చేశారు. ఎంఈఓ రవీంద్రనాయక్, ఏఓ సంజీవరెడ్డి, అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

మడూరులో....

తొండూరు, జనవరి 4: మడూరు గ్రామంలో గురువారం జరిగిన జన్మభూమి - మాఊరు గ్రామసభను ఆ గ్రామ ప్రజలు అడ్డుకున్నారు. అధికారులను గ్రామసభ జరగనివ్వకుండా అడ్డుపడి మాకు పింఛన్లు, రేషన్‌కార్డులు, రుణమాఫీ, 2016కు సంబంధించిన శనగ పంటల బీమా, మరుగుదొడ్ల బిల్లులు తదితర పథకాలు అందలేదని అవి అందించిన తర్వాతే గ్రామసభలు జరపనిస్తామని అధికారులతో తేల్చిచెప్పారు. అధికారులు మీ సమస్యలు తీరుస్తామని అది అర్జీరూపంలో ఇవ్వాలని ప్రజలకు చెప్పగా ఇప్పటికి ఎన్నోమార్లు అర్జీలు ఇచ్చామని వాటిని ఇంత వరకు పరిష్కరించలేదనడంతో అధికారులు ఏమీ చెప్పలేక మిన్నకుండిపోయారు. చివరకు గ్రామసభను నిలిపివేసి అధికారులు వెనుదిరిగారు.

కృష్ణంగారిపల్లెలో...

కృష్ణంగారిపల్లెలో జన్మభూమి-మాఊరు గ్రామసభను ప్రారంభించే ముందు ప్రతిజ్ఞ చేయించి, ప్రభుత్వ సంక్షేమ పథకాల గురించి వివరించారు. ప్రభుత్వ పథకాలు ఎవరికైనా అందకుంటే అర్జీలు ఇవ్వాలని సూచించారు. అనంతరం ఆటల పోటీలు తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో వాచ్‌మెన్‌కు గాయాలు



చికిత్స పొందుతున్న పుష్పరాజ్, పరామర్శిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు

చక్రాయపేట, జనవరి 4: చక్రాయపేట విద్యుత్ సబ్‌స్టేషన్ వాచ్‌మెన్ పుష్పరాజ్ విద్యుదాఘాతానికి గురై తీవ్ర గాయాలయ్యాయి. పుష్పరాజ్ కొన్నేళ్లుగా విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడం, తదితర పనులను నేర్చుకున్నాడు. ఈ నేపథ్యంలో కొండావాండ్లపల్లెకు చెందిన ఓ రైతు కరెంటు లాగాలని పిలవడంతో అక్కడకు వెళ్లాడు. కానీ విద్యుత్ అధికారులకు, ఏఈకి, సబ్‌స్టేషన్‌లో పనిచేసే సిబ్బందికి గానీ తెలపకుండా వెళ్లడంతో విద్యుత్ సరఫరా నిలుపుదల చేయలేదు. అధికారులకు తెలియకుండా పోవడంతో ట్రాన్స్‌ఫార్మర్ ఎక్కి లైన్ బిగిస్తుండగా షాక్ కొట్టింది. దీంతో ఎడమచేయి పూర్తి కాలిపోయింది. కుడిచేయి కూడా సగభాగం కాలిపోయింది. పుష్పరాజ్‌ను తక్షణం వేంపల్లెకు తరలించి మెరుగైన చికిత్సకు కడపకు తరలించి అక్కడి నుంచి కర్నూలుకు తరలించినట్లు తెలిసింది.

సమస్యలు పరిష్కరించకపోతే జన్మభూమిని బహిష్కరిస్తాం



కార్డులను పంపిణీ చేస్తున్న స్పెషలాఫీసర్, ఎంపీడీఓ, సర్పంచు తదితరులు

వేంపల్లె, జనవరి 4: కొన్నేళ్లుగా గ్రామం నుంచి పొలాలకు వెళ్లే దారిలో గ్రావెల్ రోడ్డు ఏర్పాటుచేయాలని కోరుతున్నాం, అధికారులు పట్టించుకోవడం లేదంటూటి వెలమవారిపల్లె జన్మభూమి గ్రామసభలో రైతు రామచంద్రారెడ్డి అధికారులను ప్రశ్నించారు. సర్పంచు కలమల రహీం రైతుకు మద్దతుగా అధికారులను నిలదీశారు. గత జన్మభూమి సభల్లో బీసీలకు భూమి పట్టాలు ఇవ్వాలని కోరుతున్నా పట్టించుకోలేదు. వెంటనే సమస్యను పరిష్కరించకపోతే వచ్చే జన్మభూమిని అడ్డుకుంటాం, బహిష్కరిస్తామని సర్పంచు హెచ్చరించారు. వెలమవారిపల్లెలో గ్రామసభ జరిగింది. స్పెషలాఫీసర్ శ్రీనివాసులరెడ్డి, ఎంపీడీఓ వెంకటరమణయ్య ఆధ్వర్యంలో సమావేశం జరిగింది. స్కాలర్‌షిప్‌లు, రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఎంపీటీసీ సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

నాగూరులో...

మండలంలోని నాగూరులో తహసీల్దార్ ప్రభాకర్ ఆధ్వర్యంలో జన్మభూమి గ్రామసభ జరిగింది. చంద్రన్న సంక్రాంతి సరుకులను పంపిణీ చేశారు. పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఆర్ఐ తదితరులు పాల్గొన్నారు.

కడప నగరం


కేలండర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

యువత సమాజసేవలో భాగస్వాములు కావాలి

కడప, మారుతీనగర్, జనవరి 4: సమాజ సేవలో యువత భాగస్వాములు కావాలని ఉర్దూ అకాడమీ రాష్ట్ర చైర్మన్ నేమాన్ పేర్కొన్నారు. జనవికాస్ సేవా సమితి (జేవీఎస్ఎస్) అధ్యక్షులు ఎస్ఎండీ తాహీర్ రూపొందించిన కేలండర్‌ను గురువారం నేమాన్ ఆవిష్కరించారు. టీడీపీ రాష్ట్ర మైనార్టీ విభాగం అధ్యక్షుడు వీఎస్.అమీర్‌బాబు, టీడీపీ నాయకులు అన్సర్‌హుస్సేన్, నాసర్‌అలి, సుబ్బారాయుడు, సుబ్బలక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

7 నుంచి వైవీయూలో రీసెర్చ్ మెథడాలజీపై జాతీయ స్థాయి వర్క్‌షాపు

కడప వైవీయూ, జనవరి 4 : ఈ నెల 7 నుంచి 9 వరకు యోగివేమన విశ్వవిద్యాలయంలో రీసెర్చ్ మెథడాలజీ జాతీయ స్థాయి వర్క్‌షాపును సైకాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లాజర్ ఆధ్వర్యంలో జరగనుంది. పరిశోధకులకు మూడు రోజుల పాటు రీసెర్చ్‌పై మెలకువలను నిష్ణాతులచే అవగాహన కల్పించనున్నారు. ఈ వర్క్‌షాపులో ప్రధానంగా రీసెర్చ్ మెథడాలజీ ఎస్‌పీఎస్ఎస్, డేటా టైప్స్ రీసెర్చ్ డిజైన్, ఎడిటింగ్, ట్రాన్స్‌ఫర్మేషన్ డేటా అనాలసిస్, టి.టెస్ట్, అనోవ తదితర అంశాలపై పరిశోధకులకు క్షుణ్ణంగా వివరించి అవగాహన కల్పించనున్నారు. ఈ వర్క్‌షాపునకు కో-కన్వీనర్‌గా డాక్టర్ లలిత వ్యవహరించనున్నారు. జిల్లాలోని డిగ్రీ కాలేజీల అధ్యాపకులు, పరిశోధకులు పాల్గొనవచ్చు.

నేడు 113 గ్రామసభలు

కడప కలెక్టరేట్, జనవరి 4 : 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా శుక్రవారం జిల్లాలో 113 గ్రామసభలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ బాబురావునాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. జన్మభూమి - మావూరు కార్యక్రమంలో భాగంగా ఈ నెల 5న వివిధ మండలాల్లోని 86 గ్రామ పంచాయతీల్లో, అలాగే పట్టణ ప్రాంతాల్లోని 27 మున్సిపల్ వార్డుల్లో గ్రామసభలు ఉదయం 10గంటల నుంచి జరుగుతాయన్నారు. ప్రజలు గ్రామసభల్లో పాల్గొని తమ సమస్యలకు పరిష్కారం పొందాలని అన్నారు. జన్మభూమి గ్రామసభల్లో తమ సమస్యలపై అర్జీలు ఇచ్చేవారు సదరు అర్జీలో తమ ఆధార్ సంఖ్య, మొబైల్ నెంబరును తప్పకుండా రాయాలన్నారు.

పోలీస్ కార్యాలయం ఆవరణలో వ్యక్తి ఆత్మహత్యాయత్నం

కడప, క్రైం జనవరి 4 : జిల్లా పోలీస్ కార్యాలయం ఆవరణలో గురువారం సాయంత్రం ఓ వ్యక్తి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. అపస్మారక స్థితిలో ఉండడంతో పోలీసులు 108కు సమాచారం ఇచ్చి రిమ్స్‌కు తరలించారు. వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ వివరాల మేరకు బ్రహ్మంగారి మఠం మండలం డి.అగ్రహారం కొత్తపల్లె గ్రామానికి చెందిన కె.వెంకటరమణ, జీవనోపాధి కోసం గల్ఫ్‌కు వెళ్లాడు. తిరిగి ఇటీవల ఇండియాకు వచ్చాడు. భూమి విషయమై భార్య, భర్తల మధ్య మనస్పర్థలు ఉండేవి. గురువారం ఉదయం చెన్నైకు వెళుతున్నట్లు కుటుంబ సభ్యులకు చెప్పి కడపకు వచ్చాడని తెలిపారు. జిల్లా పోలీస్ కార్యాలయానికి వచ్చి ఖాళీగా ఉన్న ప్రదేశంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడినట్లు తెలిపారు. చికిత్స నిమిత్తం ఆయనను రిమ్స్‌కు తరలించి ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు వన్‌టౌన్ సీఐ సత్యనారాయణ తెలిపారు.

క్షయవ్యాధిని త్వరగా గుర్తిస్తే మృత్యువాత పడరు

జిల్లా క్షయ వ్యాధి నివారణాధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు

కడప, వినాయకనగర్ జనవరి 4 : క్షయవ్యాధిని ఎంత త్వరగా గుర్తిస్తే అంత మంచిదని తద్వారా మృత్యువాత పడే అవకాశాలుండవని జిల్లా క్షయ వ్యాధి నియంత్రణాధికారి డాక్టర్ మోక్షేశ్వరుడు తెలిపారు. గురువారం పాత రిమ్స్‌లో క్షయ ఉపకేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయ వ్యాధిని గుర్తించటంలో ఆలస్యం జరిగితే మరణం సంభవించే ప్రమాదం ఉందన్నారు. దేశంలో ప్రతి ఏటా 4.75 లక్షల మంది క్షయవ్యాధి బారిన పడి మృతిచెందుతున్నారని తెలిపారు. నేడు క్షయ వ్యాధికి మంచి మందులు వచ్చాయని రోగులు క్రమం తప్పకుండా మందులు వాడితే వ్యాధి పూర్తిగానయం అవుతుందన్నారు. జిల్లాలో మొత్తం 13 క్షయ ఉప కేంద్రాలున్నాయని, అందులో కడప రిమ్స్‌లో జిల్లా క్షయ నియంత్రణ కేంద్రంతో పాటు ఉప కేంద్రం కూడా ఉండేదని దీంతో చాలా మంది రోగులు కొత్త రిమ్స్‌కు వచ్చేందుకు చాలా కష్టపడేవారని, రోగుల కష్టాలను గుర్తించి వారికి సౌకర్యంగా పాత రిమ్స్‌లో క్షయ ఉపకేంద్రం ఏర్పాటు చేశామన్నారు. అనంతరం రోగులకు పండ్లు, బ్రెడ్, దుప్పట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎయిడ్స్ ప్రోగ్రాం అధికారి వి.భాస్కర్, జిల్లా క్షయవ్యాధి నియంత్రణ కోఆర్డినేటర్ డాక్టర్ నాగేంద్ర, జిల్లా దస్త్రావేజుల సంఘం నాయకులు వేణుగోపాల్‌రెడ్డి, మల్లేసు, తదితరులు పాల్గొన్నారు.


క్షయ వ్యాధి ఉపకేంద్రాన్ని ప్రారంభిస్తున్న జిల్లా క్షయ వ్యాధి నియంత్రణాధికారి

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్రగాయాలు

కడప, క్రైం జనవరి 4 : కడప నగరం ఇండస్ట్రియల్ ఎస్టేట్ సమీపంలోని బియ్యం గోడౌన్ వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో గుర్తు తెలియని వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. రోడ్డు పై తీవ్ర గాయాలతో ఉన్న ఆ వ్యక్తిని వైద్యం కోసం నారాయణ అనే ఆటో డ్రైవర్ ఆటోలో తీసుకొని రిమ్స్‌లో చేర్పించి రిమ్స్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. సీఐ పురుషోత్తం గాయపడ్డ వ్యక్తిని పరిశీలించారు. గాయపడ్డ వ్యక్తికి 50 సంవత్సరాల వయసు ఉంటుందని ప్రస్తుతం ఆయన కోమాలో ఉండడంతో పూర్తి వివరాలు తెలియలేదని సీఐ పేర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నామని తెలిపారు.

బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనే లక్ష్యం







మెయిన్ స్కూలు విద్యార్థుల ర్యాలీ , జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలలో..., చైతన్యవిద్యార్థుల ర్యాలీ

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 4 : బహిరంగ మలమూత్ర విసర్జన నిర్మూలనే ప్రభుత్వ లక్ష్యమని కడప ఉప విద్యాధికారి జిలానీబాష పేర్కొన్నారు. కడప నగరంలో జన్మభూమి - మావూరులో భాగంగా పాఠశాల విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి మరుగుదొడ్డి వివరాలను పిల్లలు సేకరించారు.

చెమ్ముమియ్యాపేటలో...

కడప నగరం చెమ్ముమియ్యాపేటలో జడ్పీ బాలికోన్నత పాఠశాల ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీని జిలానీబాష ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం సుశీలమ్మ, పీడీ విజయలక్ష్మి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మున్సిపల్ హైస్కూలు మెయిన్‌లో...

కడప మున్సిపల్ హైస్కూలు మెయిన్‌లో డీవైఈవో జిలానీబాష, ఎంఈవో పి.నారాయణ ర్యాలీని ప్రారంభించారు. ఎస్టీయూ నాయకులు ఇలియాస్‌బాష, పీఆర్టీయు తిరుపాల్, పీఈటీలు సాజిద్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

శ్రీచైతన్య పాఠశాల ఆధ్వర్యంలో...

కడప నగరం కో ఆపరేటివ్ కాలనీ శ్రీ చైతన్య పాఠశాల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించి స్వచ్ఛతపై స్థానిక ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీన్ మల్లికార్జున, ఇన్‌ఛార్జ్ శ్రవణ్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సెయింట్ జోసెఫ్ ఆధ్వర్యంలో...

కడప మరియాపురం సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాల విద్యార్థులు నిర్వహించిన ర్యాలీని కళాశాల ప్రిన్సిపల్ రజనీకాంత్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు అధ్యాపకులు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామింగ్ బాబు పాల్గొన్నారు.

పండ్రా కోటేశ్వరమ్మ కళాశాల విద్యార్థుల ర్యాలీ

కడప ఎర్రముక్కపల్లె, జనవరి 4 : 5వ విడత జన్మభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ పండ్రా కోటేశ్వరమ్మ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, విద్యార్థులు కళాశాల నుంచి దేవునికడప వరకు ర్యాలీ నిర్వహించారు. చేతులు శుభ్రపరుచుకుందాం, ఆరోగ్యాన్ని కాపాడుకుందాం, మరుగుదొడ్లు కట్టుకుందాం, ఆత్మగౌరవాన్ని కాపాడుకుందాం అని నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న పండ్రా కోటేశ్వరమ్మ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు

పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలి

జమ్మలమడుగు రూరల్, జనవరి 4: ప్రతిఒక్కరూ ఇంటి పరిసరాలు, వంటగది వ్యాపార సముదాయాలు శుభ్రంగా పెట్టుకోవాలని చైర్‌పర్సన్ తులసి, కమిషనర్ లక్ష్మీరాజ్యం సూచించారు. గురువారం ఉదయం 10 గంటలకు జమ్మలమడుగు పాత బస్టాండు, గాంధీ విగ్రహం వద్ద వ్యర్థపదార్థాలు నింపే ప్లాస్టిక్ బకెట్లను ప్రదర్శనగా పెట్టారు. ఎమ్మెల్సీ కత్తి నరసింహారెడ్డి మాట్లాడుతూ బహిరంగ మలమూత్ర విసర్జన చేయరాదన్నారు.

ప్రమాదవశాత్తు ట్రాక్టర్ బావిలో పడి యువకుడి మృతి

మైదుకూరు, జనవరి 4 : వ్యవసాయపనులు ముగించుకొని పొలంనుంచి వస్తుండగా జరిగిన ట్రాక్టరు ప్రమాదంలో తిప్పిరెడ్డిపల్లె దళితవాడకు చెందిన కైపు లక్షుమయ్య (22) మృతి చెందాడు. పొలం పనులు ముగించుకొని ట్రాక్టర్ డ్రైవర్ కాశీరావుతో కలసి తిప్పిరెడ్డిపల్లెకు లక్షుమయ్య వస్తుండగా రోడ్డు వారగా ఉన్న లోతట్టు ట్రాక్టర్‌తో సహా బావిలో పడ్డాడు. డ్రైవరు కాశీరావు రోడ్డుపైకి దూకాడు. లక్షుమయ్య బావిలో పడటంతో అక్కడిక్కడే మృతి చెందాడు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు.

సంక్షిప్తం


ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు

మరుగుదొడ్ల నిర్మాణంతోనే ఆరోగ్యం

ఖాజీపేట, జనవరి 4 : స్థానిక ఖాజీపేట ఆర్‌వీఎస్‌ఎస్‌వి జూనియర్ కళాశాల విద్యార్థులు జన్మభూమిలో భాగంగా సిద్ధాంతిపురం వరకు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. మరుగుదొడ్డి నిర్మించుకొని ఆరోగ్యంగా జీవించాలని నినాదాలు చేశారు. అనంతరం ఆ కళాశాల ప్రిన్సిపాల్ మదన్‌మోహన్ రెడ్డి, ఎయిడెడ్ ఎంప్లాయిస్ అసోషియేషన్ జిల్లా జాయింట్ సెక్రటరీ పి.వెంకటరెడ్డి గంగిరెడ్డిలు మాట్లాడుతూ బహిరంగ మల విసర్జన వల్ల అంటురోగాలు ప్రబలుతాయన్నారు. ఈవిషయం ప్రజలందరూ గ్రహించి వ్యక్తిగత మరుగుదొడ్లను నిర్మించుకొని స్వచ్ఛ మండలంగా తీర్చిదిద్దాలన్నారు.

కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యుడిగా రంగసింహా



మైదుకూరు, జనవరి 4 : రాష్ట్ర ప్రభుత్వం కాలుష్య నియంత్రణ బోర్డు సభ్యుడిగా మున్సిపల్ చైర్మన్ డాక్టర్ సీయన్ రంగసింహాను ప్రభుత్వం నియమించింది. బీఎస్‌ఎస్ ప్రసాద్ చైర్మన్‌గా రాష్ట్రవ్యాప్తంగా 17మందికి ఇందులో సభ్యులుగా స్థానం కల్పించింది. మున్సిపల్ చైర్మన్ రంగసింహా బోర్డు సభ్యులుగా నియామకం పొందారు. ఆయనను గురువారం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ పుట్టా సుధాకర్‌యాదవ్, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యవర్గ సభ్యుడు రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, స్థానిక నాయకులు పూలమాల వేసి సన్మానించారు. కాగా సభ్యులుగా నియమించినందుకు పుట్టా సుధాకర్‌యాదవ్‌కు రంగసింహా కృతజ్ఞతలు తెలిపారు.

గండికోటకు పూర్తిగా తగ్గిన ఇన్‌ఫ్లో

కొండాపురం, జనవరి 4: గండికోట ప్రాజెక్టుకు వచ్చే ఇన్‌ఫ్లో పూర్తిగా తగ్గింది. గురువారం ప్రాజెక్టుకు వచ్చే ఇన్‌ఫ్లో 100 క్యూసెక్కులు మాత్రమే ఉంది. అయితే సీబీఆర్‌కు 3మోటర్ల ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేస్తున్నారు.

తెదేపా ప్రభుత్వంలో ప్రతి ఒక్కరికి న్యాయం

దువ్వూరు, జనవరి 4: తెలుగుదేశం ప్రభుత్వంలో బడుగు, బలహీన వర్గాలు ప్రతి ఒక్కరికి సమాన న్యాయం జరుగుతుందని పౌరసరఫరాల శాఖ సంస్థ చైర్మన్ మల్లెల లింగారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వెంకుపల్లె గ్రామంలో నిర్వహిస్తున్న 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు రాష్ట్రం అప్పుల ఊబిలో ఉన్నా అభివృద్ధి దిశగా పయనిచేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారన్నారు. ం అర్హులైనవారికి సంక్షేమ పథకాలు అందిస్తూ పేదరికాన్ని నిర్మూలించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకుందన్నారు. అనంతరం మైదుకూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి పుట్టాసుధాకర్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రతి పేదప్రజలను అభివృద్ధి చేసే దిశగాసంక్షేమ పథకాలను రూపొందించారని, నియోజకవర్గ అభివృద్ధికి వందలాది కోట్లు నిధులు మంజూరు చేశారన్నారు. రాబోవు ఎన్నికల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు


చంద్రన్న కానుకలు పంపిణీ చేస్తున పౌరసరఫరాల శాఖ సంస్థ చైర్మన్ లింగారెడ్డి, పుట్టా

నాయుడు సంక్షేమ పథకాలతో ప్రభుత్వం 2019లో ఏర్పడడం ఖాయమన్నారు. అనంతరం చంద్రన్న సంక్రాంతి కానుకలను, వెలుగు సిబ్బంది ద్వారా స్కాలర్‌షిప్‌లు, వడ్డీలేని రాయితీ రుణాలను డ్వాక్రా సభ్యులకు పంపిణీ చేశారు. తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, మండల కన్వీనర్ గోపిరెడ్డి బాబు సభను ఉద్దేశించి మాట్లాడుతూ జన్మభూమి కార్యక్రమం ద్వారా ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు అధికారులు ప్రజల వద్దకే వస్తున్నారని, సభలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం గ్రామ మాజీ సర్పంచ్ పంగా సుబ్బరాయుడు, పుట్టా, లింగారెడ్డి, రెడ్యం వెంకటసుబ్బారెడ్డిలను దుశ్శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వెంకటేశ్వర్లు, ఎంపీడీవో ఎ.వి.రమణారెడ్డి, హౌసింగ్ డీఈ రామమోహన్, ఆయా మండల శాఖల అధికారులు, కేసీ కెనాల్ డిస్ట్రిబ్యూటరీ చైర్మన్ పి.వి.రమణయ్యనాయుడు, తెదేపా నాయకులు వెంకట్రావు, హుస్సేన్‌సాహెబ్, చంద్రశేఖర్‌రెడ్డి, పద్మనాభరెడ్డి, ప్రతాప్‌నాయుడు, అందె శ్రీనివాసులు, మంచాల రాజగోపాల్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పెద్దజొన్నవరంలో...

జన్మభూమి కార్యక్రమాన్ని పురష్కరించుకుని మండల పరిధిలోని పెద్దజొన్నవరం, జిల్లేళ్ల గ్రామాల్లో జన్మభూమి మావూరు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షురాలు కానాల చంద్రావతమ్మ మాట్లాడుతూ ప్రజలు జన్మభూమి కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లేళ్ల గ్రామానికి చెందిన పలువురు రేషన్ కార్డులకు, పింఛన్లకు, ప్రభుత్వ భూమి మంజూరుకు దరఖాస్తులు అందజేశారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ప్రశాంతి, మండల ఉపాధ్యక్షుడు వెంకట్రావు, తహసీల్దారు రవిశంకర్‌రెడ్డి, ఆయా మండల శాఖ అధికారులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఖాజీపేట, జనవరి 4 : ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని నియోజకవర్గ ప్రత్యేక అధికారి నాగరాజు పేర్కొన్నారు. మండల పరిధిలోని ఆంజనేయ కొట్టాలు, కొత్తపేటలో గురువారం జన్మభూమి మాఊరు కార్యక్రమం జరిగింది. సి.కొత్తపేటలోని జన్మభూమి కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ ప్రతి కుటుంబం మరుగుదొడ్డిని నిర్మించుకొని... మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలన్నారు. అర్హులందరికీ పెన్షన్లు, గృహాలు, రేషన్ కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రజల సమస్యలను దరఖాస్తు రూపంలో అందిస్తే. పరిష్కరించేందుకు కృషిచేస్తామన్నారు. అనంతరం పెన్షన్లు, రేషన్ కార్డులు, చంద్రన్న కానుకలు రెడ్యం ఆదినారాయణరెడ్డితో కలిసి ఆయన అందించారు. కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి సూర్యప్రకాష్ రావు, ఎంపీడీవో వెంకటరమణ, తహసీల్దార్ బి.పార్వతి, ఏఓ నరసింహారెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ కిరణ్ కుమార్ రెడ్డి, ఎంఈవీ సివి ప్రసాద్, పశువైద్యాధికారి సురేష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చంద్రన్న కానుకలు అందిస్తున్న ప్రత్యేక అధికారి నాగరాజు

ప్రతి మహిళ లక్షాధికారి కావడమే ప్రభుత్వ లక్ష్యం


సమావేశంలో మాట్లాడుతున్న రాఘవేంద్రనాధ్

మైదుకూరు, జనవరి 4 : ప్రతి మహిళ లక్షాధికారి కావడమే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా నీటి యాజమాన్య సంస్థ సహాయ పథక సంచాలకులు రాఘవేంద్రనాద్ పేర్కొన్నారు. పట్టణంలోని జీవనోపాధుల కేంద్రంలో గురువారం గ్రామస్థాయి పర్యవేక్షకులకు శిక్షణ తరగతులను ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా వానపాముల ఎరువుల కేంద్రాన్ని నెలకొల్పుకుంటే ఏడాది 1.20లక్షలు సంపాధించవచ్చని తెలిపారు. పథకం అమలులో క్షేత్ర స్థాయిలో నాణ్యతకు పెద్దపీట వేయాలన్నారు. సోషల్ ఆడిట్ అధికారి మల్లిఖార్జున, సిబ్బంది ప్రమీల, వెంకట సుబ్బయ్య, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బి.మఠం మండల అభివృద్ధికి కృషి చేయాలి... కలెక్టర్

బ్రహ్మంగారిమఠం, , జనవరి 4 : బ్రహ్మంగారిమఠం మండల అభివృద్ధికి మండలస్థాయి అధికారులు కృషి చేయాలని కలెక్టర్ బాబూరావు నాయుడు పేర్కొన్నారు. గురువారం మండలంలోని మల్లేపల్లె పంచాయతీలో జన్మభూమి గ్రామసభలకు ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండల అభివృద్ధికి గ్రామస్థాయి నుంచి మండల స్థాయిలో పనిచేస్తున్న అధికారులందరూ నిత్యం తమకు కేటాయించిన పనులను బాధ్యతాయుతంగా నిర్వహించాలని, అప్పుడే మండల అభివృద్ధి సాధ్యపడుతుందని ఆయన తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో మరుగుదొడ్డి లేని ప్రతి ఒక్కరికీ మరుగుదొడ్లు నిర్మించడంలో అధికారులు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కొన్నిచోట్ల అధికారులు నామమాత్రంగానే విధులు నిర్వహిస్తున్నారన్నారు. మార్చి చివరికల్లా మరుగుదొడ్లను పూర్తి చేయాలని, ఏ ఒక్కటి పెండింగ్‌లో ఉండకూడదని ఆయన తెలిపారు. నూతనంగా ఎంపికైన సాదికార మిత్రల ద్వారా డ్వాక్రా మహిళలకు అవగాహన కల్పించాలని, 35 కుటుంబాల అభివృద్ధి సాధికార మిత్రలే పూర్తి బాధ్యత వహించాలని కలెక్టర్ తెలిపారు. అనంతరం డ్వాక్రా మహిళలకు వడ్డీలేని రుణాలను పంపిణీ చేశారు. అలాగే చంద్రన్నబీమా పథకంలో నమోదు అయిన లబ్ధిదారుల పిల్లలకు స్కాలర్‌షిప్‌లు, మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చక్రవర్తి, సర్పంచ్ పెంచలయ్య, డీసీసీ చైర్మన్ వీరనారాయణరెడ్డి, ఎంపీడీఓ జగదీశ్వరరెడ్డి, ప్రత్యేకాధికారి క్రిష్ణయ్య, తహసీల్దార్ దామోదర్‌రెడ్డి, వెలుగు ఏపీఎం వేణుగోపాల్‌రెడ్డి, ఏఇలు వెంకటమహేష్, బాలక్రిష్ణ, సుబ్రమణ్యం, వ్యవసాయాధికారి మల్లికార్జున, పశువైద్యాధికారి సత్యానంద్, వెలుగు సీసీలు శివరామక్రిష్ణ, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సరళ, వైద్యశాఖ సూపర్‌వైజర్ సుకన్య, గ్రామసంఘం ప్రతినిధులు, డ్వాక్రా ఆనిమేటర్లు తదితరులు పాల్గొన్నారు.


మల్లేపల్లె జన్మభూమి గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ బాబూరావునాయుడు

ప్రతి ఇంటికి మరుగుదొడ్డి నిర్మించుకోవాలి

బ్రహ్మంగారిమఠం, జనవరి 4 : ప్రభుత్వం ఇటీవల స్వచ్ఛభారత్‌లో భాగంగా ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి ఉండాలనే సంకల్పంతో ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా మండలంలోని శ్రీవీరబ్రహ్మేంద్రజూనియర్ కళాశాల విద్యార్థులచేత ప్రిన్సిపాల్ అల్లాబకాష్, ఎన్‌ఎస్‌ఎస్ కోఆర్డినేటర్ ఐ.దేవరాజు ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమంలో భాగంగా గ్రామంలో ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రతను పాటించాలని, గ్రామంలో వ్యక్తిగత మరుగుదొడ్లు లేనివారు తక్షణమే నిర్మించుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని వారు తెలిపారు. అలాగే స్థానిక జిల్లాపరిషత్తు బాలికల ఉన్నత పాఠశాల, కొత్తబసవాపురం ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు ఎన్‌వి రమణయ్య ఆధ్వర్యంలో పిల్లలను ర్యాలీగా నిర్వహించి ప్రజలకు అవగాహనను కల్పించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు కొండారెడ్డి, కళాశాల అధ్యాపకులు పీడీ నాగేశ్వరరెడ్డి, కల్యాణ్ పాల్గొన్నారు.

డిజిటల్ తరగతులతోనే మెరుగైన విద్య



మైలవరం, జనవరి 4 : డిజిటల్ తరగతులతో విద్యార్థులకు మెరుగైన విద్య అందుతుందని జడ్పీటీసీ భూపేష్‌రెడ్డి అన్నారు. గురువారం మండల పరిధిలోని రామచంద్రాయపల్లె ప్రభుత్వ పాఠశాలలో ఆ పాఠశాల ఉపాధ్యాయులు సొంత ఖర్చులతో ప్రొజెక్టర్‌ను పాఠశాలకు అందించారు. ఎంఈవో మస్తాన్‌రెడ్డి, జడ్పీటీసీ భూపేష్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారిణి అనిత, డిజిటల్ తరగతులను ప్రారంభించారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ రామసుబ్బారెడ్డి

జమ్మలమడుగు రూరల్, జనవరి 4: ప్రభుత్వ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్సీ, మండల విప్ రామసుబ్బారెడ్డి పేర్కొన్నారు. గురువారం జమ్మలమడుగు మండలంలోని మోరగుడి గ్రామ సచివాలయం వద్ద 5వ విడత జన్మభూమి-మావూరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్సీ మాట్లాడుతూ ప్రజలు ఆరోగ్యంగా ఉండాలన్న ప్రజా సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతోందన్నారు. మోరగుడి గ్రామం టీడీపీ ఆవిర్భావం నుంచి గ్రామంలో అభిమానులు అధికంగా చేనేతలు ఉన్నారన్నారు. ఎన్టీఆర్ వైద్యం, ఆరోగ్యం, రోడ్లు, హౌసింగ్, వ్యవసాయం, డ్వాక్రా రుణాలకు సంబంధించి ఆయన మాట్లాడారు. అనంతరం డాక్టర్ గీతా మాట్లాడుతూ మోరగుడి గ్రామంలో నీటి కుంటలు ఉండటం వలన ప్రజలకు డెంగ్యూ జ్వరాలు వచ్చి ఇప్పటికే ముగ్గురు చనిపోయారన్నారు. శుభ్రత చాలా అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ వేదవతి ఉపసర్పంచ్ మాధవి, సర్పంచ్ కొండయ్య, మాజీ ఎంపీపీ గిరిధర్‌రెడ్డి, రామమోహన్‌రెడ్డి, గ్రంథాలయ చైర్మన్ రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరులో

చంద్రన్న బీమా పేదలకు వరం లాంటిదని, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆర్డీఓ నాగన్న పేర్కొన్నారు. మండల పరిధి కొలవలి, ఓబులాపురం గ్రామాల్లో గురువారం ఆయా గ్రామ సర్పంచ్‌ల ఆధ్వర్యంలో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. కొలవలి గ్రామంలో నిర్వహించిన జన్మభూమి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆర్డీఓ నాగన్న పాల్గొన్నారు. ముందుగా రెండు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో మంగల గంగాధర్ మరణించాడు. మృతుని భార్య లక్ష్మీదేవికి రూ.5 లక్షల చంద్రన్న బీమా మంజూరు పత్రాన్ని ఆర్డీఓ అందించారు. అలాగే 43 మంది విద్యార్థులకు చంద్రన్న బీమాలోని స్కాలర్‌షిప్‌లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కళావతి, ప్రత్యేక అధికారి ఇన్నయరెడ్డి, ఎంపీడీఓ మనోహర్‌రాజు, తహసీల్దారు రమ. వెలుగు ఏపీఎం భాగ్యమ్మ, సీసీ రహేన, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యుఎస్, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో

మహిళలు అన్నిరంగాల్లో ముందుండాలని, ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని ముందుకెళ్లాలని కమిషనర్ విజయసింహారెడ్డి పేర్కొన్నారు. చైర్మన్ ముసలయ్య అధ్యక్షతన కొట్టంబడిలో గురువారం 7, 8 వార్డుల్లో జన్మభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులందరికి అన్ని ప్రభుత్వ పథకాలు అమలు చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఉమామహేశ్వరి, డి.సూర్యనారాయణరెడ్డి, పశుసంవర్ధక ఉపసంచాలకులు రమణారెడ్డి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జహారాబీ, టౌన్‌ప్లానర్ ఇందిర, డాక్టర్ సమీరా, ఏఈ శివారెడ్డి, నగర పంచాయతీ సిబ్బంది ఇతర అధికారులు పాల్గొన్నారు.

వలసపల్లెలో..

స్వయం ఉపాధికి పెద్దపీట వేస్తున్నట్లు వలసపల్లెలో జరిగిన జన్మభూమి కార్యక్రమంలో అధికారులు తెలిపారు. సర్పంచి మహేశ్వరి అధ్యక్షతన తహసీల్దార్ బి.మహేశ్వరరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన సభలో మాట్లాడుతూ ఉపాధిహామీతోపాటు, వెలుగు ఆధ్వర్యంలో అనేక ఉపాధి కార్యక్రమాలు చేపట్టి వారికి లోన్లు కూడా మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో బాలశౌరమ్మ, ఏవో అరుణ, తదితరులు పాల్గొన్నారు.

మైలవరంలో

పార్టీలకతీతంగా అర్హులందరికి న్యాయం చేసేలా జన్మభూమి-మావూరు కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా గ్రంథాలయాల చైర్మన్ జంబాపురం రమణారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని దొడియం, రామచంద్రాయపల్లె గ్రామాల్లో నిర్వహించిన జన్మభూమి సభలో రమణారెడ్డి, జడ్పీటీసీ భూపేష్‌రెడ్డి మాట్లాడుతూ సమస్యలుంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని, వాటిని ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తారన్నారు. అనంతరం మాజీ మండలాధ్యక్షుడు గిరిధర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారిణి అనిత, తహసీల్దారు కె.మొహిద్దీన్, ఎంపీడీవో నారాయణరెడ్డి, సర్పంచ్‌లు పుల్లారెడ్డి, సుబ్బయ్య, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

పెద్దముడియంలో

గ్రామాల్లో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు జన్మభూమి కార్యక్రమం చేపడుతుందని మండల ప్రత్యేక అధికారి రామ్మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. మండల పరిధిలోని జె.కొత్తపల్లె గ్రామంలో గురువారం సర్పంచ్ పీరయ్య అధ్యక్షతన జన్మభూమి-మావూరు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎంపీపీ సుబ్బలక్షుమ్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో కొండన్న, ఏవో శ్రీకాంత్‌రెడ్డి, ఏపీఎం గురుకుమార్, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సునీత, పశువైద్య అధికారి భరత్‌కుమార్‌రెడ్డి, ఇతర అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

కల్వటాలలో...

మండల పరిధిలోని కల్వటాలలో గురువారం జన్మభూమి-మావూరు కార్యక్రమం తహసీల్దారు దైవాదీనం ఆధ్వర్యంలో అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు పలువురు వివిధ సమస్యలను అర్జీల రూపంలో అధికారుల దృష్టికి తెచ్చారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి సుధాకర్, ఇతర అధికారులు, గ్రామ నాయకుల చక్రపాణిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



డాక్టరేట్ ప్రదానం

జమ్మలమడుగు రూరల్, జనవరి 4: వ్యాయామ విద్యలో డాక్టరేట్ ప్రదానం చేసినట్లు వ్యాయామ ఉపాధ్యాయుడు పి.డి.హేమాంబర్‌రెడ్డి తెలిపారు. గురువారం జమ్మలమడుగులో ఆయన మాట్లాడుతూ తాను మైలవరం మండలం దొమ్మరనంద్యాల జడ్పీ ఉన్నత పాఠశాలలో ఫిజికల్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నానన్నారు. ఎంపిక చేసుకున్న పాఠశాల బాలుర మధ్య శారీరక పటుత్వంపై ప్రభావం అనే అంశంపై పరిశోధన చేశానన్నారు. పరిశోధన పర్యవేక్షకులుగా ఆచార్యులు మణిఆజాబు వ్యవహరించారని తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు, హెడ్మాస్టర్ ప్రతాప్‌రెడ్డి, ఎంఈవో మస్తాన్‌రెడ్డి, చిన్నయ్య, విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు అభినందించారు.

గండికోటకు పూర్తిగా తగ్గిన ఇన్‌ఫ్లో

కొండాపురం, జనవరి 4: గండికోట ప్రాజెక్టుకు వచ్చే ఇన్‌ఫ్లో పూర్తిగా తగ్గింది. గురువారం ప్రాజెక్టుకు వచ్చే ఇన్‌ఫ్లో 100 క్యూసెక్కులు మాత్రమే ఉంది. అయితే సీబీఆర్‌కు 3 మోటర్ల ద్వారా 1500 క్యూసెక్కుల నీటిని పంపింగ్ చేస్తున్నారు. అదేవిధంగా సర్వరాయసాగర్‌కు 200 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. కాగా ప్రస్తుతం గండికోట ప్రాజెక్టులో 7.6 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు.

ప్రభుత్వ ఆస్పత్రి సందర్శన

జమ్మలమడుగు రూరల్, జనవరి 4 : జమ్మలమడుగు ప్రభుత్వ ఆస్పత్రిని గురువారం ఉదయం ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ దేవగుడి సుధీర్‌రెడ్డి సందర్శించారు. ఆస్పత్రిలోని అన్ని వార్డులను పరిశీలించి రోగులతో మాట్లాడారు. ఆస్పత్రికి వచ్చిన రోగులకు సంబంధించి వెంట వచ్చిన వారికి వసతి కోసం షెడ్డులు ఏర్పాటు చేసి అభివృద్ధి చేయుటకు సూపరింటెండెంట్ రామేశ్వరుడుతో మాట్లాడారు. అనంతరం షెడ్డు నిర్మాణానికి స్థలం పరిశీలించి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ మెంబర్ ప్రదీప్ శ్రీను, ఎస్.ఉప్పలపాడు పేట ఓబుళరెడ్డి, దేవగుడి యూత్ సింగంరెడ్డి నాగేశ్వరరెడ్డి, కొమెర్ల మోహన్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఇళ్లు మంజూరు చేస్తాం : మంత్రి



మాట్లాడుతున్న మంత్రి ఆదినారాయణరెడ్డి

జమ్మలమడుగు, జనవరి 4: అర్హులైన పేదలకు ఇంటి నివేస స్థలాలతో పాటు ఇళ్లు కూడా మంజూరు చేస్తామని మంత్రి సి.ఆదినారాయణరెడ్డి పేర్కొన్నారు. గురువారం సాయంత్రం ఆర్డీవో కార్యాలయ సభాభవనంలో జమ్మలమడుగు మండల పరిధిలోని పేదలకు ఇంటి నివేశ స్థలాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. 385 మంది లబ్ధిదారులకు ఇండ్ల పట్టాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి పట్టాలను పొందిన వారు సద్వినియోగం చేసుకోవాలని, మంచి వాతావరణం, చల్లటి గాలి ఉన్న ప్రాంతంలో ఇంటి స్థలాలు మంజూరు చేశామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టిసీమ ద్వారా కృష్ణాజలాలతో గండికోట ప్రాజెక్టు, మైలవరం, పైడిపాళెం, చిత్రావతి, సర్వరాయసాగర్ ప్రాజెక్టులను నీటితో నింపి ప్రజలకు తాగునీరు, రైతులకు సాగునీరు అందిస్తుందన్నారు. ఆర్డీవో నాగన్న మాట్లాడుతూ మండలంలో 5 గ్రామాలకు చెందిన అర్హులైన 385 మందికి ఇళ్లపట్టాలను పంపిణీ చేశామన్నారు. మండలంలోని మిగిలిన ఎనిమిది గ్రామాల్లో ప్రభుత్వ భూమిలేనందున రాష్ట్ర ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి పేదలకు ఇస్తుందన్నారు. నగర పంచాయతీ చైర్‌పర్సన్ తాతిరెడ్డి తులశమ్మ మాట్లాడుతూ స్వచ్ఛ సర్వేక్షన్‌లో జమ్మలమడుగు నగర పంచాయతీకి మంచి ర్యాంకు వచ్చేలా ప్రజలు, అధికారుల సహకరించాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అరుణ ప్రసంగించారు. మాజీ వైస్ చైర్మన్, కౌన్సిలర్ తాతిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, తహసీల్దారు చంద్రశేఖర్‌రెడ్డి, డిప్యూటీ తహసీల్దారు ప్రతాప్‌రెడ్డి పాల్గొన్నారు.

అవమానించే కార్యక్రమాలు ఎందుకు ?



మీడియాతో మాట్లాడుతున్న డాక్టర్ సుధీర్‌రెడ్డి

ఎర్రగుంట్ల, జనవరి 4: ప్రజల కోసం ప్రభుత్వం నిర్వహించే జన్మభూమి కార్యక్రమం సొంత కార్యక్రమంగా మారిందని, అలాంటప్పుడు ప్రజలను ఎందుకు పిలవాలని వైసీపీ జమ్మలమడుగు ఇన్‌చార్జి డాక్టర్ సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం జన్మభూమిలో పాల్గొన్న ఆయన విలేకరులతో మాట్లాడుతూ సీఎం పులివెందుల జన్మభూమి సభలో మా సభ అనడం ఎంతవరకు సమంజసమన్నారు. ఎంపీ చేతిలో మైకును లాక్కున్నారని ఇంతకన్నా దారుణం ఉందా అని ప్రశ్నించారు. ప్రజల సమస్యలను పట్టించుకోకుండా కేవలం ఆర్భాటాల కోసం టీడీపీ కార్యక్రమంగా జరిపిస్తున్నారని విమర్శించారు. ప్రజలు మొరపెట్టుకుంటున్నా ఇళ్లు, పింఛన్లు ఇవ్వడం లేదని ధ్వజమెత్తారు. ఈ ఆర్భాటాలకు వందల కోట్లు ఖర్చు చేస్తున్నారన్నారు. నాలుగేళ్లుగా ఒక్క ఇళ్లు ఇవ్వలేదని, ఇక సంవత్సరంలో ఏం చేస్తారని ప్రశ్నించారు.

అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు

కొండాపురం, జనవరి 4: అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అధికారులు తెలిపారు. గురువారం మండలంలోని కోడూరు, కొత్తపల్లె, దొబ్బుడుపల్లె గ్రామాలలో జన్మభూమి మా ఊరు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రన్న కానుకలు, రుణమాఫీ పత్రాలను అధికారులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అమర్‌నాథ రెడ్డి, తహసీల్దార్ ప్రభాకర్‌రెడ్డి, కోడూరు, సిరిగేపల్లె, సుంకేపల్లె సర్పంచ్‌లు మహానంది రెడ్డి, రామనాయుడు, సుధాకర్ నాయుడు, ఆర్ఐ రాజేశ్వరమ్మ ఇతర అధికారులు పాల్గొన్నారు.

పులివెందుల

పులివెందుల - తొండూరు - వేముల - వేంపల్లె
లింగాల - సింహాద్రిపురం - చక్రాయపేట

ఎంపీ ప్రసంగాన్ని అడ్డుకోవడం దారుణం

పులివెందుల టౌన్, జనవరి 4: కడప ఎంపీ వైఎస్ అవినాష్‌రెడ్డి ప్రసంగాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అడ్డుకోవడం తగదని వైసీపీ నేతలు పేర్కొన్నారు. రసూల్, చంద్రమౌళి, రమణారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ప్రజాస్వామ్య దేశంలో మాట్లాడే హక్కు ప్రతి పౌరుడికీ ఉంటుందని, ప్రభుత్వం తలపెట్టిన జన్మభూమి-మాఊరులో మాట్లాడాల్సింది ప్రజలచే ఎన్నికైన ప్రజాప్రతినిధులే అన్నారు. పులివెందుల జన్మభూమి సభలో వేదిక మీద ఎంత మంది ప్రొటోకాల్ వ్యక్తులు ఉన్నారని ప్రశ్నించారు. ప్రొటోకాల్ లేని వారే ఎక్కువగా కూర్చున్నారన్నారు.

పరిసరాలు, ఆరోగ్యంపై శ్రద్ధ వహించండి





శ్రమదానం చేస్తున్న జూనియర్ కళాశాల విద్యార్థినులు, ర్యాలీ నిర్వహిస్తున్న ట్రిపుల్‌ఐటీ అధికారులు, ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థులు

పులివెందుల టౌన్, జనవరి 4: ప్రతి ఒక్కరూ వ్యక్తిగత ఆరోగ్యం, పరిసరాల పరిశుభ్రతపై దృష్టిపెట్టాలని జూనియర్ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ ప్రసాద్‌శాస్త్రి పేర్కొన్నారు. గురువారం జన్మభూమి-మాఊరులో భాగంగా స్థానిక జూనియర్ కళాశాలలో విద్యార్థులకు స్వచ్ఛాంధ్రప్రదేశ్, వ్యక్తిగత ఆరోగ్యవిషయంపై విద్యార్థులకు సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రస్తుత సమాజంలో ఆరోగ్యంపై దృష్టిపెట్టాలన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యమన్నారు. ఎంతసంపాదించినా, ఏం చేసినా ఆరోగ్యం సరిగా లేకుంటే వృథా అన్నారు. అలాగే మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, స్వచ్ఛాంధ్రప్రదేశ్‌గా తీర్చిదిద్దాలన్నారు. ప్రతి విద్యార్థి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అనంతరం జూనియర్ కళాశాల నుంచి ర్యాలీ నిర్వహించారు. కళాశాల ఆవరణలో శ్రమదానం చేశారు. పాఠశాల ఆవరణలో ఉన్న పిచ్చి మొక్కలను, కంపచెట్లను తొలగించి పరిశుభ్రపరిచారు. జయమ్మ కాలనీలో కూడా విద్యార్థులు శ్రమదానం నిర్వహించారు. కళాశాల లెక్చరర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కుమ్మరాంపల్లెలో...

వేంపల్లె, జనవరి 4: మన పరిసరాలను మనమే శుభ్రంగా ఉంచుకోవాలని ఒంగోలు ట్రిపుల్ ఐటీ డైరెక్టర్ బసవరావు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ట్రిపుల్‌ఐటీ ఎన్‌ఎస్‌ఎస్ విద్యార్థుల ఆధ్వర్యంలో కుమ్మరాంపల్లెలో ర్యాలీ నిర్వహించేందుకు బయలుదేరుతున్న అధ్యాపక, విద్యార్థులను డైరెక్టర్ అభినందించారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని, ప్రతి ఇంటికీ మరుగుదొడ్డి నిర్మించుకోవాలని ప్రజలకు తెలియజెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఓ గంగయ్య, అకడమిక్ డీన్ హనుమంతరావు, ఎన్‌ఎస్‌ఎస్ అధికారి కృష్ణయ్య, ఫైనాన్స్ అధికారి సురేష్‌బాబు, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

ముగ్గులపోటీల్లో ఆర్‌ఎం ప్రసాద్



విజేతలకు బహుమతులు అందించిన ఏపీజీబీ ఆర్‌ఎం ప్రసాద్ తదితరులు

వేంపల్లె, జనవరి 4: మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు కట్టుబడి ఉందని రీజనల్ మేనేజర్ ప్రసాద్ పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలకు స్వయంఉపాధి మార్గాలను పెంపొందించేందుకు రుణాలు ఇస్తున్నామన్నారు. వేంపల్లె చైతన్య హైస్కూల్లో ఏపీజీ బ్యాంకు మెయిన్ బ్రాంచ్, చైతన్య హైస్కూల్ సంయుక్త నిర్వహణలో గురువారం ముగ్గులపోటీలు నిర్వహించారు. పలువురు మహిళలు ఈ పోటీల్లో ఉత్సాహంగా, ఉల్లాసంగా పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్‌ఎం ప్రసాద్, సీనియర్ మేనేజర్ సుబ్బారెడ్డి, చైతన్య హైస్కూల్ కరస్పాండెంట్ చక్రపాణిరెడ్డి విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. మేనేజర్లు మంజులా దేవి, శివకుమార్, ప్రియాంక, విశ్రాంత మేనేజర్ మునిరెడ్డి, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

సొమ్ము ఒకరిది, సోకొకరిదిగా టీడీపీ, వైసీపీ తీరు

వేంపల్లె, జనవరి 4: పులివెందులకు నీళ్లు ఇచ్చింది మేమంటే మేమని టీడీపీ, వైసీపీ నేతలు వాదులాడుకోవడం విడ్డూరంగా ఉందని పీసీసీ ఉపాధ్యక్షుడు నర్రెడ్డి తులసిరెడ్డి విమర్శించారు. సొమ్ము ఒకరిది అయితే సోకులు మరొకరిది అన్నట్లు రెండు పార్టీల వాలకం ఉందని ఆయన ఎద్దేవా చేశారు. పులివెందుల జన్మభూమి సంఘటన నేపథ్యంలో తులసిరెడ్డి గురువారం విలేకరులతో మాట్లాడుతూ పులివెందుల నియోజకవర్గానికి మొదటగా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో దివంగత మంత్రి పెంచికల బసిరెడ్డి నీళ్లు ఇచ్చారని గుర్తుచేశారు. తుంగభద్ర ప్రాజెక్టు కెనాల్ నుంచి అనుమతులు తెప్పించి 1974లో పూర్తిచేయించారన్నారు. అప్పటికి చంద్రబాబునాయుడు, రాజశేఖర్‌రెడ్డి రాజకీయాల్లోకి రాలేదని, జగన్, ఆయన పార్టీ పుట్టనేలేదని, వాస్తవాలు ఇలా ఉంటే రెండు పార్టీ నేతలు వాదులాడుకోవడం హాస్యాస్పదమన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ హాయంలోనే 85శాతం పనులు పూర్తి అయ్యాయని, మిగిలిన 15శాతం పనులను పూర్తిచేసిన చంద్రబాబు తానే చేసినట్లు ప్రకటించుకోవడం తగదన్నారు. రాయలసీమ సస్యశ్యామలం కావాలంటే శ్రీశైలంలో కనీస నీటిమట్టం 854 అడుగులు ఉండాలని, తెలంగాణ, కర్ణాటక, మహారాష్ట్రల్లో అక్రమంగా నిర్మిస్తున్న ప్రాజెక్టులను అడ్డుకోవాల్సింది పోయి చేయని పనులు చేశామని చెప్పుకోవడం మానుకోవాలన్నారు. ఇప్పటికైనా టీడీపీ, వైసీపీ నేతలు వాస్తవాలు మాట్లాడాలని హితవు చెప్పారు.

కాంట్రాక్టు కార్మికులను పట్టించుకోని ప్రభుత్వం



నల్లబ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేస్తున్న విద్యుత్ కాంట్రాక్టు కార్మికులు

పులివెందుల టౌన్, జనవరి 3: విద్యుత్ శాఖలో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికుల వెట్టిచాకిరీని ప్రభుత్వం పట్టించుకోవం లేదని యూనియన్ నేతలు మండిపడ్డారు. స్థానిక విద్యుత్ శాఖ డీఈ కార్యాలయం వద్ద పులివెందుల డివిజన్ కాంట్రాక్టు కార్మికుల యూనియన్ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, కార్యదర్శి హరినాథరెడ్డి, గౌరవాధ్యక్షుడు గఫూర్, కార్మికులు నల్ల బ్యాడ్జిలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యున్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. పక్క రాష్ట్రాలైన తెలంగాణ, తమిళనాడుల్లో కాంట్రాక్టు విద్యుత్ కార్మికులను రెగ్యులర్ చేశారన్నారు. కావున ఏపీలోని కాంట్రాక్టు విద్యుత్ కార్మికులను వెంటనే రెగ్యులర్ చేయాలన్నారు. న్యాయమైన డిమాండ్లను 20వ తేదీలోపు పరిష్కరించకుంటే 27వ తేదీ నుంచి నిరవధిక సమ్మెలోకి వెళ్తామన్నారు. అనంతరం డీఈ కార్యాలయంలోని ఏఈ నారాయణకు వినతి పత్రం అందించారు.

సమస్యల పరిష్కారానికి కృషి : బీటెక్ రవి



పెద్దమ్మ దేవతను దర్శించుకుంటున్న ఎమ్మెల్సీ బీటెక్ రవి

సింహాద్రిపురం, జనవరి 4: వడ్డెర వీధిలో నెలకొన్న పలు సమస్యల పరిష్కారానికి కృషిచేస్తానని ఎమ్మెల్సీ బీటెక్ రవి పేర్కొన్నారు. వడ్డెర వీధిలో ఇటీవల కొత్తగా వెలసిన పెద్దమ్మ దేవతను ఎమ్మెల్సీ బీటెక్ రవి దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం కాలనీవాసులతో వారి సమస్యలపై ఆరాతీశారు. ఈ సందర్భంగా కొందరు కాలనీవాసులకు ఇళ్లు, స్థలాలు లేవని ఎమ్మెల్సీ దృష్టికి తీసుకొచ్చారు. సొంత ఇళ్లులేని వారికి రెండు సెంట్ల స్థలం, ఇంటిని మంజూరు చేయిస్తానని వారికి వివరించారు. ఏ సమస్య ఉన్నా ప్రజలు నా దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్సీ వారికి సూచించారు. మండల టీడీపీ అధ్యక్షుడు జోగిరెడ్డి, టీడీపీ నేతలు రఘునాథరెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సుదర్శన్ రెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తం



సర్వోత్తమరావు కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న సతీష్‌రెడ్డి

నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కృషి

వేంపల్లె, జనవరి 4: నాయీ బ్రాహ్మణుల అభివృద్ధికి కృషిచేస్తానని శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి పేర్కొన్నారు. ఆర్టీసీ బస్టాండ్‌లో నిర్మిస్తున్న త్యాగరాజ ఆలయాన్ని గురువారం పరిశీలించారు. స్థానిక నాయీ బ్రాహ్మణులు వివిరత్నం, రమణ, డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులతో మాట్లాడారు. వేంపల్లెలో శాసన మండలి మాజీ డిప్యూటీ ఛైర్మన్ సతీష్‌రెడ్డి నివాళులు, పరామర్శలతో బిజీగా గడిపారు. కాలేజి రోడ్డులో విశ్రాంత టీచర్ ప్రసాదరావు తల్లి గంగమ్మ మృతి చెందడంతో నివాళులర్పించి విశ్రాంత పోస్టుమాస్టర్ సర్వోత్తమరావు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. డాక్టర్ సుబ్రహ్మణ్యం మామ శ్రీరాములు మృతిపై వాకబు చేశారు.



పార్టీలోకి ఆహ్వానిస్తున్న శ్రీనివాసరెడ్డి

కాంగ్రెస్‌లో పలువురు చేరిక

పులివెందుల టౌన్, జనవరి 4: కొత్తపల్లెకు చెందిన పలువురు కాంగ్రెస్ పార్టీలో చేరారు. గురువారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇన్‌చార్జి వేలూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో అరుణ్‌కుమార్‌యాదవ్, విజయ్, రాజేష్ తదితరులకు కాంగ్రెస్‌లో చేరారు. శ్రీనివాసరెడ్డి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ధ్యాన శిక్షణ

వేంపల్లె, జనవరి 4: గండి బైపాస్ రోడ్డులోని కార్యాలయంలో మూడు రోజులుగా నిర్వహిస్తున్న ధ్యాన శిక్షణా తరగతులు గురువారంతో ముగిశాయి. రామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో ఈ తరగతులు నిర్వహించారు. ధ్యానం చేయడం వలన మానసిక ప్రశాంతత దక్కుతుందని, ఏకాగ్రత పెంపొందుతుందని ఈ సందర్భంగా సీనియర్ మాస్టర్లు తెలియజేశారు. ధ్యాన విధానం గురించి తెలియజెప్పారు. ధ్యానం వలన ఆరోగ్య సమస్యలు తగ్గుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బైరిశెట్టి కృష్ణ, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.